అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 24-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 62 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

మళ్లీ మహా రైతులు మార్చ్‌కి సిద్ధం

ఏఐకేఎస్ ఆధ్వర్యంలో 26 నుంచి 28 వరకు రైతుల కవాతు

- మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా అకోల్ నుంచి లోని వరకు రైతు యాత్ర



న్యూఢిల్లీ : మహారాష్ట్రలో ప్రకృతి వైపరీత్యాలు, అవినీతి, అనైతిక రాజకీయాల ఫలితంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, శ్రామిక ప్రజలందరికీ సమస్యలు తీవ్రమయ్యాయని ఏఐకేఎస్ నేతలు పేర్కొన్నారు. రాజకీయ అస్థిరత కారణంగా ప్రజల సమస్యలు, అభివృద్ధి సమస్యలు పూర్తిగా పక్కదారి పట్టాయని అన్నారు. అధికార బీజేపీకి చెందిన చాలా మంది నాయకులు రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి, వివిధ రకాల లంచాలు ఇవ్వడం, జైలు భయం చూపడంలో బిజీగా ఉన్నందున ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం మళ్లీ వీధుల్లోకి ...2లో

నివేదిక బయటపెట్టండి

- బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలేవీ?
- న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రెజ్లర్లు

వివరాలు 10లో..

ఖలిస్తానీ వేర్పాటువాద నేత

అమృత్‌పాల్ సింగ్ అరెస్ట్



చండీగఢ్ : ఖలిస్తానీ వేర్పాటువాద నేత అమృత్‌పాల్ సింగ్‌ను మోగా జిల్లాలో పంజాబ్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మార్చి 18 నుంచి అమృత్‌పాల్ సింగ్ సుమారు 37 రోజులుగా తప్పించుకు తిరుగుతున్న సంగతి ...9లో

కొలీజియం...

ఓ మైండ్ గేమ్ : కిరణ్ రిజిజు



ఈటానగర్ : కొలీజియం వ్యవస్థ ఓ మైండ్ గేమ్ అంటూ కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 4జీ సేవల కోసం నిర్మించిన 254 మొబైల్ టవర్లను శనివారం కిరణ్‌రిజిజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకాలు ...9లో


అంతా అబద్ధం

షా వాదనలో డొల్లతనం

పదవిలో ఉండగానే గళం విప్పిన సత్యపాల్ మాలిక్

పుల్వామా దాడి ఇంటెలిజెన్స్ వైఫల్యమంటూ విమర్శ

తమ ప్రభుత్వంపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చేసిన ఆరోపణలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. సత్యపాల్ గవర్నర్‌గా ఉన్నప్పుడే ఈ ఆరోపణలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అయితే వాస్తవాలను పరిశీలిస్తే అమిత్ షా వాదనలో డొల్లతనం బయటపడుతుంది. సత్యపాల్ పదవిలో ఉండగా మౌనం వహించారన్న వాదనలో పసలేదని అర్థమవుతోంది. వాస్తవానికి ఆయన గవర్నర్‌గా ఉన్నప్పుడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు సంధించారు.





బీజేపీ సర్కారుపై అవినీతి ఆరోపణలు

పుల్వామాలో ఉగ్రవాద దాడి జరిగిన మర్నాడే సత్యపాల్ ఓ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ ఇది ఇంటెలిజెన్స్ వైఫల్యమేనని చెప్పారు. పేలుడు పదార్థాలతో నిండిన వాహనాన్ని కానీ, అది రోడ్లపై తిరగడాన్ని కానీ భద్రతాదళాలు కనిపెట్టలేక పోయాయని తెలిపారు. 'ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని మనం అంగీకరించం. రహదారిపై పేలుడు పదార్థాల వాహనం తిరుగుతుంటే దానిని గుర్తించం. నిరోధించం. మనం తప్పు చేశామన్న విషయాన్ని అంగీకరించాలి' అని అన్నారు.



న్యూఢిల్లీ : ఫిబ్రవరి 26, 2019న భారత వైమానిక దళం బాలాకోట్‌పై జరిపిన దాడి, దానికి మీడియా ఇచ్చిన విస్తృత ప్రచారం... పుల్వామాలో భద్రతా వైఫల్యాన్ని కప్పిపెట్టింది. బాలాకోట్ దాడిని మోడీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నారు. లాతూర్‌లో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ మొట్టమొదటిసారి ఓటు వేస్తున్న యువతకు పుల్వామా మరణాలు, బాలాకోట్ దాడిని గుర్తు చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసిన కొన్ని నెలల తర్వాత 2019 నవంబర్‌లో మాలిక్‌ను గోవా గవర్నర్‌గా పంపారు. 2020 ఆగస్ట్‌లో ఆయనను మేఘాలయకు గవర్నర్‌గా నియమించారు. 2021 అక్టోబర్‌లో మేఘాలయ గవర్నర్‌గా ఉన్నప్పుడు ది వైర్ పత్రిక కోసం కరణ్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బీజేపీ ప్రభుత్వంపై మాలిక్ అవినీతి ఆరోపణలు చేశారు. రెండు ఫైళ్లకు ఆమోదం తెలపడానికి తనకు

రూ. 300 కోట్ల ముడుపులు ఇవ్వజూపారని ఆయన తెలిపారు. అందులో ఒక ఫైలు ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడికి చెందినది. ఝుంఝునూలో, రాజస్థాన్‌లో చేసిన ప్రసంగాలలో కూడా ఆయన ఇదే ఆరోపణను పునరుద్ఘాటించారు. మాలిక్ ఆరోపణకు మీడియా విస్తృత ప్రచారం కల్పించింది కూడా. మాలిక్ ఆరోపణల అనంతరం సీబీఐ రెండు కేసులు నమోదు చేసింది. 2022 ఏప్రిల్‌లో 22 ప్రాంతాలలో సోదాలు చేసింది. ఈ రెండు కేసులకు సంబంధించి అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ (ఆర్‌జీఐసీ), చెనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులపై కేసులు పెట్టింది.

2022 జనవరిలో హర్యానాలోని దాద్రీలో జరిగిన సభలో మాలిక్ మరో బాంబు పేల్చారు. రైతుల ఆందోళన గురించి మోడీతో మాట్లాడేందుకు వెళ్లినప్పుడు తనతో వాదనకు దిగారని, ...2లో

గవర్నర్ పదవి నుండి వైదొలిగిన తర్వాత

మాలిక్ మేఘాలయ గవర్నర్‌గా ఉన్నప్పుడే ది వైర్‌కు మరో ఇంటర్వ్యూ ఇచ్చారు. అది 2022 సెప్టెంబర్ 15న ప్రచురితమైంది. ప్రధాని మోడీని మహా ఉన్మాదిగా మాలిక్ అభివర్ణించారు. అమిత్ షా వాస్తవిక దృక్పథంతో వ్యవహరిస్తారని, అయితే మోడీ ఆయనకు స్వేచ్ఛ ఇవ్వరని చెప్పారు. ప్రభుత్వ కేంద్రీకృత స్వభావాన్ని గురించి కూడా మాలిక్ ప్రస్తావించారు. నితిన్ గడ్కరీకి దేశంలో మంచి పేరు ఉన్నదని అంటూనే ఆయన కానీ, రాజ్‌నాథ్ సింగ్ కానీ మంచి పనులు చేసినా వారికి గుర్తింపు లభించదని చెప్పారు. పేరంతా మోడీకి వెళుతుందని అన్నారు. 2022 అక్టోబర్ 6న...అంటే గవర్నర్ పదవి నుండి వైదొలిగిన రెండు రోజుల తర్వాత గతంలో ప్రస్తావించిన రెండు అవినీతి కేసులకు సంబంధించి సీబీఐ ఆయనను ప్రశ్నించింది.

నాలుగేండ్లలో 385 క్రిమినల్ కేసులు ఎత్తివేత

బీజేపీ నేతలకు కర్నాటక ప్రభుత్వం క్లీన్‌చిట్

- మొత్తం వెయ్యి మంది నేరస్థులు



బెంగళూరు : కర్నాటకలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం క్రిమినల్ కేసుల ఉపసంహరణ విషయంలో ఎంతో 'ఉదారత్వాన్ని' ప్రదర్శించింది. 2019 జూలై నుంచి ఈ సంవత్సరం ఏప్రిల్ వరకూ మొత్తం 385 క్రిమినల్ కేసులను ఉపసంహరించుకుంది. వీటిలో 182 కేసులు విద్వేషపూరిత ప్రసంగాలకు, గో సంరక్షణ పేరిట జరిగిన హింసకు, మతపరమైన హింసాకాండకు సంబంధించినవి. ప్రభుత్వ నిర్ణయం కారణంగా వెయ్యి మంది నేరస్థులు ప్రయోజనం పొందారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఆర్‌టీఐ ద్వారా రాష్ట్ర హోం శాఖ నుంచి ఈ సమాచారాన్ని పొందింది. క్రిమినల్ కేసులలో విచారణను నిలిపివేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం 2020 ఫిబ్రవరి, ఈ సంవత్సరం ఫిబ్రవరి మధ్యకాలంలో ఏడుసార్లు ఆదేశాలు జారీ చేసింది. 2020 ఫిబ్రవరిలో మొదటిసారి జారీ చేసిన ఆదేశాలలో రైతుల నిరసనలకు సంబంధించి నమోదైన కేసులను ఉపసంహరించారు. మిగిలిన ఆరు ఆదేశాలలోనూ సగం మతహింసకు చెందినవే. వీటి ద్వారా ప్రయోజనం పొందిన వారిలో ఓ బీజేపీ ఎంపీ, మరో బీజేపీ ఎమ్మెల్యే ఉన్నారు. 2020 ఫిబ్రవరి-ఆగస్ట్ నెలల మధ్య ఉపసంహరించుకున్న కేసుల కారణంగా మైసూర్ బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహ, బీజేపీ ఎమ్మెల్యే రేణుకాచార్య సహా పలువురు ప్రజాప్రతినిధులు బయటపడ్డారు.

మతహింసకు సంబంధించిన 182 కేసులలోనూ 45 కేసులు ఉత్తర కన్నడ జిల్లాలో 2017 డిసెంబరులో జరిగినవి. ఈ కేసులలో 200 మందిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. టిప్పు సుల్తాన్ జయంతి, శ్రీరామనవమి, హనుమాన్ ...9లో



తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

కాలయాపన లేకుండా కొనుగోళ్లు ప్రారంభించాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యం కొనుగోలు చేయడానికి ఏడు వేల కేంద్రాలు తెరిచామనీ, కొనుగోళ్లు కూడా ప్రారంభం చేసామంటూ ప్రభుత్వం చేసిన ప్రకటన వాస్తవాలకు దూరంగా వున్నదని పేర్కొన్నారు. మార్కెట్లలోకి వచ్చిన ధాన్యాన్ని వారాలు గడిచినా కొనకపో వడంతో రైతులు అక్కడే ఉండి ధాన్యానికి కాపలా కాస్తున్నారని తెలిపారు. రెండు రోజులుగా అకాల వర్షాల వల్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం తడిచిపోయిందని పేర్కొన్నారు. ఈ నష్టాన్ని ...9లో

పంటనష్టం లెక్కలు తీయండి

సీఎస్‌కు సీఎం కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాన్ని అంచనావేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ఆదివారంనాడాయన ప్రగతిభవన్‌లో ఉన్నతాధికారులతో రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. రైతులు, కౌలురైతుల వివరాలను వేర్వేరుగా నమోదు చేయాలని సూచించారు. వారికి అండగా ప్రభుత్వం ఉన్నదనే భరోసా కల్పించాలనీ, నష్టం అంచనాలు వెల్లడయ్యాక, నేరుగా రైతులు, కౌలురైతుల బ్యాంకు ఖాతాల్లోకి పంటనష్టం సొమ్ము వెళ్లేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కరీంనగర్, చొప్పదండి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ సహా అన్ని ప్రాంతాల నుంచి పంటనష్టం అంచనాలు సాధ్యమైనంత త్వరగా తెప్పించాలని ఆయన సీఎస్‌ను ఆదేశించారు. ఏయే పంటలకు ఎన్ని ఎకరాల్లో నష్టం జరిగిందో స్పష్టంగా నమోదు చేసి, కేంద్రానికి ...9లో

ఎట్టకేలకు స్ట్రాంగ్ రూం ఓపెన్

హైకోర్టు ఆదేశాలతో తాళాలు పగులగొట్టిన అధికారులు • ధర్మపురి స్ట్రాంగ్ రూమ్‌పై సీల్డ్ కవర్లో నివేదిక



నవతెలంగాణ-జగిత్యాల

ధర్మపురి ఎన్నికల వివాదం మరోసారి ఉత్కంఠ రేపింది. హైకోర్టు ఆదేశాలతో ఆదివారం ఉదయం జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీఆర్‌కే కళాశాలలో ఏర్పాటు చేసిన ధర్మపురి నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ తాళాలను అధికారులు పగులగొట్టారు. అనంతరం కీలక పత్రాలు స్వాధీనం చేసుకొని నివేదికలను హైకోర్టుకు సమర్పించనున్నారు. నివేదికలో 17సీ ఫామ్ అత్యంత కీలకం కానుంది. కాగా, ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, ఇతర డాక్యుమెంట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో పగులగొట్టాలని హైకోర్టు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ ఇటీవల ఆదేశించింది. దీని కోసం వడ్రంగి సాయం తీసుకోవాలని కూడా కోర్టు సూచించింది. బీఆర్ఎస్ (ఆ సమయంలో టీఆర్ఎస్) అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీకి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గంలోని కొన్నిచోట్ల ఈవీఎంల వీవీప్యాట్ స్లిప్పుల లెక్కింపు, రీకౌంటింగ్‌లో అవకతవకలు జరిగాయని 2019లో హైకోర్టును ఆశ్రయిం చారు. దీనిపై అప్పటి నుంచి పలు దఫాలుగా ఈ కేసుపై హైకోర్టులో విచారణ జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగుల గొట్టిన ...9లో

ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు

క్యాంపుల నిర్వహణలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలి

వివరాలు 3లో..

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం



ఎంఐఎం చేతిలో కారు స్టీరింగ్

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- చేవెళ్లలో బీజేపీ లోక్‌సభ విజయ సంకల్ప సభ

నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని, వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్‌లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ విజయ సంకల్ప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా ...9లో

రైలు..దిగులు..!





యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై అదానీ కన్ను!

- డోర్నకల్- మిర్యాలగూడ వరకు రైల్వేలైన్‌కు సర్వే
- కోల్పోనున్న భూములు, ప్లాట్లు, ఇండ్లు
- సర్వేను అడ్డుకుంటున్న ఖమ్మం నిర్వాసితులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని నరేంద్రమోడీకి అత్యంత ఆత్మీయుడు గౌతమ్ అదానీ సామ్రాజ్యం ఖమ్మం జిల్లా వరకొచ్చింది.. గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, రోడ్లు, నూతన రైలుమార్గాలు, పవర్ ప్రాజెక్టుల రూపంలో ప్రభుత్వ, ప్రయివేట్ భూములు, ఆస్తులను కారుచౌకగా కాజేస్తున్న అతను.. తాజాగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై కన్నేసినట్టు తెలుస్తోంది. దీన్ని నయానో భయానో హస్తగతం చేసుకుంటే విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు, ఇతరత్రా ఖనిజాలను సరఫరా చేసేందుకు నూతన రైల్వే మార్గం కోసం కేంద్రంతో ప్రయత్నాలు ముమ్మరం చేయించారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుంచి మిర్యాలగూడ వరకు నూతన రైల్‌మార్గం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే గతేడాది అక్టోబర్ 6వ తేదీన సర్వేకు అనుమతించింది. రైల్వే మంత్రిత్వశాఖ రూ.3 కోట్లు మంజూరు చేసింది. ఇప్పుడు ఈ సర్వే ఖమ్మం జిల్లా ప్రజానీకాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.

జిల్లాలోని రఘునాథపాలెం మండలం మొదలు ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాల మీదుగా సూర్యాపేట జిల్లా కోదాడ నుంచి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులు సర్వే చేపడుతున్నారు. దీనిపై ఖమ్మం జిల్లాలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఖమ్మం నగరానికి సమీపంలో స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) పరిధిలోని రూ.కోట్ల విలువ చేసే భూములు, ఇండ్లు, వెంచర్లు, ప్లాట్లు ఈ రైలుమార్గం కింద పోనున్నాయి. దాదాపు 300 అడుగుల వెడల్పుతో 90 కి.మీ పైగా నిర్మించే ఈ రైల్వేలైన్‌తో ఖమ్మం రూరల్ మండలంలోనే 800 ఎకరాల వరకు భూములు సేకరించనున్నట్టు అంచనా.

సర్వేను అడ్డుకుంటున్న నిర్వాసితులు

డోర్నకల్ నుంచి జిల్లాలోని మల్లెమడుగు రైల్వే స్టేషన్ మీదుగా ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం, ముత్తగూడెం, ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ, నేలకొండపల్లి మండలాల్లోని గువ్వలగూడెం, నేలకొండపల్లి, ఆచార్లగూడెం, కోనాయిగూడెం, బోదులబండ, రామచంద్రాపురం, పైనంపల్లి తదితర ...9లో

కష్టపడండి... హ్యాట్రిక్ ఖాయం

బీఆర్ఎస్ కార్యకర్తలకు మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

క్షేత్రస్థాయిలో కార్యకర్తలు మరింత కష్టపడితే రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం ఖాయమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు అన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలను కార్యోన్ముఖుల్ని చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆదివారంనాడాయన ఆపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా ఇంచార్జిలు, ఇతర నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25న జరిగే బీఆర్ఎస్ ప్రతినిధుల సభలు వచ్చే ఎన్నికలకు బలమైన పునాదిరాళ్ళుగా నిలుస్తాయని చెప్పారు. గడచిన తొమ్మిదేండ్లలో మారిన తెలంగాణ ముఖచిత్రంపై ఆ సభల్లో తీర్మానాలు చేయాలని దిశానిర్దేశం చేశారు. దేశంలో కేసీఆర్ అంటే సంక్షేమం అనీ, మోడీ అంటే సంక్షోభం అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పనితీరుకు, ప్రధాని నరేంద్రమోడీ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. నియోజకవర్గ పార్టీ ప్రతినిధుల సభలో వ్యవసాయం, సంక్షేమం, పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి, విద్య- ఉపాధి, బీజేపీ వైఫల్యాలు, స్థానిక అంశాలపై తీర్మానాలు చేయాలని ఆయన సూచించారు. ఆ తీర్మానాలు ప్రజలను ఆలోచింపచేసేలా ఉండాలని చెప్పారు. నియోజకవర్గ ప్రతినిధుల సభల ద్వారా దాదాపు నాలుగు లక్షల మంది పార్టీ శ్రేణులకు అన్ని కీలక అంశాలపైనా రాజకీయంగా దిశానిర్దేశం చేసేలా ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని తెలిపారు. రాష్ట్రానికి మోడీ చేసిన మోసాలు, బీజేపీ చేసిన అన్యాయాలపై కార్యకర్తలకు వివరించాలన్నారు. టీఆర్ఎస్..బీఆర్ఎస్‌గా ఎందుకు ఆవిర్భవించాల్సి వచ్చిందో, దానికున్న రాజకీయ ప్రాధాన్యత ఏమిటో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలనీ, ఆ మేరకు ప్రతినిధుల సభల్లో తీర్మానాలు చేయాలని చెప్పారు.

వడగండ్ల వానతో రైతులకు కడగండ్లు

దెబ్బతిన్న పంటలు, తడిసిన ధాన్యం

- ఈదురుగాలులతో ఆస్తి నష్టాలు, విద్యుత్ అంతరాయం
- కరీంనగర్‌లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన భట్టి

నవతెలంగాణ-విలేకరులు

శనివారం అర్ధరాత్రి నుంచి కురిసిన ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షానికి పలు జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోవడమే కాకుండా, వరదకు కొట్టుకుపోయింది. రహదారులపై ఆరబోసిన ధాన్యం సైతం కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతల్లో పంట దెబ్బతిన్నది. వరి, మొక్కజొన్న, మామిడి, కూరగాయల పంటలు, ఉద్యానపంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

ఖమ్మం జిల్లా ముదిగొండ, ఖమ్మం, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో వడగండ్ల వర్షం కురిసింది. ఆయా మండలాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి తడిసింది. భారీ ఈదురుగాలులకు రవాణా వ్యవస్థ స్తంభించింది. ముదిగొండలో మొక్క జొన్నపంట నేలకొరిగింది. మధిరలో భారీ హోర్డింగ్‌లు కూలాయి. ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట నుంచి కోదాడ క్రాస్ రోడ్డు వరకు చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ముదిగొండలో భారీ వర్షంలో మంచు గడ్డలు మీదపడటంతో ఓ వ్యక్తి తల పగిలింది. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలకేంద్రంలో శనివారం రాత్రి ఒక్క సారిగా కురిసిన భారీ వర్షానికి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి తడిసింది. ఆళ్లపల్లి మండలం కన్నాయిగూడెం గ్రామంలో పిడుగుపడటంతో ఆవు మృతి చెందింది. దుమ్ముగూడెంలో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. టేకులపల్లి మండలంలో మామిడి కాయలు రాలాయి. చెట్లు విరిగిపడటంతో పలు మండలాల్లో విద్యుత్ నిలిచిపోయింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు కురిసిన వడగండ్ల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. శనివారం రాత్రి, ఆదివారం సాయంత్రం సైతం



కురిసిన వర్షాలతో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఈదురుగాలులకు జనగామ జిల్లాలో ఇండ్లపై కప్పులు లేచిపోయి పలు కుటుంబాలు నిరాశ్రయులుగా మారారు. హన్మకొండ జిల్లాలోని పరకాల డివిజన్‌లోని పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామెర, హసన్‌పర్తి, కమలాపూర్, భీమదేవరపల్లి, ధర్మసాగర్, వేలేరు మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. జనగామ జిల్లాలో మామిడి తోటల్లో కాయలు మొత్తం రాలిపోయాయి. రోడ్లపై ఆరబోసిన వరి ధాన్యం కొట్టుకుపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఇప్పగూడెం, సముద్రాల, కోమటిగూడెం, అక్కపల్లిగూడెం తదితర గ్రామాల్లో కోతకు వచ్చిన వరి పొలాలు నేలమట్టమయ్యాయి. హన్మకొండ జిల్లాలో వేలేరు మండలంలో విద్యుత్ స్తంభాలు విరిగాయి.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన భట్టి

కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలతో పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలో జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో పాదయాత్రలో ఉన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క.. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అకాల వర్షాలు, వడగండ్ల వర్షాలతో రైతుకు ఎనలేని నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పిచ్చి మాటలు మానుకో

- ఈటలకు కాంగ్రెస్ నేతల హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మునుగోడు ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ రూ. 25 కోట్లు ఇచ్చిందంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలను టీపీసీసీ నాయకులు ఖండించారు. ఇలాంటి పిచ్చి మాటలు మానుకోవాలని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ సీనియర్ నేతలు అంజన్ కుమార్ యాదవ్, మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అద్దంకి దయాకర్, భూపతిరెడ్డి నర్సారెడ్డి, రోహిన్ రెడ్డి, సంకేపల్లి సుధీర్‌రెడ్డి, ఫహీం ఖురేషి తదితరులు విలేకర్లతో మాట్లాడారు. బాగ్యలక్ష్మి దేవాలయంలో ప్రమాణం చేద్దాం...రావాలంటూ రేవంత్ విసిరిన సవాల్‌కు రాకుండా ఈటల పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే విభజించి పాలించే పార్టీ అని విమర్శించారు. బీఆర్ఎస్ ఆయన్ను బయటకు పంపినప్పుడు పేదల పక్షాన పోరాటం చేశావని కాంగ్రెస్ సానుభూతి తెలిపిందని గుర్తు చేశారు. కానీ బీజేపీలో చేరిన తర్వాత కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేననీ, బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలను బయటపెడతామని హెచ్చరించారు.

అంతా అబద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అహంకారి అని విమర్శించారు. 'ఆయన చాలా అహంకారి. ఐదు వందల మంది రైతులు చనిపోయారని నేను ఆయనకు చెబితే వాళ్ల నా కోసం చనిపోయారా అని ప్రశ్నించారు. ఒక కుక్క చనిపోతేనే మీరు సంతాప సందేశం పంపారని ఆయనకు గుర్తు చేశాను. మీరు దేశానికి నాయకుడు కనుక రైతులు మీ కోసమే చనిపోయారని చెప్పాను. అప్పుడు ఆయన నాతో వాగ్వివాదానికి దిగారు. అమిత్‌షాను కలవాలని నాకు చెప్పారు.అలాగే కలిశాను' అని మాలిక్ వివరించారు.

వడగండ్ల వానకు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని..

సూర్యాపేటలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా

పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

వడగండ్ల వానను జిల్లా వ్యాప్తంగా వరి రైతులతో పాటు మామిడి, నిమ్మ, బత్తాయి తదితర తోటల రైతులు పూర్తిగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన రైతులు తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి పంటనేలపాలైందన్నారు. నిమ్మ బత్తాయి, మామిడి తోటల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అర్వపల్లి మండలవ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని, వేల్పుచర్ల, అడివెంల గ్రామాల్లో 400 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందన్నారు. వ్యవసాయాధికారులు రైతుల పంటనష్టాన్ని అంచనా వేసి పరిహారం అందేలా చూడాలని కోరారు. పంటనష్టపరిహారం అందించకుంటే మండలంలోని ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ యాదగిరిరెడ్డి ధర్నాకు వద్దకు చేరుకుని



రైతులు, నాయకులతో మాట్లాడారు. మండలంలో 10 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని, నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామన్నారు. కాగా, వేల్పుచర్ల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి బృందం దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. పరిశీలించిన వారిలో.. సీపీఐ(ఎం) పార్టీ మండల అధ్యక్షులు వజ్ర శ్రీనివాస్, చెరుకు ఏకలక్ష్మీ, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, వేల్పుచర్ల గ్రామరైతులు ఉన్నారు.

రష్యా ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ గమనం

పాశ్చాత్య 'నిష్ణాతుల' తప్పుడు లెక్కలు!

నెల్లూరు నరసింహారావు

తమకు ఇష్టంలేని వాస్తవాలను దాచటం ఇక సాధ్యం కాదని తేలిన తరువాతే పాశ్చాత్య మీడియా అనేక వంకరటింకర వివరణలతో వాటిని ప్రచురిస్తుంది. ఈ వారం అంతర్జాతీయ ద్రవ్య సంస్థ ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక చేసిన నిర్ధారణ ఏమంటే అత్యంత అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ జీ-7 (అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, ఇటలీ) దేశాల ఆర్థిక వ్యవస్థలు కుచించుకుని పోతుండగా బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ ఆఫ్రికా) దేశాల ఆర్థిక వ్యవస్థలు ముందుకు సాగుతున్నాయి.



గతంలో ఈ వాస్తవాన్ని గుర్తించటానికి పాశ్చాత్య మీడియా నిరాకరించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల వాటాను జీ-7 దేశాల వాటాతో పోల్చటానికి 2032వ సంవత్సరందాకా పడుతుందని 2007లో పాశ్చాత్య నిష్ణాతులు ఒక నివేదికలో పేర్కొన్నారు. ఇలా మరోసారి పాశ్చాత్య ఆర్థిక అంచనాలు విఫలమయ్యాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల వాటా జీ-7 దేశాల వాటా స్థాయికి 2020లోనే చేరింది. ఎన్ని రకాల ఎత్తులకు, జిత్తులకు పాల్పడినప్పటికీ తాజా అంచనాల ప్రకారం 2028కల్లా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో జీ-7 దేశాల వాటా 27.8శాతంవుండే అవకాశం ఉండగా బ్రిక్స్ దేశాల వాటా కనీసం 35 నుంచి 40 శాతానికి చేరుకుంటుంది.

రష్యా ఆర్థిక వ్యవస్థ గురించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైన దాని ప్రభావం గురించి ఇటువంటి అరకొర అంచనాలనే పాశ్చాత్య విశ్లేషకులు చేశారు. ఈ విశ్లేషణలు ప్రపంచ నిగూఢ రాజ్య(గ్లోబల్ డీప్ స్టేట్) ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంటాయి. ముందుగా రష్యా ఆర్థిక వ్యవస్థను, ఆ తరువాత ఆ దేశ సామాజిక సమగ్రతను నాశనం చేయటానికి గత సంవత్సరానికిపైగా రష్యాపైన పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలు చరిత్రలో మరే దేశంపైనా విధించబడలేదు. ఇటువంటి అంచనా వెనుక వాస్తవాల కంటే సమిష్టి పాశ్చాత్య దేశాల ఆర్థిక సత్తా ముందు రష్యా ఎంత? అనే దురహంకారం ఉంది.

ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలైన తరువాత పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షల పరంపరను అధిగ మించటానికి రష్యా అనేక ప్రతిచర్యలను తీసుకుంది. నిజానికి యుద్ధానికి ముందే రష్యా ద్రవ్య వ్యవస్థలో మార్పులను తీసుకొచ్చింది. అలా చేసివుండకపోతే వీసా, మాస్టర్ కార్డులు రష్యా నుంచి వైదొలిగినప్పుడు ఆ ప్రభావం రష్యాపై తీవ్రంగా ఉండేదే. ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవటానికే "మీర్ ఇండిపెండెంట్ నేషనల్ పేమెంట్ సిస్టమ్"ని 2015లోనే రష్యా కేంద్ర బ్యాంకు, ఫైనాన్స్ మినిస్ట్రీ రూపొందించాయి. దీనితో విదేశీ చెల్లింపుల వ్యవస్థ నిష్క్రమించినప్పటికీ అది రష్యాపై అంతగా ప్రభావాన్ని చూపలేదు. అలాగే రూబుల్‌ని రక్షించేందుకు రష్యా తీసుకున్న చర్యలు విజయవంతం కావటం కూడా రష్యాకు కలిసివచ్చింది. 2022 మార్చిలో డాలర్‌తో మారకంలో రూబుల్ విలువ 121.5కు పడిపోయింది. రష్యా నుంచి ఎగుమతి అయ్యే చమురుకు చెల్లింపులు రూబుల్‌లో జరగాలని రష్యా పట్టుబట్టటంతో రూబుల్ మీద వత్తిడి తగ్గింది. ఈలోపు చమురు, గ్యాస్ ధరలు పెరగటంతోను, దిగుమతులు తగ్గటంతోను రష్యా మార్కెట్లు విదేశీ మారకపు ద్రవ్యంతో నిండిపోయాయి. ప్రస్తుతం డాలర్ 81 రూబుల్స్‌గా ఉంది. వీటికి తోడుగా దేశీయ పరిశ్రమను రక్షించటానికి తీసుకున్న చర్యలు రష్యా ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచాయి.

ఆ విధంగా పాశ్చాత్య దేశాలకు ఇష్టంవున్నా లేకపోయినా నేటి ప్రపంచంలో రష్యాకున్న ప్రాధాన్యత విస్మరించజాలనిది.

ప్రపంచంలోనే అత్యంత సువిశాల దేశమైన రష్యా ఆర్థిక వ్యవస్థ ఇటలీ ఆర్థిక వ్యవస్థను మించి ఉండదని పాశ్చాత్య దేశాల నిష్ణాతులు సూత్రీకరిస్తుంటారు. ఈ సూత్రీకరణ చేసేటప్పుడు కరెన్సీలలో తేడాలను, అప్పుల కుప్పగావుండే సేవారంగాన్ని అతిగా విలువ కట్టటం వంటి విషయాలను పరగణనలోకి తీసుకోవటం జరగలేదు. అయినప్పటికీ ఇటువంటి అంచనాలలో ఎక్కడో ఏదో తేడా కొట్టింది. వీరి అంచనాలకు అనుగుణంగా రష్యా సాగిలపడలేదు సరికదా కనీసం తొణకలేదు. గ్లోబల్ ఎనర్జీ సూపర్ పవర్ గానే కాకుండా తాజాగా గ్లోబల్ ఫుడ్ సూపర్ పవర్‌గా కూడా రష్యా స్థాయి మరోసారి ఖాయం అయింది. రష్యా పతనం గురించి కన్న కలలు నిజం కాకపోవటానికి తమ లెక్కల్లో తప్పులు దొర్లటమే కారణమని పాశ్చాత్య నిష్ణాతులు గ్రహించారు.

చరిత్రలో కనీవినీ ఎరుగని ఆంక్షలతో రష్యా ఆర్థిక వ్యవస్థను నాశనంచేసి, ఆ దేశాన్ని పాదాక్రాంతం చేసుకోవాలనే పాశ్చాత్య ఆలోచన ఎందుకు విఫలమైందో చూద్దాం. రష్యా, ఇటలీ ఆర్థిక వ్యవస్థలను పోల్చటంలోనే పాశ్చాత్య నిష్ణాతుల ఘోరమైన అసమర్థత దాగివున్నదని నేషనల్ ఇంటరెస్ట్ అనే అమెరికన్ మ్యాగజైన్‌లో ప్రచురింపబడిన ఒక వ్యాసంలో రచయితలు పేర్కొన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే పోలిక మూలాలు ఆర్థిక వ్యవస్థలను నామినల్ జీడీపీతో పోల్చే పద్ధతిలో ఉన్నాయి. ఒక దేశంలో ఒక నిర్దిష్ట కాలంలో ఉత్పత్తి అయ్యే సరుకులు, సేవల మొత్తం విలువను నామినల్ జీడీపీ అంటారు. 2013లో ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం రష్యా నామినల్ జీడీపీ 2.29 ట్రిల్లియన్ డాలర్లు, ఇటలీ నామినల్ జీడీపీ 2.14 ట్రిల్లియన్ డాలర్లు. ఈ గణన పద్ధతిలో మౌలికంగా లోపాలున్నాయి. గ్లోబల్ బ్రాండ్లు, కాపీ రైట్స్ వంటి 'పేపర్ ఆస్తుల'కు భిన్నంగా జీవన ప్రమాణాలకు సర్దుబాటు చేసిన మారకపు విలువ, కొనుగోలు శక్తి సమానత(పర్చేజింగ్ పవర్ ప్యారిటీ, పీపీపీ), శ్రామిక ఉత్పాదకత, తలసరి సంపద, అన్నింటికంటే ముఖ్యంగా అందుబాటు లోవున్న భౌతిక వనరులు, వస్తువులను పరిగణనలోకి తీసుకోకుండా వేసిన లెక్కలవి.

ఈ ఒక్క లోపాన్ని సరిదిద్ది రష్యా వాస్తవ జీడీపీని గణిస్తే అది నాలుగవ అత్యంత అభివృద్ధి చెందిన దేశమైన జర్మన్ జీడీపీకి దగ్గరగా ఉంది: ఈ గణన ప్రకారం 2021లో రష్యా జీడీపీ 4.81 ట్రిల్లియన్ల డాలర్లుగా ఉంటే జర్మనీ జీడీపీ 4.85 ట్రిల్లియన్ల డాలర్లుగా ఉంది. కానీ ఇటువంటి మెరుగుపర్చబడిన గణాంకాలు కూడా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించవు. సంక్షోభ సమయంలో భౌతిక వస్తువుల ఉత్పత్తికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ఈ విషయంలో రష్యా ఆర్థిక వ్యవస్థ జర్మన్ ఆర్థిక వ్యవస్థకంటే పెద్దది. ఇది ఫ్రెంచ్ ఆర్థిక వ్యవస్థకు రెండు రెట్లు ఉంటుంది. ఇదేకాకుండా ప్రపంచ ఇందన అవసరాలను తీర్చటంలోను, ముఖ్య మైన సహజ వనరులను, ఆహార పదార్థాలను సరఫరా చెయ్యటంలోను రష్యా ప్రముఖ పాత్రను పోషిస్తోంది. ప్రపంచ భద్రతపై వీటి ప్రభావాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

ట్యాంక్ బండ్‌లో దూకి యువతి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన లేక్ పోలీసులు

నవతెలంగాణ-అడిక్‌మెట్

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌లో దూకి ఓ యువతి ఆత్మహత్యకు యత్నించింది. వివరాల్లోకెళ్తే.. మెదక్ జిల్లాకు చెందిన ఓ యువతి ఆదివారం ట్యాంక్ బండ్‌కు వచ్చి సాగర్‌లోకి దూకింది. గమనించిన లేక్ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ట్యాంక్ బండ్‌లోకి దూకి ఆమెను కాపాడారు. ప్రేమ పేరుతో రాజశేఖర్ అనే యువకుడు మోసం చేశాడని మనస్తాపంతో యువతి సూసైడ్ చేసుకునేందుకు యత్నించినట్టు తెలిసింది. యువతి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు రాజశేఖర్‌ను అరెస్ట్ చేశారు.

మళ్లీ మహా రైతులు మార్చ్‌కి సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

రావాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో ఏప్రిల్ 26 నుంచి 28 వరకు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలోని అకోలే నుంచి లోని వరకు వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాదయాత్రను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఏఐకేఎస్ నేతలు అశోక్ ధావలే, జెపి గవిత్, ఉమేష్ దేశ్‌ముఖ్, అజిత్ నవాలే, ఉదయ్ నార్కర్, కిసాన్ గుజార్, సుభాష్ చౌదరి, చంద్రకాంత్ ఘోరానా, సంజయ్ ఠాకూర్ తదితరులు ప్రకటన విడుదల చేశారు.

ఏఐకేఎస్ రైతుల యాత్రకు సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐతో పాటు ఇతర భావసారూప్య ప్రజా సంఘాలు మద్దతు ఇస్తున్నాయని అన్నారు. మహారాష్ట్ర రెవెన్యూ, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్ కార్యాలయానికి మార్చ్ చేస్తామని అన్నారు. డిమాండ్లు నెరవేర్చకుంటే లోనిలో నిరవధిక మహాపాదవ్‌ను నిర్వహిస్తామని హెచ్చరించారు.

గత రెండేళ్లుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో అకాల వర్షాలు పంటలను నాశనం చేశాయని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించినా ఎక్కడా ఇవ్వలేదని విమర్శించారు. అటవీ భూమి, దేవాలయాల భూమి, ఈనాం భూమి, వక్ఫ్ భూమి, పచ్చిక బయళ్ళను రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ఇస్తామని పదే పదే హామీలు ఇచ్చారు. కాని అమలు చేయలేదని విమర్శించారు. వీరిలో చాలా మంది అనేక తరాలుగా ఆ భూమిని సాగు చేస్తున్నారని, వారి పేరు మీద భూమి పట్టాను ఇవ్వడానికి బదులుగా, పోలీసు, అటవీ శాఖ దుర్వినియోగం చేసి పేద రైతులను కొట్టి వారి కొద్దిపాటి భూమి, ఇళ్ల నుండి వెళ్లగొట్టారని విమర్శించారు.

డిమాండ్లు

"రైతులు, వ్యవసాయ కార్మికుల పేర్లపై పైన పేర్కొన్న భూములను స్వాధీనం చేసుకోవడం, అవసరమైన భూ సేకరణకు సరైన పరిహారం ఇవ్వాలి. పాలు, పత్తి, సోయాబీన్, టర్న్ గ్రాము, ఇతర ఉత్పత్తులకు లాభదాయకమైన ధర కల్పించాలి. పాలు, పాల ఉత్పత్తుల దిగుమతి రద్దు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టానికి తగిన పరిహారం ఇవ్వాలి. రైతులు, వ్యవసాయ కార్మికులు, నిరుపేద ప్రజలకు పెన్షన్ పెంచాలి. నిర్మాణ కార్మికులకు మెడిక్లెయిమ్, గృహ సౌకర్యాలు కల్పించాలి. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఇతర అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని, వేతనం పెంచాలి" వంటి డిమాండ్ల కోసం యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.

షిండే ప్రభుత్వం త్వరలో కూలిపోతుంది..!

సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో 15 -20 రోజుల్లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు. శివసేన రెబల్ ఎమ్మెల్యేలు బీజేపీతో కలిసి ఏర్పాటుచేసిన ప్రభుత్వానికి ఇప్పటికే డెత్ వారంట్ జారీ అయ్యిందని చెప్పారు. రాజ్యసభ సభ్యుడైన సంజయ్ రౌత్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఉద్ధవ్ థాకరే నాయకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన షిండే వర్గానికి చెందిన 16 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌తో సహా పలు పిటిషన్లపై తీర్పులు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ తీర్పు కోసం తాము ఎదురుచూస్తున్నామని, న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు.

మోడీ...పేదవాడు ఎక్కడ?

- మంత్రి కేటీఆర్ ట్వీట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రాధాన్యాల్లో పేదవాడు ఎక్కడ అని రాష్ట్ర మంత్రి కే తారకరామారావు ప్రశ్నించారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఇది తెలంగాణ సామాన్యుడి గళం.. సామాన్య శాస్త్రం అని ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. మోదీకి ఫ్రెండ్ ఫస్ట్.. నేషన్ లాస్ట్.. ప్రధాని ప్రాధాన్యాల్లో పేదవాడు ఎక్కడ? అని అడిగారు. 'ఆకాశాన్ని అంటుతున్న పప్పు, ఉప్పు, నూనె ధరలు నియంత్రించే సోయి లేదు.. ప్రజలపై పెట్రో ధరల భారాన్ని తగ్గించాలన్న సోయి లేదు..' అని మంత్రి పేర్కొన్నారు. "గ్యాస్ ధరలు భరించలేకపోతున్న మహిళలపై కనికరం లేదు. కానీ.. ఆగమేఘాలపై అదానీ కంపెనీని ఆదుకోవడమే మీ ఏకైక లక్ష్యంగా ఉంది" అని విమర్శించారు. ప్రజలు దాచుకున్న రెక్కల కష్టాన్ని ధారపోస్తుండటంపై సామాన్యుడు ప్రశ్నిస్తున్నాడంటూ ఓ సామాన్య వ్యక్తి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వీడియోను షేర్ చేశారు.

దార్శనికుడు బసవేశ్వరుడు : సీఎం కేసీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సామాజిక చైతన్యం, సమ సమాజ స్థాపన లక్ష్యంతో భారతీయ దార్శనికుడు బసవేశ్వరుని ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. ఆయనో ఆధ్యాత్మిక విప్లవకారుడు అనీ, వర్ణ, లింగ వివక్షలేని సమాజం కోసం 900 ఏండ్ల క్రితమే పోరాడారని గుర్తుచేసుకున్నారు. ఆదివారం బసవేశ్వర జయంతి సందర్భంగా ఆయన సేవల్ని గుర్తు చేసుకున్నారు. ఆ కాలంలోనే పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు బసవేశ్వరుడు బీజం వేశారని చెప్పారు. ఏటా బసవేశ్వరుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదనీ, ఆయన బసవేశ్వరుని స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో ట్యాంక్‌బండ్‌పై కాంస్య విగ్రహం నెలకొల్పామనీ చెప్పారు. కోకాపేటలో బసవ భవన్ కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించామన్నారు. కులమతాతలకు అతీతంగా మనుషులంతా ఒక్కటేననే బసవేశ్వరుని సమతా తాత్వికతను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

మీ ఆరోపణలు నిరాధారం

- నిరూపిస్తే... రాజీనామాకు సిద్ధం
- భూకబ్జా ఆరోపణలపై స్పందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తాను ఆర్డీఎస్ కాలువకు చెందిన సర్వే నెంబర్ 60లో భూముల్ని కబ్జా చేశానంటూ దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఆరోపించినట్టు తాను భూముల్ని ఆక్రమించలేదనీ, సురవరం ప్రతాపరెడ్డి వారసులు, మరికొందరు రైతుల నుంచి అధికారికంగా భూముల్ని కొనుగోలు చేశానన్నారు. అసలు ఆర్డీఎస్ కాల్వ ఎక్కడ ఉందో రఘునందనరావుకు తెలుసా అని ప్రశ్నించారు. తన ఆస్తులు, జీవితం తెరిచిన పుస్తకం వంటివని చెప్పారు. ఈనెల 27 తర్వాత మీడియా బృందాన్ని రఘునందనరావు చేసిన కబ్జా భూముల పర్యటనకు తీసుకెళ్తాననీ, అక్కడకు బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు కూడా వచ్చి, తాను భూకబ్జాకు పాల్పడినట్టు నిరూపిస్తే, తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేస్తానన్నారు. తమ కుటుంబానికి మొత్తం 90 ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు. తన వ్యవసాయ భూమిలో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు లేవనీ, ఫౌల్ట్రీ, డెయిరీ ఫామ్ షెడ్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. రఘునందనరావు అంగీకరిస్తే ఆయన ఇంటిని తాను తీసుకొని, తన ఇంటిని ఆయనకు ఇచ్చేస్తానని చెప్పారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా సహిస్తాననీ, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే భరించలేనన్నారు. రఘునందనరావు వ్యాఖ్యలు తనను మానసికంగా ఇబ్బందిపెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను విలువలు ఉన్న వ్యక్తిని అనీ, ఇప్పటి వరకు ఎవర్నీ వ్యక్తిగతంగా విమర్శలు చేయలేదని అన్నారు. విలేకరుల సమావేశంలో తాను భూములు కొనుగోలు చేసిన సురవరం ప్రతాపరెడ్డి వారసులు కూడా పాల్గొన్నారు.

రాష్ట్రంలో 'టెంట్ సిటీ' తరహా టూరిజం అభివృద్ధి

- మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం వారణాశి (కాశీ)లో కాశీ విశ్వనాథ స్వామీని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. గంగా నది ఒడ్డున నిర్మించిన 'టెంట్ సిటీ 'ని రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ టూరిజం ఎండీ మనోహర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టెంట్ సిటీ తరహా టూరిజం అభివృద్ధికి అవసరమైన ప్రాంతాలైనా మహబూబ్ నగర్‌లోని 'కెసిఆర్ అర్బన్ ఎకో టూరిజం పార్క్', సోమశిల, అనంతగిరి హిల్స్, మల్లన్న సాగర్, లక్నవరం లాంటి ఎకో టూరిజం, ఫారెస్ట్ సఫారీ, అడ్వెంచర్ టూరిజం ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి టూరిజం అధికారులను ఆదేశించారు.

చరిత్ర సృష్టించిన బలగం

- ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కుర్మాచలం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ పల్లె సంస్కృతిని అద్భుతంగా ఆవిష్కరించిన బలగం సినిమా చరిత్ర సృష్టించిందని రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మెన్ అనిల్ కుర్మాచలం అన్నారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఎఫ్‌డీసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బలగం సినిమా బృందానికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కుర్మాచలం చిత్రంలోని నటీనటులు, యూనిట్ సభ్యులను, దర్శక నిర్మాతలను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, అనుబంధాలను చక్కగా చూపించారని కొనియాడారు. తెలుగు సినీరంగానికి కొత్త వారిని పరిచయం చేస్తూ ప్రతిభావంతుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌ను ప్రారంభించిన నిర్మాతలు హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డిలను అభినందించారు.

బీజేపీ బ్రోకర్ల కమిటీ చైర్మెన్ ఈటల...

- ప్రభుత్వవిప్ పాడి కౌశిక్‌రెడ్డి విమర్శ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బీజేపీకి చెందిన బ్రోకర్ల కమిటీకి చైర్మెన్ అని ఆ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, శాసనమండలి సభ్యుడు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. ఆదివారంనాడాయన బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్ స్వయంగా రేవంత్‌రెడ్డికి రూ.25 కోట్లు ఇచ్చారని తాను ఆరోపణ చేసినప్పుడు, రేవంత్‌రెడ్డి ఎందుకు అమ్మవారిపై ప్రమాణం చేయలేదని ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ నోటికి వచ్చినట్టు అరేయ్.. నా కొడకా.. సైకో అంటూ ఎలా మాట్లాడతారని అన్నారు. తాను నిజాలు మాట్లాడుతుంటే ఆయన ఎందుకు అంగీ, లాగులు చింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తన సవాలును ఈటల స్వీకరించి, నియోజకవర్గంలోని రాములవారి టెంపుల్‌కు రావాలని సవాలు విసిరారు. టైం ఆయనే ఫిక్స్ చేయాలని చెప్పారు.

కాజీపేట రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ రగడ..

నవతెలంగాణ - కాజీపేట

హనుమకొండ జిల్లా కాజీపేటకు మంజూరైన రైల్వే పీరియాడికల్ ఓవర్ హెూలింగ్ పీఓహెచ్ వర్క్‌షాప్‌కు పూర్తి స్థలం అప్పగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తా వద్ద ఆదివారం చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు రైల్వే ఉద్యోగ సంఘాల నేతలతో పాటు సీపీఐ(ఎం), సీపీఐ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు పలు సంఘాలు మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. మహనీయుల జయంతులను పురస్కరించుకొని రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్మ పోరాట దీక్షలో స్థలం కేటాయింపులపై బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దాంతో స్థానిక పోలీసులు దీక్షా శిబిరానికి చేరుకొని నాయకులకు నచ్చచెప్పాలని చూసినా వినకపోవడంతో దీక్షను మధ్యలోనే విరమింపచేసి నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. చేశారు. దాంతో కాజీపేట ప్రాంతంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.



ధర్మ పోరాట దీక్షలో జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. కాజీపేటలో రైల్వే పరిశ్రమకు 160 ఎకరాల స్థలం అవసరం కాగా 150 ఎకరాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు అప్పగించిందన్నారు. కేటాయించాల్సిన 10 ఎకరాలను రాష్ట్రప్రభుత్వం రైల్వే శాఖకు అప్పగించాలని, అనంతరం పనులు పూర్తి అయ్యేందుకు కేంద్రంపై పోరాడాలని సూచించారు. పరిశ్రమ కోసం టెండర్లు జరిగి 3నెలలు గడుస్తున్నా 10ఎకరాల స్థలం కేటాయించలేదనే సాకుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శంకుస్థాపన చేయకపోవడం దారుణమన్నారు. పరిశ్రమకు భూములిచ్చిన నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించి, వారికి ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీ కాజీపేట చిరకాల వాంఛ.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఇవ్వకుండా ఈ ప్రాంతానికి బీజేపీ అన్యాయం చేస్తుందన్నారు. అంతేకాకుండా, రైల్వే రంగాన్ని ప్రయివేటుపరం చేస్తుందని, ఇలాంటి కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు పార్టీలకతీతంగా ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు.

మాజీ డీసీసీబీ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే ప్రాజెక్టుల సాధనలో బీజేపీ, బీఆర్ఎస్ విఫలమయ్యాయన్నారు. పోరాటం చేయకుండా పరస్పరం విమర్శించుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయ లబ్ది కోసం ధర్మ పోరాట దీక్ష వేదికపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ఒకరి మీద ఒకరు విమర్శలు గుప్పించుకుంటూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మెన్ కొండ్ర నర్సింగరావు మాట్లాడుతూ.. రైల్వే పరిశ్రమలు ఏర్పాటయితే స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆశిస్తున్న తరుణంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పరిశ్రమ ఏర్పాటు కోసం అవసరమైతే ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి ప్రజలందరినీ ఏకం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్యపై

- వీసీ వ్యక్తిగత దూషణలు వెనక్కి తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీలో పెంచిన పీహెచ్డీ ఫీజులను తగ్గించాలని పోరాటం చేస్తున్న ఓయూ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లిసత్యపై వీసీ చేసిన అసత్య ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ తీవ్రంగా ఖండిస్తున్నది. పెంచిన ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తదని అబద్దాలు చెబుతున్న వీసీ వెంటనే తన పదవి నుంచి తప్పుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టలక్ష్మణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమే చెల్లిస్తే విద్యార్థుల నుంచి ముందస్తుగా ఫీజును ఎందుకు వసూలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు 92.93 శాతం హాజరు : రొనాల్డ్ రోస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సాంఘీక,గిరిజన, బలహీన వర్గాల, సాధారణ గురుకులాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశాలకోసం పరీక్షను(వీటీజీసెట్-2023)ను ఆదివారం సంక్షేమ గురుకుల విద్యా సంస్థ నిర్వహించింది. ఈ పరీక్ష విజయవంతంగా జరిగిందని ఆ సంస్థల కార్యదర్శి రొనాల్డ్‌రోస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 638 సంక్షేమ గురుకులాల్లోని 51,524 ఐదో తరగతి ప్రవేశాల కోసం 1,21,826 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షకు 1,13,211(92.93 శాతం) మంది విద్యార్థులు హాజరైనట్టు పేర్కొన్నారు.

రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయి : ఎం వెంకయ్య నాయుడు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశ రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'నేషనల్ సివిల్ సర్వీస్ డే' సందర్భంగా 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ 20వ ఆవిర్భావ సభ మాజీ ఐఏఎస్ అధికారి గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు సివిల్స్ అధికారులను సన్మానించారు. అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే..రాజకీయాలు, సివిల్ సర్వీస్ అధికారుల పనితీరు, న్యాయ వ్యవస్థ, పత్రికా రంగం పనితీరు బాగుండాలని సూచించారు. తమ బాధ్యతలను నిర్మోహమాటంగా నిర్వర్తించాలన్నారు. జాతీయత అంటే భౌగోళికమైంది కాదన్నారు. దేశ సార్వభౌమత్వమన్నారు. దేశ ప్రజల శ్రేయస్సు అని చెప్పారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ కొరవడిందనీ, ప్రమాణాలు పడిపోయాయనీ, చట్ట సభల్లో కొట్లాడుకోవడం పెరిగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో కులం, అవినీతి,డబ్బు, నేరమనస్తత్వం పెరిగిపోయిందన్నారు.వీటన్నింటిని కలబోసుకున్న నాయకుడు ప్రజాసేవ ఎలా చేస్తాడని ప్రశ్నించారు.కార్యక్రమంలో 21సెంచరీ ఐఏఎస్ అకాడమి చైర్మెన్ కృష్ణ ప్రదీప్, మెట్రో రైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, ఐబీఎస్ అనంతపద్మనాభరెడ్డి, ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గణేశ్, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఐపీఎస్ అధికారి ధీరజ్ కుమార్, ఐఆర్ఎస్ తరుణ్‌రెడ్డి, ఐడీఎస్ఏ వివేకానంద, అకాడమి డైరెక్టర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర, సైన్స్‌పై కేంద్ర ప్రభుత్వ దాడిని ఖండిస్తున్నాం

- ఎస్సీ, ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర శాఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్సీఈఆర్టీ సిలబస్ నుంచి జీవ పరిణామ క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడాన్ని, చరిత్ర నుంచి మొఘలుల చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించడాన్ని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాడి రాజన్న, మేడి చరణ్‌దాస్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చరిత్ర, సైన్స్‌పై మత శక్తుల దాడిగా పేర్కొంటూ నూతన విద్యా విధానం పేరిట భారతీయ సమాజంపై కేంద్ర ప్రభుత్వ ధ్వంస రచన ప్రారంభమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత, శాస్త్ర, సాంకేతిక విద్యా సంస్థలకు చెందిన 1800 మంది సైన్స్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు ఎన్సీఈఆర్టీ చర్యలను తప్పుపడుతూ సంస్థ డైరెక్టర్‌కు లేఖలు రాశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్సీఈఆర్టీ తక్షణమే తమ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఓలా, ఉబర్ సంస్థలది దోపిడీ

- ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి
- కూనంనేని సాంబశివరావుకు

రవాణా రంగ కార్మికుల వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రవాణా రంగంలో ఓలా, ఉబర్ కార్పొరేట్ సంస్థల కోట్లాది రూపాయల దోపిడీని ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లాలని తెలంగాణ మోటార్ రవాణా రంగ కార్మిక సంఘాలు, తెలంగాణ సెక్యూలర్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరగోని రాజుగౌడ్ నేతత్వంలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ మఖ్దూం భవన్‌లో ఆదివారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఓలా, ఉబర్ యాజమాన్యాలు ఒక డ్రైవర్ నుంచి ఒక ట్రిప్‌పైనా 30శాతం కమీషన్‌ను తీసుకుని డ్రైవర్ల రోజువారి సంపాదనను కొల్లగొడుతున్నాయనీ, మరోవైపు ప్రజలపై కూడా అధిక చార్జీలు వడ్డించి దోచుకుంటున్నారని తెలిపారు. ఓలా, ఉబర్ యాజమాన్యాలు చేస్తున్న అరాచకాల వల్ల 16 గంటలు డ్యూటీ చేసిన డ్రైవర్ మూడు పూటలా భోజనం చేయలేకపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఓలా, ఉబర్ యాజమాన్యాల అధిక కమీషన్ వసూళ్లతో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారనీ, ఇల్లు కిరాయిలు చెల్లించలేక, ఫైనాన్స్ కట్టలేక, పిల్లల్ని ఉన్నత స్థాయిలో చదివించలేక తీవ్ర ఒత్తిడికి గురై డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఓలా, ఉబర్ సమస్యలతోపాటు పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అనుకూలంగా మీటర్ చార్జీలు పెంచాలని, గతంలో హైదరాబాద్ మహానగరంలో 20 వేల ఆటో పర్మిట్లు జారీచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలనీ, రవాణారంగా కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. నూతన మోటార్ రవాణా చట్టం 2019 రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లాలని కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎర్ర జండా నిరంతరం నిరుపేద ప్రజల పక్షాన, కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రవాణా రంగ కార్మికుల సమస్యలను తక్షణమే లేఖ ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సెక్యూలర్ డ్రైవర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆటో సెక్టార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కష్టయ్య, లారీ సెక్టార్ జాయింట్ సెక్రటరీ భరత్ ముదిరాజ్, నాయకులు వరకాల భాస్కర్‌రజక తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలి

- నేడు కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు.: సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలనీ, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాల డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

పిలిప్పైన్స్‌లో మెడికల్ విద్యార్థి మృతి స్వస్థలం పోచంపల్లిలో విషాదం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మెడికల్ చదువుకోసం పిలిప్పైన్స్‌కు వెళ్లిన పోచంపల్లి విద్యార్థి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందాడు. తమ కుమారుడు డాక్టర్ కోర్స్ పూర్తి చేసుకుని వైద్య సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తాడని భావించిన తల్లిదండ్రులకు కాలేజీ నుంచి తమ కుమారుడు చనిపోయాడని ఆదివారం ఫోన్ రావడంతో ఒక్కసారి కుప్పకూలి పోయారు. వివరాల్లోకెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం రామలింగం పల్లి గ్రామానికి చెందిన గూడూరు రాంరెడ్డి రాధా దంపతులకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. కాగా కొడుకు మణికాంత్‌రెడ్డి (21) చిన్నప్పటినుంచి చదువులో ముందుండేవాడు. కాగా, ఉన్నత చదువుల కోసమని పిలిప్పైన్స దేశంలోని దావోద్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చేరాడు.

ప్రస్తుతం సెకండియర్ చదువుతున్నాడు. అయితే, పిలిపైన్స్‌లో శనివారం రాత్రి భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మణికాంత్‌రెడ్డి రాత్రి 11 గంటల సమయంలో హాస్టల్ మెట్ల నుంచి జారిపడ్డాడు. దాంతో తల వెనుక తీవ్ర గాయమై మురికి కాలువలో పడి ఉన్నాడని కొందరు చెబుతుండా.. బైక్ యాక్సిడెంట్ అయి తలకు గాయమై మురికి కాలువలో పడి చనిపోయాడని మరికొందరు చెప్పారు. దాంతో తల్లిదండ్రులు ఏది నమ్మాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. దేశం కాని దేశం ఏం జరిగిందో ఎవరికి తెలియని పరిస్థితి. అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడని కాలేజీ నుంచి ఉదయం 6 గంటలకు ఫోను రావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తల్లిదండ్రులు శివారెడ్డిగూడెం నుండి రామలింగంపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ బతుకున్నారు. తమ కుమారుని మృతిదేహాన్ని స్వదేశానికి రప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను వేడుకున్నారు.

మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి.. సివిల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు




నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లోని ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సివిల్ సర్వీస్ డే వేడుకల్లో హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి సివిల్ సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. నాలుగు దశాబ్దాల ప్రభుత్వ సేవలో ఎన్వీఎస్ రెడ్డి చేసిన విశేష కృషికి, అంకిత భావంతో చేసిన సేవలకు, ఆవిష్కరణలకుగాను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలు ప్రాజెక్టును పీపీపీ పద్ధతిలో నిర్మించడంలో తాను ఎదుర్కొన్న అసంఖ్యాకమైన అవరోధాలు, ఆందోళనలు, కోర్టు కేసులు, ప్రాజెక్టుకు వ్యతిరేకంగా స్వార్థ ప్రయోజనాలతో గోబెల్స్ ప్రచారం, వివిధ ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం వంటి వాటిని వివరించారు. తన దిష్టిబొమ్మను వివిధ మత సంస్థలు, ప్రాజెక్ట్ ప్రత్యర్థులు చాలాసార్లు దహనం చేశారని గుర్తుచేశారు. అయితే తన లక్ష్యాల నుంచి ఎన్నడూ వెనక్కి తగ్గలేదని, అకుంఠిత దీక్షతో అసాధ్యమున్న ప్రాజెక్టును సుసాధ్యం చేయగలిగామని వివరించారు. యువ సివిల్ సర్వీస్ ఔత్సాహికులు కృషి, చిత్తశుద్ధి, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సివిల్ సర్వీస్ అనేది దేశానికి సేవ చేసే అరుదైన అవకాశం అని తెలిపారు. ఇతర అవార్డు గ్రహీతల్లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ, సివిల్ సర్వీసెస్‌లోకి ప్రవేశించిన అకాడమీ పూర్వ విద్యార్థులు ఉన్నారు.

ఆర్టిజన్ల సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు

- ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



తెలంగాణలో ఈ నెల 25 నుంచి సమ్మె చేయాలని నిర్ణయించిన ఆర్టిజన్లకు బీఎస్పీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948 కాలం నాటి చట్టాల ప్రకారం ఉద్యోగులకు ఎలా జీతాలిస్తారని ప్రశ్నించారు. 23 వేల మంది కార్మికులు రాత్రింభవళ్లు పని చేస్తేనే విద్యుత్ సంస్థలు నడుస్తున్నాయని గుర్తు చేశారు. తక్షణమే వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అడిగితే, వారినే బర్తరఫ్ చేస్తామని బెదిరించడమేంటని మండిపడ్డారు. వారు చేపట్టబోయే సమ్మెకు బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు.

మాయవతికి ధన్యవాదాలు

తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కలెక్టర్‌గా పనిచేసిన క్రిష్ణయ్య అనే ఐఏఎస్ ఆఫీసర్‌ను 1994లో ఆనంద్ మోహన్ అనే వ్యక్తి హత్య చేయగా అప్పటి ప్రభుత్వం అతన్ని జైలుకు పంపింది. అయితే ప్రస్తుత నితీష్ కుమార్ ప్రభుత్వం ఆ దోషిని జైలు నుంచి విడుదల చేయడాన్ని బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి ఖండించారు. అణగారిన దళిత వర్గాలకు చెందిన అధికారిని హత్య చేసిన దోషి వైపు ప్రభుత్వం నిలబడడాన్ని విమర్శించారు. నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని దళిత వ్యతిరేక ప్రభుత్వంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాయవతికి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఆనంద్ మోహన్ అనే నేరస్తున్ని జీవితకాలం జైలులోనే ఉంచాలని డిమాండ్ చేశారు.

ప్రశ్నించే గొంతులను ఆపలేరు

సీనియర్ జర్నలిస్టు, విమర్శకులు తెలకపల్లి రవి.. 'శ్రీశ్రీ జయభేరి' పుస్తక ఆవిష్కరణ సభలో వక్తలు



నవతెలంగాణ-మియాపూర్

ప్రశ్నించే గొంతులపై ఎన్ని నిర్బంధాలు పెట్టినా వారిని ఆపలేరని ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం గ్రంథాలయం ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, విమర్శకులు తెలకపల్లి రవి రచించిన 'శ్రీశ్రీ జయభేరి' పుస్తకావిష్కరణ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా ప్రముఖ కవి, విమర్శకులు నిఖిలేశ్వర్ 'శ్రీశ్రీ జయభేరి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీశ్రీ రచనలను కొనియాడుతూ పుస్తకం ఆవశ్యకతను చెప్పారు. శ్రీశ్రీ చెప్పిన పదాలను కోడ్ చేస్తూ పుస్తకంలోని ముఖ్య అంశాలను వివరించారు. తెలకపల్లి రవి రచనా శైలి గురించి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పుస్తకం తీసుకురావడం మంచి పరిణామమని అన్నారు. అనంతరం గోరంటి వెంకన్న మాట్లాడుతూ.. ఎంతమంది మేధావులను జైల్లో పెట్టినప్పటికీ ప్రశ్నను ఎవరూ చంపలేరని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలన్నిటిని కేవలం నిర్బంధం ద్వారా ఆపాలని చూస్తోందని, ఇలాంటి వాటిని తట్టుకొని ఈ సమాజం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులకు బోధించకుండా ఎంతో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని మళ్లీ మధ్యయుగాల ప్రాచీన కాలానికి తీసుకెళ్లే ఆలోచనతో పరిపాలన చేస్తుందని ఆరోపించారు. ఎప్పటికీ ప్రగతిశీల భావాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతూనే ఉంటుందని, ఆ పోరాటంలో ప్రగతిశీల శక్తులే విజయం సాధిస్తాయని స్పష్టం చేశారు. కమ్యూనిజం గొప్పతనాన్ని పాట రూపంలో చక్కగా వివరించారు.

పుస్తక రచయిత తెలకపల్లి రవి మాట్లాడుతూ.. శ్రీశ్రీని ఇప్పటికీ ప్రజలు గుర్తు పెట్టుకోవడానికి అతని రచనలే కారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని తప్పుపట్టారు. కేంద్ర ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలను ప్రశ్నించారు. అంతకుముందు తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి, సభ అధ్యక్షులు కె.ఆనందాచారి మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా జనకవనం కార్యక్రమం నిర్వహించారు. పలువురు కవులు తమ కవితలను చదివి వినిపించారు.

కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు ఆర్. సాంబశివరావు, కార్యక్రమం నిర్వహణ బాధ్యులు కుర్ర అనిల్, లైబ్రరీ ఇన్‌చార్జి, సాంస్కృ బాధ్యులు ఎస్.శ్రీనివాస్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి నిర్వాహకులు విజయ్‌కుమార్, పి. రవి, జనకవనం నిర్వాహకులు తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహనకృష్ణ, సలీమ, అనిల్, పలువురు కవులు, తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నివారించదగ్గ అంధత్వరహిత తెలంగాణ లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. 2018లో నిర్వహించిన మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా, కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షల నిర్వహించి, 50 లక్షల కండ్లద్దాలను పంపిణీ చేశామనీ, ఈ సారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందని చెప్పారు. 59 రోజుల పనిదినాల్లో కోటి 1.17 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి మంత్రి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివారం కంటి వెలుగు, సీపీఆర్ తదితర అంశాలపై వైద్యాధికారులతో మంత్రి హరీశ్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఇంత పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించడం ప్రపంచంలోనే మరెక్కడా జరిగి ఉండదనీ, ఇదొక గొప్ప కార్యక్రమం అని తెలిపారు.ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు? ఎంత మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు? అనే అంశాలు ప్రతి రోజు సీఎం కేసీఆర్ తెలుసుకుంటున్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ఇక్కడి కంటి వెలుగు కార్యక్రమం అద్భుతమంటూ, వారి రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపుల్లో ఉంటూ పరీక్షలు చేయాలన్నారు.

స్క్రీనింగ్ పూర్తి చేసిన తర్వాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్కిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూడాలని మంత్రి ఆదేశించారు. క్యాంపుల నిర్వహణను ప్రణాళికతో నిర్వహించాలనీ, సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించిన నిధులను ఇప్పటికే ఆయా జిల్లాలకు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. క్యాంపుల వద్ద వైద్య సిబ్బందికి, పరీక్షల కోసం వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేయాలనీ, ఎండాకాలం కాబట్టి నీడ ఉండేలా ఏర్పాటు, కుర్చీలు, మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వీటన్నింటిని డీఎంహెచ్‌వోలు చూసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలోనూ కార్యక్రమం అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని సూచించారు.

80 శాతం వార్డుల్లో కంటి పరీక్షలు పూర్తి...

అనుకున్న లక్ష్యంలో 66 శాతం గ్రామ పంచాయతీల్లో అంటే, 8,351 గ్రామ పంచాయతీల్లో క్యాంపుల నిర్వహణ పూర్తయిందని తెలిపారు. "59 పనిదినాల్లో మొత్తంగా కోటి 17 లక్షల 75 వేల, 604 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం పూర్తయింది. అనుకున్న లక్ష్యంలో 74.22 శాతానికి ఇది సమానం. ఇందులో 55,29,373 మంది పురుషులు, 62,34,558 మంది స్త్రీలు ఉండగా, 4,896 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఇప్పటి వరకు 15.86 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా, 11.47 లక్షల 4 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించడం జరిగింది. 85.50 లక్షల మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని మనం చేసిన పరీక్షల ద్వారా తేలింది. ప్రిస్కిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేయడంలో హన్మకొండ, వికారాబాద్ జిల్లాలు ముందున్నాయి..... "అని మంత్రి తెలిపారు. ఆ జిల్లాల డీఎంహెచ్ వోలు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

41 రోజుల్లో అన్ని జిల్లాలు లక్ష్యం పూర్తి చేయాలి..

మరో 41 రోజుల పనిదినాలు మాత్రమే మిగిలాయనీ, మరింత వేగంగా పని చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. అవసరమైన ప్రతి ఒక్కరికి కంటి వెలుగు సేవలు చేరువయ్యేలా చూడాలన్నారు. ఆయా జిల్లాల్లో పూర్తి చేసేలా డీఎంహెచ్‌వోలు ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలని ఆదేశించారు. కోర్టులు, జైళ్లు, పోలీసు, ప్రెస్, ఆర్టీసీ వారి కోసం నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపుల్లో ఇప్పటి వరకు 26,380 మందికి స్క్రీనింగ్ నిర్వహించగా, అవసరమైన 9,695 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేశారు. 7,136 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించినట్లు చెప్పారు. స్పెషల్ క్యాంపుల సంఖ్య మరింతగా పెంచాలని ఆదేశించారు.

సీపీఆర్ ట్రైనింగ్ వేగవంతం చేయాలి..

సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయిన వారిని కాపాడేందుకు ప్రారంభించిన సీపీఆర్ శిక్షణను మరింత వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలతో నిత్యం సంబంధం ఉండే ఆరోగ్య సిబ్బంది, పోలీసు, మున్సిపల్, పంచాయతీ ఇతర సిబ్బందికి ఇప్పటి వరకు 73,370 మందికి సీపీఆర్ శిక్షణ ఇచ్చామనీ, మిగతా వారికి కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. శిక్షణ పూర్తి కాని జిల్లాల్లో జిల్లా కలెక్టర్ల సహకారంతో సత్వరం పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రాల్లో మాల్ ఓనర్స్, మార్కెట్ కాంప్లెక్స్ అసోసియేషన్స్, ట్రేడ్ అసోసియేషన్స్‌లకు, కాలేజీ విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళల సమగ్ర ఆరోగ్యం కోసం డీఎంహెచ్ వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రతి మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఈ డాక్టర్ కె.రమేష్ రెడ్డి, డీహెచ్ డాక్టర్ జి.శ్రీనివాస రావు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొనుగోలు కేంద్రాల్లోనూ తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. రోజుల తరబడి రైతులు తమ పంటను కుప్పలుగా పోసుకుని ఎప్పుడు కాంటా వేసి కొనుగోలు చేస్తారని ఎదురు చూస్తున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాగం హేమంతరావు, పశ్యపద్మ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షం వచ్చినప్పుడు పంటను రక్షించుకునేందుకు వీలు లేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతులే టార్పాలిన్లు తెచ్చుకోవాలంటూ అధికారులు షరతులు పెడుతున్నారని విమర్శించారు. తేమ శాతం, బెరుకులు మట్టి పెల్లలు ఇతరత్రా కారణాలు చూపెడుతూ తూకం వేయడాన్ని ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలను సంబంధిత ప్రభుత్వ అధికారులు తనిఖీలు చేయడం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నష్టాన్ని సర్వే చేసి పరిహారం ఇవ్వాలని కోరారు.

కొన్ని ముద్రలేసి వెళ్లిపో

నీవిక్కడ ఉన్నది వాస్తవిక
అవాస్తవ నిశ్చిల అనిశ్చిత స్థితి
ఎంతకాలం ఈ స్థితిలో....
గొంగళి పురుగుకి
సీతాకోక చిలుకగా మారేందుకు
కొంత కాలం ఉంది
నువ్వు నిజంగా మనిషిగా
పరిపూర్ణ మనిషిగా మారేందుకు
నీ ఈ జన్మ సరిపోదు.. మరో జన్మ లేదు
నువ్వనుకుంటావ్ ....
ఇదో పెద్ద ట్రాష్.... అని
ముసలోల్లు మాట్లాడుతుంటారు అని.. నేనూ అలానే
కానీ వాస్తవం... నువ్విక్కడకు రెంట్ కొచ్చావని
అద్దె కట్టేసి అర్థాంతరంగా....వెళ్లిపోవాల్సిందే

కానీ నాదో చిన్న రిక్వెస్ట్
నువ్వు ఓపికున్నంతవరకు
పరులకు సాయం చేయమని
నీకు ఓ సాయం సంధ్యలోనో
ఓ ప్రభాత ఉదయంలోనో
అనిపించక మానదు
ఎందుకంటే... నువ్వు
ఇప్పుడున్నావ్ ... రేపుండవేమో
నాన్నా లే నాన్నా అని ఎక్కడినుండో
పిలుస్తున్నట్లు నీకన్పిస్తుంది
కానీ నువ్వు లేవలేకపోవచ్చు
ఇవ్వాల్లున్న నువ్వు రేపు ఓ జ్ఞాపకమే
అన్నీ నీకు తెలుసు
నీ అంతరాత్మ చెబుతుంది
యూ ప్లీజ్ లిజన్ యువర్ ఇన్నర్ వాయిస్
నువ్వెల్లకతప్పదు.. ఇది నిశ్చితం..
ఇంకెందుకు... సిగ్గులేని ఆరాటం



వాస్తవంలో జీవించు..
జయలలిత వెయ్యి కోట్ల మహారాణి
పరుండింది ఆరడుగుల శయ్య
బహుభాషా కోవిదుడు
పీవీ ఇపుడేడి
ఆంధ్రుల ఆరాధ్యదైవం
ఎన్టీఆర్ ఎక్కడికెళ్లి పోయెనో కదా

రాగాలతో ఆడుకున్న మన బాలు
కానరాని లోకాలకు వెడలిపోయెను చూడు
నీ కన్న తండ్రి వెళ్ళిపోయింది ఎక్కడికి
ప్రేమ పంచిన తల్లడిల్లిన అమ్మ
కరిగిపోయిన మంచు స్వప్నమే కాదా ఇప్పుడు
కాలనది కఠినంగా గమిస్తుంది
తనతో అన్నిటినీ తరలిస్తుంది
జ్ఞాపకాల మధురాలను
విషాద నిషాదాలను వదిలేసి వెళ్తుంది
నువ్వు మాత్రం ఈ భూమండలమంతా
నాదే అనుకుంటూ బతికేద్దాం అనుకుంటావ్
కానీ ఓ రాత్రి... నెప్పితో విలవిల్లాడతావ్
నీ పక్కనెవరూ వుండరు
అప్పుడు... అనిపిస్తుంది
ఎవరన్నా ఉంటే బాగుండని
కానీ... మెల్లగా... నీకు తెలుస్తుంది
నువ్వు వెళ్ళిపోతున్నది

నీవిక ఎప్పటికీ... ఇంకెప్పటికీ
ఇక్కడికి రావని... నీకు తెలుస్తుంది
నువ్ ప్రేమించినోళ్ళు.. నువ్వంటే పడిచచ్చేటోల్లు
ఎవ్వరూ రారు నీతో.. వాళ్ళకి ఇంకొంత టైముంది
కానీ ఇది వాస్తవం.. ఇది నిజం
ఇప్పుడు చెప్పు.. ఇపుడేం చేద్దామో
ఈ కొన్నాళ్ళ కాలానికి
ఇన్ని కోపతాపాలు, ఆస్తులు, అంతస్తులు,ఇగోలు...
ఇక చాల్లే గానీ...
కొన్ని ప్రేమలు... కొన్ని ప్రియమైన మాటలు..
కొన్ని మనమంటూ ఉన్న క్షణాలు
మనం మనంగా ఇచ్చే జ్ఞాపకాలు..
ఇక చాలు భాయ్...
బతికేస్తావ్.... యుగాల తరబడి
అందుకే... కొన్ని ముద్రలేసీ వెళ్లిపో.. అంతే

- సవ్యసాచి

'బాపు' మెచ్చిన 'బాలి'



నేను 'ఆంధ్రజ్యోతి'లో చేరిన కొత్తల్లో వీక్లీ సెక్షన్‌కి పురాణం సుబ్రహ్మణ్యం ఎడిటర్... ఆయన ద్వారానే జ్యోతిలో చేరాను. బాలి వీక్లీ సెక్షన్‌లో ఆర్టిస్టు... జ్యోతిలో ఆ రోజుల్లో డైలీ, ఆంధ్రజ్యోతి వార పత్రిక, జ్యోతి చిత్ర, వనితా జ్యోతి, బాల జ్యోతి వున్నాయి. నేను జ్యోతి చిత్ర సినీ వారపత్రికలో ఆర్టిస్ట్‌గా చేరాను. మాకు తుర్లపాటి కుటుంబరావు ఎడిటర్...

- భాస్కర్ కె.ఎన్, 9396810060

స్మరణ

"బాలి గారూ! నాకు మేరేజ్ కుదిరింది సార్!" అని అన్నాను. అంతే!

"అలాగా!! కంగ్రాట్స్! ఎప్పుడు పెళ్ళి" అన్నారు అభిమానంగా.

"ఇంకా టైం వుంది సార్. ఆగస్టులో" అన్నాను.

బాలి వారపత్రికలో కథలకు బొమ్మలు, సీరియల్స్‌కు బొమ్మలు వేస్తూ చాలా బిజీగా వుండేవారు...

నేను బాలితో నా వివాహం నిశ్చయం అయ్యిందని చెప్పగానే ఆయన ఏ మూడ్‌లో వున్నారో తెలియదు కానీ, వెంటనే 'నేను మంచి బొమ్మ వేసిస్తాను' అన్నారు.. నాకు చాలా ఆనందం అయ్యింది... అప్పటికే బాలికి మంచి పేరు వుంది... బాపు తర్వాత బాలినే అనేవారు అందరూ... బాలి ఇల్లు ఆంధ్రజ్యోతి ఆఫీసుకు దగ్గరలోనే పశువుల హాస్పిటల్ సందులో ఉండేది. ఆఫీసు టైం అయిపోగానే ఇంటి దగ్గర కూడా వర్క్ చేసుకుంటూ వుండేవారు... అప్పట్లో విజయవాడ అంటేనే నవలలు, పుస్తకాలు, పిల్లల బొమ్మల పుస్తకాలు ప్రింట్ అయ్యేవి. పబ్లిషర్స్ అందరూ విజయవారే.. అందరికి బాలి ముఖచిత్రాలు వేసి ఇచ్చేవారు. ఆయన అంత బిజీగా వుంటూనే నా పెళ్ళి కార్డుకి బొమ్మ నేను అడగకుండానే ఇచ్చారు.. అంటే ఆయన మనస్సు ఎంత నిర్మలమైందో.. తోటి కళాకారుల్ని ఎంత ప్రేమగా చూస్తారో అర్థం అవుతుంది...


ఆ బొమ్మ నేను నా పెళ్ళి పత్రిక వేసిన తర్వాత చాలా మంది నా దగ్గర నుంచి ఆ బొమ్మని అడిగి వాళ్ళ పెళ్ళి పత్రికల మీద ప్రింట్ చేయించుకున్నారు.. అప్పట్లో ఆ బొమ్మ అంత ఫేమస్ అయ్యింది..

ఆ బొమ్మే ఇప్పుడు మీ కోసం ఇక్కడ వేస్తున్నాను... అదే నా పెళ్ళి కార్డు కూడా...

బాలి స్వస్థలం విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి.. తల్లిదండ్రులు అన్నపూర్ణమ్మ లక్ష్మణరావు. తండ్రి బ్రిటిష్ పాలనలో ఆర్మీలో సుబేదార్‌గా ఉద్యోగం చేసేవారు. బాలి తండ్రీ చిత్రకారుడే అన్న విషయం ఇంట్లో వాళ్ళకు తెలియదు. ఆయన చనిపోయిన తర్వాత ఆయనకు సంబంధించిన వస్తువులు పెద్ద బాక్స్‌లో పంపితే- అపుడు వాళ్ళకు తెల్సింది.. ఆర్ట్‌కు సంబంధించిన రంగులు, బ్రష్‌లు, వేసిన చిత్రాలు వున్నాయి. అప్పుడే బాలి కూడా అదే దారిలో చిత్రీకరణ పట్ల మొగ్గ చూపారు.

బాలి చదువుతో పాటు చిత్రకళను అభ్యాసం చేస్తూనే వున్నారు. ఆంధ్రజ్యోతి పిల్లల నవల రాసి, దానికి బొమ్మలు కూడా ఆయనే వేసారు. వైజాగ్ ఈనాడు పత్రిక ప్రారంభించినపుడు కార్టూనిస్ట్‌గా పని చేశారు. తర్వాత ఆంధ్రజ్యోతిలో స్టాఫ్ ఆర్టిస్ట్‌గా జాయిన్ అయ్యారు.

బాలి అసలు పేరు మేడిశెట్టి శంకర్రావు. పురాణం సుబ్రహ్మణ్యం 'బాలి' అని నామకరణం చేశారు. అది బాలికి కూడా నచ్చడంతో అలానే కంటిన్యూ చేశారు. ఆ పేరుతోనే ప్రసిద్ధి పొందారు. బాలి తన ఆత్మకథను 'చిత్రమైన జీవితం' పేరుతో రాసుకున్నారు. 'బాలి కార్టూన్స్' పుస్తకం హైదరాబాద్‌లో జరిగిన తెలుగు మహాసభల్లో బాపు చేత ఆవిష్కరింపజేశారు. అప్పుడే బాపు గారు బాలిని నేను మీ బొమ్మల అభిమానిని... "కాళిదాస శృంగార తిలకం" పుస్తకానికి మీరేసిన బొమ్మలు అద్భుతం అన్నారు.



బొమ్మ నేను నా పెళ్ళి పత్రిక వేసిన తర్వాత చాలా మంది నా దగ్గర నుంచి ఆ బొమ్మని అడిగి వాళ్ళ పెళ్ళి పత్రికల మీద ప్రింట్ చేయించుకున్నారు.. అప్పట్లో ఆ బొమ్మ అంత ఫేమస్ అయ్యింది..

గుంటూరు కళా పీఠం వారు 'చిత్ర కళా సామ్రాట్' అని బిరుదిచ్చి సత్కరించారు. అలానే ఆంధ్రప్రదేశ్ (అప్పటి) ప్రభుత్వం 'హంస' పురస్కారాన్ని అందించింది.



బాలి ధర్మపత్ని ధనలక్ష్మి 2010లో పరమపదించారు. బాలి కొంత కాలం హైదరాబాద్‌లో వుండి పత్రికలకు బొమ్మలు వేశారు. బాలికి అబ్బాయి, అమ్మాయి. ఇద్దరు అమెరికాలోనే సెటిల్ అయ్యారు. అబ్బాయి గోకుల్ వివాహం బేగంపేటలోని గ్రీన్‌పార్క్ హోటల్లో జరిగింది. దానికి మిత్రులందరూ హాజరయ్యారు. ఈ మధ్యనే అమెరికాలో మంచు తుఫానుకు కొట్టుకుపోతున్న వారిని రక్షించబోయి తను మరణించాడు. ఆ సంఘటన బాలిని చాలా క్రుంగదీసిందనే చెప్పాలి. అమ్మాయి వైశాలి ఈ మధ్యనే బాలిని చూసి వెళ్ళారు. కొంతకాలంగా అనారోగ్యంగా వుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెల్సి అమెరికా నుంచి వచ్చి వెళ్ళారు.

బాలి హైదరాబాద్‌లో వున్న రోజుల్లో కొంతకాలం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 దగ్గరలో వున్న ప్రేమ్‌నగర్ కాలనీలో వున్నారు. అప్పటికే భార్య చనిపోయిందని చెప్పారు. ఆ దగ్గరలోనే 'ఆంధ్రప్రభ' ఆఫీసు వుండేది. ఆ టైంలో నేను 'ఆంధ్రప్రభ'లో ఆర్టిస్టుగా పని చేస్తున్నాను. అందుకని నేను వీలైనప్పుడల్లా ఆయన్ని కల్సి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకొనే వాడిని. తర్వాత కొంతకాలానికి సీతాఫల్ మండి (సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర) లో ఇల్లు తీసుకొని వుండేవారు. ఆ టైం లో కూడా కల్సి యోగక్షేమాలు అడిగి తెల్సుకొనేవాడిని. బాలి కంప్యూటర్ నాలెడ్జి లేకపోవడం వల్ల నన్ను ఫొటో షాపులో కలరింగ్ నేర్పమని అడిగితే కలరింగ్ చెయ్యడం... ముందు మనం గీసిన డ్రాయింగ్‌ను స్కాన్ చేసుకొని ఫొటో షాప్‌లోకి తీసుకోవడం, టూల్స్‌తో ఎలా వర్క్ చేయాలో చూపించాను. కొంతకాలం ఆయన అలానే వర్క్ చేశారు కూడా.

ఆయన ఇంట్లో బాలి చిత్రించిన బొమ్మ గుమ్మంలో వేలాడుతూ వుంది.. అద్దం వేసి ఫ్రేము కట్టి మరీ పకడ్బందీగా వుంది ఆ బొమ్మ. బహుశా ఆ బొమ్మ తను ప్రత్యేకంగా తన కోసం వేసుకున్నారేమో అనుకుని ఓ ఫొటో తీశాను.

ఓ రోజు బాలికి నేను ఫోను చేస్తే నేను వైజాగ్ వచ్చేశాను, ఇక్కడ నుంచే అందరికి బొమ్మలు మెయిల్ ద్వారా పంపిస్తున్నాను అని చెప్పారు.

ఓ సారి వైజాగ్‌లో పని వుండి బాలికి ఫోన్ చేశాను. ఎంవీపీ కాలనీలో స్వంత ఇంట్లో వున్నారు. వెళ్ళి కల్సి ఓ రెండు మూడు గంటలు సరదాగా పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ గడిపాము. చాలా రోజుల తర్వాత ఆయన దగ్గరకు వెళ్ళడం వల్లనేమో ఈ రోజు వుండి పొమ్మన్నారు. కాని ఈ సారి వచ్చినప్పుడు తప్పక వుంటానని చెప్పి శెలవు తీసుకుని వచ్చేశాను.

అప్పుడే ఆయన ఇంట్లో బాలి చిత్రించిన బొమ్మ గుమ్మంలో వేలాడుతూ వుంది.. అద్దం వేసి ఫ్రేము కట్టి మరీ పకడ్బందీగా వుంది ఆ బొమ్మ. బహుశా ఆ బొమ్మ తను ప్రత్యేకంగా తన కోసం వేసుకున్నారేమో అనుకుని ఓ ఫొటో తీశాను.

ఆయన వేసిన చిత్రం ఇక్కడ మీ కోసం ప్రచురిస్తున్నాం. నేను ఆయన దిగిన ఫొటో కూడా మీ కోసం..

ఇలా రాసుకుంటూ పోతే చాలా సంగతులే వున్నాయి. బాలి భౌతికంగా మనతో లేకపోయినా ఆయనతో గడిపిన సంగతులు, ఆయన గీసిన చిత్రాలు, రచనలు మనతోనే వున్నాయి. వుంటాయి. ఆయన బొమ్మల్లో మనతోనే వుంటాడు. బొమ్మల్లో చిరంజీవి, రాతల్లో చిరంజీవి. జ్ఞాపకాల్లో చిరంజీవి.. బాలీ నాకిచ్చిన బహుమతి దగ్గర కొన్ని దు:ఖాశ్రువులు.



వెతుకులాట ....

వెతుకుతున్నా ....
చీల్చివేయబడ్డ మది దేహానికి
ఎక్కడైనా కాసింత మనఃశాంతినిచ్చే
ఔషదం దొరుకతుందేమోనని !

అన్వేషిస్తున్నా ....
ఎడారిలో విసిరివేయబడ్డ
హృదయ గొంతుకకి
కాసింత ఊరటనిచ్చే
ఊట కనిపిస్తుందేమోనని !

వెంపర్లాడుతున్నా ....
అమావాస్య నిశీధిలోకి తరిమివేయబడ్డ
ఒంటరిని కాసింత వెన్నెల పోగులు
అక్కున చేర్చుకుంటాయేమోని !

ప్రాకులాడుతున్నా ....
రోదించి రోదించి కాలవలై పారుతున్న
కన్నీటికి ఆనకట్ట వేసే రెప్పలు కనిపిస్తాయేమోనని !

ఆశపడుతున్నా ....
అర్థాంతంగా దగాపడ్డ మనసుకి కనిపించని
ఏ అదృశ్య అదృష్టమైనా
కాసిన్ని ఓదార్పు వరాల పలుకులు తెస్తాయేమోనని !
వేచిచూస్తూనే ఉన్నా ....
కనిపించని కంటికి ఏ కాంతిపుంజమైనా
వెలుగుల రేఖలు నింపి దారి చూపుతుందని !

ఆరాటపడుతూనే ఉన్నా ....
ముక్కలవుతున్న ఆశల మాలికల్ని
ఏ దారపుతీగైనా ముడివేసుకుని బంధమై నిలుస్తుందేమోనని !

మరీ మరీ వేడుకుంటునే ఉన్నా ....
భయంకర కీకారణ్యాన్ని మించిన మానవారణ్యంలో
దిక్కుమొక్కూ కానక
భీతిల్లుతున్న హృదయానికి
ఏ అపార శక్తైనా దయార్ద్ర మనసుతో ఆదుకుని
కాసింత మమతపంచి నెలవిస్తుందని !

ప్రార్థిస్తున్నా ....
వెతల ఊబిలో తోసివేయబడ్డ కర్మజీవి బ్రతుకును
కాపాడమని చివరి ప్రయత్నంగా
ఎప్పుడూ కానరాని మనిషి సృష్టించుకున్న
దైవ రూపాన్ని !

దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నారుగా
వెనకటికి ఎవరో ? అందుకని !!

- నాగముని. యం.
9490856185

జ్ఞానసాధనాలయం!

ఆ అనంత వినీలాకాశంలో
అన్నీ తళుకు తారలే!
విహంగ వీక్షణం చేసి మురిసి ఆనందించే
మనసులు కావాలి కానీ!

ఆ అపార జలరాశిలో
అన్నీ పగడపు దీవులే!
సాగర గర్భాన్ని శోధించి సాధించే
గజ ఈతగాళ్లు కావాలి కానీ!

ఆ సారవంత క్షేత్ర పొరలనిండా
అన్నీ గట్టివిత్తనాలే!
సాగుచేసి కలుపుతీసి ఫలసాయం పొందే
కృషీవలురుకావాలి కానీ!

ఆ పరిమళ పుష్పవనం నిండా అన్నీ
సుగంధ భరిత సుమాలే!
ఆఘ్రాణించి అనుభూతి పొంది పరవశించే
రసికులు కావాలి కానీ!

ఆ తియ్య మామిడి తోటనిండా
అన్నీ మధుర ఫలభరిత వృక్షాలే!
చూషించి లేహ్యించి భుజించి భక్షించి
జీర్ణించుకునే జీవనోపాసకులు కావాలి కానీ!

ఆ నిశ్శబ్ద రణరంగస్థల దొంతరలనిండా
అన్నీ అస్త్రశస్త్రాభ్యసన్న నసాధనాలే!
తాపసులై తర్ఫీదుపొంది!
ఘనవిజయాలను
సొంతం చేసుకుని తరించి
విలువల జీవనం గడపాలిమరి!!

- కరిపె రాజ్ కుమార్,
8125144729

అవసరం

ఒక నాటికి బడికీ నీకూ
బంధం తెగిపోతుంది
గింజుకున్నా నిన్నురానివ్వరు
ఒక ఒడుపైన సమయంలో
నిన్ను యవ్వనం త్యజిస్తుంది
సకాలంలో ఎవ్వరినీ మోహించని సంగతి
దానికి పట్టదు
అంతలోనే ఉద్యోగం
వయసు మిషగా నిన్ను ఒద్దంటుంది

ఆశ్చర్యం లేదు
ఒక వయసొచ్చాక
ఇంటివాళ్ళెవ్వరికీ
నువ్వవసరం లేదు
నీ మనసుకు
పాతబడ్డ నువ్వవసరంలేనప్పుడు
నీ శ్వాస నిస్సంకోచంగా
జారుకుంటుంది

- ఏనుగు నరసింహారెడ్డి
8878869183

ఎవరో?

మనసెంత మౌనంగున్నా
వయసు పరుగునాపేదెవరు

మనిషెంత గంభీరంగున్నా
తీరని ఆశలనాపేదెవరు

మార్గమేదో కనబడుతున్నా
కమ్మిన నిశిని వెలుగై తరిమేదెవరు

అక్కడక్కడ అడ్డంకులెదురై
తరుముతుంటే
స్ఫూర్తినందిస్తూ ఆలంబనగా
నిలిచేదెవరో

జీవన సమరంలో
స్వేదమెంతచిందించిన
విజయబావుటా శిఖరంపై
రెపరెపలాడించేదెవరో

- సి. శేఖర్ (సియస్సార్)
9010480557

సాహితీ వార్తలు

25న 'వజ్రోత్సవ కవిత' ఆవిష్కరణ

హుస్నాబాద్ పాఠశాల 75 ఏళ్ళు నిండిన సందర్భంగా ఏప్రిల్ 23 నుండి మే 1 వరకు వజ్రోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అన్నవరం దేవేందర్ సంపాదకత్వంలో వెలువడిన 'వజ్రోత్సవ కవిత'ను ఈ నెల 25న మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా వచ్చి ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్, వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మణ్, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ జివి శ్యాంప్రసాద్ లాల్, ప్రముఖ న్యాయవాది కవి గులాబీల మల్లారెడ్డి పాల్గొంటారు. వివరాలకు 9440981718 నంబరు నందు సంప్రదించవచ్చు.

30న శ్రామిక కవి సమ్మేళనం


తెలంగాణ సాహితి, అరసం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30న సాయంత్రం 6 గం॥లకు హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'శ్రామిక కవి సమ్మేళనం' నిర్వహించనున్నారు. వివరాలకు 8897765417 నంబరు నందు సంప్రదించవచ్చు.

"పద్యానికి పట్టాభిషేకం" పఠన పోటీలు

శ్రీ వాగ్దేవి కళాపీఠం ఆధ్వర్యంలో తేజోమయం - తెలుగు పద్యం శీర్షికన తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పద్యపోటీలకు లభించిన అపూర్వ స్పందన నేపథ్యంలో "పద్యానికి పట్టాభిషేకం" అని మరొక సారి పద్య పఠనపు పోటీలను నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు 9391356105 నంబరు నందు సంప్రదించవచ్చు.

కథలంటే
కేవలం నీతులు ఉపదేశాలు కాదు. అనుభవ సారాలు, ఎరుకకు ఉదాహరణలు. మారుతున్న కాలంలో ఎదుగుతున్న తరం కోసం రాసిన పెద్ద పిల్లల కథలు "మారుతున్న వేళ". ఈనాడు తెలుగులో బాల సాహిత్యం చాలా వస్తుంది. అయితే కౌమార దశలోకి అప్పుడే ప్రవేశించిన "అడల్ట్స్" కోసం తక్కువగానే పుస్తకాలు వచ్చాయి. ఇప్పుడు పెద్ద పిల్లల కోసం డాక్టర్ బి.ఆర్ శర్మ "మారుతున్న వేళ" కథల సంపుటిని తెచ్చారు. తప్పనిసరిగా పిల్లలు మాత్రమే కాకుండా పెద్దలు చదవాల్సిన పుస్తకమే.

పెద్ద పిల్లల కోసం 'మారుతున్న వేళ'




- యాడవరం చంద్రకాంత్‌గౌడ్,
9441762105

డాక్టర్ వి. ఆర్ శర్మ కవి, రచయిత, పరిశోధకుడు, బాలవికాస ఉద్యమకారులు. అంతేకాకుండా బాల సాహిత్య కార్యశాలల్లో వెన్నుదన్నుగా నిలిచిన వారిలో ఒకరు. నిరంతరం పిల్లల కోసం ఆలోచించే వి.ఆర్.శర్మ ఉపాధ్యాయుడుగా, సంఘ నాయకుడిగా మూడున్నర దశాబ్దాలుగా పిల్లల కోసమే రాస్తున్నారు. అంతే కాకుండా దశాబ్ద కాలంగా తెలుగు నాట వివిధ సంస్థలు, వ్యక్తులు నిర్వహిస్తున్న పలు బాలవికాస కార్యక్రమాలు, సృజనాత్మక రచన కార్యాశాలలో ముందుండి నడిపిస్తున్న సాహిత్య సేవకుడు శర్మ. అతని కలం నుంచి జాలువారిన కథల సంపుటి మారుతున్న వేళ.


"మానాన్న నాకు యాభై వేలు ఇచ్చాడు" అనే కథలో పిల్లలకు బాధ్యత అనే అంశాన్ని చాలా చక్కగా పరిచయం చేశారు. ఎదుగుతున్న పిల్లల్లో కోరికలు, ఆలోచనలు అందులో మధ్యతరగతి వర్గం అటు ఇటు కాకుండా సతమతమవుతూ పడే తండ్లాట చాలా చక్కగా ఆవిష్కరించారు. ఈ కథ నిజానికి పెద్ద పిల్లలు చదవాల్సిందే. ఈ కథ చదవడం ద్వారా వారిలో తప్పనిసరిగా కుటుంబంపైన బాధ్యత పెరుగుతుందని సందేశాన్ని శర్మ చక్కగా ఆవిష్కరించారు. ఈ కథ చదివిన తర్వాత రచయితను మనస్ఫూర్తిగా అభినందించకుండా ఉండలేం. ఇంకా "బహుమతి" అనే కథ లో రోడ్డు మీద పెన్నులు అమ్ముకునే ఒక పిల్లవాడు ఒక ఉపాధ్యాయుడు కొడుకు పుట్టినరోజు సందర్భంగా బహుమతి ఇస్తాడు. ఇందులో పెద్ద సందేశాన్ని రచయిత అందిచాడు. అదేమిటో తెలుసుకోవాలంటే కథను తప్పనిసరిగా చదవాల్సిందే.

"నీలోఫర్ రాజకుమారి" కథలో ఇంతవరకు ఎవరు చెప్పలేనటువంటి విషయాలను రచయిత చెప్పాడు. హైదరాబాదుకు ఆత్మ లాంటిదే నీలోఫర్. ఇలాంటి కథలు పిల్లల కోసమే కాదు పెద్దవాళ్ళ కోసం రావాల్సిన అవసరం ఉంది. తెలుసుకోదగ్గ విషయాలను రచయిత భావితరానికి అందించడం అభినందనీయం.

"ఆధునిక అంతరంగాలు" కథలో ఈనాటి పెద్ద వాళ్లకు, వారి పిల్లలకు మధ్య దూరం తగ్గించడానికి, దగ్గరి సంబంధాలు పెంచడానికి చేసిన ప్రయత్నమే. ఈనాటి వాస్తవ పరిస్థితులనుద్దేశించి రాసిన కథ. ఈ కథను చదివితే తప్పనిసరిగా వారి మధ్య అంతరాలు తగ్గి, దగ్గరవుతారు అనే నమ్మకం కలుగుతుంది.



ఇంకా కొత్త చదువు, అద్భుత యాత్ర, రూపాంతరాళ వేళ, మేము సైతం, చదువు పోరు చామంతి చెప్పిన కథ మొదలవు కథలన్నీ కూడా చక్కటి సందేశాన్ని అందించాయి. ప్రతి ఇంట, ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి చేతిలో ఉండాల్సిన కథల పుస్తకం "మారుతున్న వేళ" ఇందులోని మొత్తం 13 కథలు అన్ని ఆణిముత్యాలు పెద్దపెద్దలకు ఊరిలో మార్పు రావడానికి ఉపయోగపడే పుస్తకం మీద ఇలాంటి పుస్తకాలు మరెన్నో శర్మ కలం నుంచి జాలువారాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేద్దాం.



దేశ్వాప్తంగా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-నేలకొండపల్లి

ముజ్జుగూడెంలో ఎర్రజెండా యాత్ర తిరిగి ప్రారంభమైందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో జోనల్ స్థాయి పార్టీ జనరల్ బాడీ సమావేశం సిరికొండ ఉమామహేశ్వరి అధ్యక్షతన జరిగింది. తొలుత గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు, రైతులు, కార్మికులు కష్టజీవులు తరపున పోరాడుతూ సమసమాజ స్థాపన కోసం అనునిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగాను, తెలంగాణ రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. అందులో భాగంగా కేంద్రంలోని మతోన్మాద బిజెపి పార్టీని గద్దె దించేందుకు కలిసి వచ్చే పార్టీలతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నవీన్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, దేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, శాఖ కార్యదర్శి దండా సూర్యనారాయణ, ఉండేమోదుగుల జనార్ధన్ రావు, సిరికొండ నాగేశ్వరరావు, దండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆగం చేసిన అకాల వర్షం





నేలకొండపల్లి



ముదిగొండ



ముదిగొండ

- రాళ్ల వర్షంతో జనం పరేషాన్
- తడిసిన ధాన్యం బస్తాలు
- ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల ఉరుకులు, పరుగులు

నవతెలంగాణ-ముదిగొండ

వాతావరణంలో ఆకస్మికంగా మార్పులు చోటుచేసుకుని ఆకాశంలో మబ్బులు పట్టి ఉరుములు, అకాల గాలి దుమారంతో ఐస్ గడ్డల లాంటి రాళ్ల వాన ఆదివారం సాయంత్రం మండలంలోని కురిసి జనాన్ని పరేషాన్ చేసి బీభత్సం సృష్టించింది. అన్నదాతలు ఆందోళనకు గురై పంటలను తడవకుండా పట్టాలకప్పేందుకు కల్లాల్లోకి పరుగులు తీశారు. అప్పటికే ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. మిర్చి, మొక్కజొన్న, ధాన్యం పంటలు కల్లాల్లో ఆరబోసి రాశులుగా ఉంచారు. ముదిగొండ, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, గోకినేపల్లి, చిరుమర్రి, పమ్మి, కమలాపురం తదితర గ్రామాలలో వానరాళ్లతో వర్షం పడి మొక్కజొన్నను నేలవాల్చి, పంటలను తడిపింది. పలు ఇళ్లల్లో ఉన్న సిమెంట్ రేకులు పగిలిపోయాయి. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు చేతికందే దశలో ప్రకృతి కన్నెరకు పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. అన్నదాతలకు అకాల గాలి వర్షాలు ఆశనిపాతంలా వచ్చి దుఃఖాన్ని మిగులుస్తున్నాయి. వేగంగా వీచిన గాలికి మామిడికాయలు రాలిపోయి మామిడి రైతులు పుట్టెడ కష్టాల్లో మునిగిపోయారు. గాలి దుమారానికి ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో ప్రధాన రహదారుకు ఇరువైపులు ఉన్న వృక్షాలు నేలమట్టమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈదురగాలులతో కురిసిన వర్షానికి మొక్కజొన్న నేలవాలి దెబ్బతిన్నది. అకాల గాలివర్షాలకు తడిసి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

తడిసిన ధాన్యం మొక్కజొన్న

నేలకొండపల్లి : ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం కలిగించింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలు తడిసి ముద్దయ్యాయి. ఒక్కసారిగా గాలి దుమారంతో వచ్చిన వడగండ్ల వాన మండలంలో బీభత్సం సృష్టించింది. వర్షం నుండి కల్లాల్లో ఆరబోసిన పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో వడగండ్ల వానతో ఓ ఇంటి పైకప్పు రేకులు పగిలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పంట ఉత్పత్తులు మొత్తం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే అమ్ముకునే సమయంలో అకాల వర్షం తాకిడితో పంట మొత్తం తడిసిపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు.

వడగండ్ల వాన రాళ్లు నెత్తిపై పడి రైతుకు గాయం



ముదిగొండ : కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కంచర్ల రామచంద్రారెడ్డి అనే రైతు పొలం దగ్గరకు వెళ్ళగా ఆదివారం సాయంత్రం అకాలంగా కురిసిన గాలి, వడగండ్ల వానతోపాటు, రాళ్లురైతునెత్తి, చేతిపై పడి గాయాలయ్యాయి. ఇంటికి చేరుకొని ఆరైతు గ్రామంలో ఆర్ఎంపీ దగ్గరికి వెళ్లి ప్రాథమిక చికిత్స చేయించుకున్నారు. అకాలంగా గాలి, వడగండ్ల వానరాళ్లు వర్షం కురిసి, యాసంగి పంటల నష్టంతో పాటు, ఇండ్లల్లో ఉన్న సిమెంట్ రేకులు పగిలి, మనుషుల మీద పడి గాయాలయ్యాయి.



హమాలీల సంక్షేమ బోర్డు, పథకాల అమలు కోసం

చలో హైదరాబాదును జయప్రదం చేయండి

హమాలీ వర్కర్స్ ఫెడరేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ-ఖమ్మం

హమాలీలందరికీ భవన నిర్మాణం కార్మికుల వలే వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇతర డిమాండ్ల సాధన కోసం ఈనెల 29న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని హమాలి వర్కర్స్ ఫెడరేష్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంచి కంటి భవనంలో జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు వయస్సు పైబడిన హమాలీలకు నెలకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలని, అన్ని రకాల హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం, గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వంతో సంబంధం ఉన్న మార్కెట్ యార్డ్, సివిల్ సప్లై, బేవరేజెస్, ఎఫ్‌సిఐ, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లలో పని చేసే వారిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఐ రోల్ ఓ తీర్మానం ప్రకారం 50 కేజీలకు మించి బస్తా ఉండకూడదని, జీసీసీ హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, హమాలీ కార్మికులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో విశ్రాంతి గదులు, టాయిలెట్స్ కట్టించాలని, ఐకెపి హమాలీలకు ప్రభుత్వం మే బిల్లులు చెల్లించి, తాడు, కాటా మామూలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం 29న జరిగే చలో లేబర్ కమిషనర్ ఆఫీస్, హైదరాబాదులో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుషాకుల లింగయ్య, జిల్లా నాయకులు మండల వీరస్వామి, సోమనబోయిన వెంకటేశ్వర్లు, ఈగ మల్లారెడ్డి, మద్ది శ్రీను, మట్టిపల్లి వెంకన్న, కోడి వెంకన్న, ఏ వెంకటేశ్వర్లు, శ్రీశైలం, కృష్ణ, వెంకటనారాయణ, హెచ్ పీరయ్య, మీనాల మల్లికార్జున్, బుజ్జి పాల్గొన్నారు.

గరిక పాడు సొసైటీ ఆధ్వర్యంలో

ధాన్యం కాటాలు ప్రారంభం

రైతుల ఆందోళనతో కదిలిన యంత్రాంగం

నవతెలంగాణ-వైరా



దాచాపురం గ్రామ ధాన్యం రైతుల ఆందోళనతో యంత్రాంగం కదిలింది. గరిక పాడు సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి కాటాలు వేయిస్తున్నారు. నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని, ఎక్కడి ధాన్యం అక్కడే రోడ్లపై ఆరబోసి ఉన్నదని, వర్షాలు వస్తే తీవ్ర నష్టం వస్తుందని చెప్పినా పట్టించుకోకపోవడంతో రైతులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఇప్పటి వరకు జిల్లాలో మిల్లర్స్ ముందుకు రావటం లేదని, మిల్లుల్లో ధాన్యం నిల్వ చేసే అవకాశం లేదనే సాకుతో కొనుగోలుకు పూనుకొలేదు. జిల్లా కలెక్టర్ రంగంలో దిగడంతో జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ముందుకు వచ్చారు. కాగా కలెక్టర్ ఆదేశం మేరకు యాసంగి ధాన్యం కొనుగోలు కు ఎట్టి పరిస్థితుల్లోనూ తరుగుదల ఉండదని తెలుస్తుంది. కాని ధాన్యం తేమ శాతం, తాలు, తరుగు లేకుండా చూసుకోవలసిన బాధ్యత రైతులదేనని గరిక పాడు సొసైటీ సిబ్బంది ధాన్యం నాణ్యత ఉంటేనే కాటాలు వేస్తున్నట్లు చెబుతున్నారు. దాచాపురంలో లిఫ్ట్ ఇరిగేషన్ కింద పంటలు సాగు చేస్తున్నారు. యాసంగి కూడా వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు కంటే సుమారు నెల రోజులు ముందుగా వరి కోతలకు వచ్చినందున కాటాలు వేయాలని రైతులు ఆందోళన చేశారు. స్పందించిన కలెక్టర్ ఆదేశాల మేరకు గరిక పాడు సొసైటీ సిబ్బంది ఆదివారం రంగంలో దిగి ధాన్యం కాటాలు వేయిస్తుంది.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు 'కోట' మృతి

నవతెలంగాణ-బోనకల్

బోనకల్ మండల పరిధిలోనే నారాయణపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు, పార్టీ సభ్యుడు కోట పుల్లయ్య (60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పుల్లయ్య సిపిఎం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర నిర్వహించేవాడు. నారాయణపురం గ్రామంలో జరిగిన అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో పుల్లయ్య కీలకపాత్ర నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో ఎక్కడ ఏది జరిగిన తప్పనిసరిగా ఆ కార్యక్రమంలో పాల్గొనేవారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి ప్రధానంగా దళిత కాలనీలో సిపిఎం అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు. గత ఏడాది కాలం నుంచి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. పరిస్థితి విషమించి నారాయణపురం లోనే మృతి చెందాడు. మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఎం మధిర డివిజన్ ఇన్చార్జి పాలడుగు భాస్కర్, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వర రావు, నారాయణపురం సర్పంచ్ సాదినేని చంద్రకళావతి, ఉప సర్పంచ్ గౌర్రాజు తిరుపతమ్మ, మాజీ సర్పంచ్ కోట జమలమ్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు కూసుపూడి మురళీకృష్ణ, కూచిపూడి మురళీకృష్ణ, కిలారి సురేష్ నాయకులు సాదినేని మల్లికార్జునరావు, పోతినేని నరసింహారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

రేపు మధిరలో బీఆర్ఎస్ ప్రతినిధుల సభ

జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఎర్రుపాలెం : మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంబి సాంబశివ రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఈ నెల 25న మండలంలోని అన్ని గ్రామాల నందు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉదయం 7:00 గంటలకు ముగించుకోవాలని తెలిపారు. 25వ తేదీన మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో ఉదయం 10:00 గంటల నుండి జరిగే మధిర నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. మండలం నుండి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతి నిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మధిర మార్కెట్ చైర్మన్ చావ రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతి నిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, BALNA VENKATA REDDY (Old Name), S/o.Seetharam Reddy, R/o. 2-63, Polampalli Village, Singareni Mandal, Khammam Dist., Telangana. have changed my name as BALINA VENKATA REDDY (New Name) S/o. SEETHARAM REDDY. Here after my name known as BALINA VENKATA REDDY (NEW NAME) S/o.SEETHARAM REDDY.

నేడు సీపీఐ(ఎం) మండల స్థాయి విస్తృత సమావేశం

బోనకల్ : మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సీపీఐ(ఎం) మండల విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ,పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజాప్రతి నిధులు పాల్గొనాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఎం మధిర డివిజన్ ఇన్చార్జి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు హాజరవుతారని ఆయన తెలిపారు.

జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

టీపిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

వైరా : తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీతో విద్యార్థులు, నిరుద్యోగుల, జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని, ఆ పేపర్ లీకేజీకి సంబంధించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాయంత్రం 4గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నిర్వహించే నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయాలని టిపిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీపిసిసి అధ్యక్షులు అనుమల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ఈ నిరసన ర్యాలీలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఖమ్మం తరలి రావాలని కోరారు. జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, జిల్లా నాయకులు పొదిలి హరినాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షుడు చప్పిడి వెంకటేశ్వరరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్లూరులో మంత్రుల పర్యటన

ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కల్లూరు



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటం కోసం సోమవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కల్లూరులో పర్యటించనున్నారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయటం కోసం జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. మినీ స్టేడియం గ్రౌండ్లో టిఆర్ఎస్ పార్టీ ఆత్మ సమ్మేళన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రుల పర్యటన సందర్భంగా కల్లూరుని టిఆర్ఎస్ జండాలతో అలంకరించారు. శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా ఎన్ఎస్‌పిస్ రోడ్‌లో జలవనురుల శాఖ సర్కిల్ కార్యాల భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొంటారు. జిల్లా జిల్లా ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే వెంకట వీరయ్య శాఖ అధికారులు పాల్గొంటారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరుగు టిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, నాయకులు మేకల కృష్ణ, రాచమళ్ళ నాగేశ్వరరావు, నీలాద్రి డైరెక్టర్ భానోత్ బాలు, పాలడుగు శంకర్ రావు,.బి.వి పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం ఇవ్వాలి

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి

గోకినేపల్లి వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 10లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు లాంటి కనీస సౌకర్యాల్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు. కానీ ,తెలంగాణలో గత పది ఏళ్లగా నివసిస్తున్నటువంటి కుటుంబాలకు ఇంటి స్థలం గాని, ఇండ్లు గాని ఇచ్చిన చరిత్ర లేదు, గత ప్రభుత్వాలు ఇచ్చిన టిక్కీ లాంటి ఇళ్లలో ఉండటం సాధ్యం కాదని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి లక్షల్లో అవసరం కాగా వందల్లో ఇచ్చి అవి కూడా అవినీతి ఆశ్రితపక్షపాతానికి గురై ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోయాయని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు, జి రామయ్య, తుడుం ఝాన్సీ, ఆవుల మంగతాయి కె. శ్రీనివాస్ తదితరులు పా

లచ్చన్నగూడెంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-వేంసూరు

లచ్చన్న గూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సొసైటీ అధ్యక్షుడు గంధ్ర సోమిరెడ్డి అన్నారు. ఆదివారం మర్లపాడు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు సోమిరెడ్డి సీఈవో గోపి పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి వేణుగోపాల్ రెడ్డి, దాసరి కృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మందపాటి బాబు రెడ్డి, గంధ్ర రామచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరు

- 24న జరుగనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి
- జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్న రామకృష్ణ

నవతెలంగాణ-పెనుబల్లి



నేడు జరగనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆత్మ చైర్మన్ నున్న రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం లంకపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారం కోసం తహతహలాడుతోందని, ఆ పార్టీని ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పైచౌకబార్ విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తగిన సమయంలో బిజెపికి ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి నాయకత్వంలో తాముముందుకు సాగుతున్నామని, అధిష్టాన నిర్ణయం మేరకు ఎవరికి ఎమ్మెల్యే సీటు ఇచ్చిన పార్టీకి కట్టుబడి పని చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా యువకులకు ప్రాధాన్యత కల్పించాలని తాము కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ సమావేశం లో సత్తుపల్లి వ్యవసాయ సహకార సంఘ వైస్ చైర్మన్ గాదె చెన్నకేశవ రావు, కిసాన్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పుచ్చకాయల రవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కుక్కపల్లి శ్రీను, మామిళ్ళపల్లి సత్యనారాయణ, దార్ల సురేష్, నీలాల గోపి, నరుకుల్ల రవి, బద్దం రాము, గడ కొట్టు వెంకటేశ్వరరావు, బాలాజీ చారి, సవలం వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పలువురిని పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మధిర

పట్టణంలోని అనారోగ్యంతో ఉన్న పెంటి వెంకట్రావు, రామిశెట్టి రోశయ్యలను తమ నివాసంలో ఆదివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మధిర నియోజకవర్గ ఇన్చార్జి పాలడుగు భాస్కరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, శీలం నరసింహారావు, మంద సైదులు, పడకండి మురళి, విల్సన్, పట్టణ, మండల నాయకులు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వాలు మూఢ విశ్వాసాలను ప్రోత్సాహిస్తున్నాయి

- జాతీయోద్యమ సమ భావన స్ఫూర్తి దెబ్బతిన్నది
- ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చీకటి భారవి

నవతెలంగాణ-వైరాటౌన్



ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు పాలకవర్గం నిత్యం ప్రయత్నం చేస్తుందని, మూఢ విశ్వాసాలను ప్రోత్సహిస్తుందని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చీకటి భారవి అన్నారు. పాఠ్య పుస్తకాలలో సమాజ పరిణామం శాస్త్రీయ విశ్లేషణ తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన వైరా స్టడీ సర్కిల్ లో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ మూఢ విశ్వాసాలు సమాజ రుగ్మత అని అన్నారు. భారత దేశంలో సైన్స్, టెక్నాలజీ కార్పొరేట్ సంస్థల లాభాలకు ఉపయోగపడుతుందని, ప్రజలను అంధ విశ్వాసాల వైపు తిరిగి వెనక్కి తీసుకుపోయి పరిస్థితి దాపురించిందని, జాతీయోద్యమ సమ భావన స్ఫూర్తి దెబ్బ తింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, మందడపు రామారావు, నారికొండ అమరేందర్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

కోట మైసమ్మ తల్లికి పూజలు

నవతెలంగాణ-తల్లాడ

మండల కేంద్రంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లిని అక్షయ తృతీయ సందర్భంగా అభిషేకం అనంతరం అలంకారంలో దర్శనం వచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి భక్తి ప్రవర్తన చాటుకున్నారు. లగడపాటి నెహ్రూ, కీసర వెంకటరెడ్డి, నేరెళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈటెల తక్షణమే క్షమాపణ చెప్పాలి

నేటి నిరసన ర్యాలీని దిగ్విజయం చేయండి

టీపీసీసీ రాష్ట్ర కన్వీనర్ కొండూరి కిరణ్ కుమార్

నవతెలంగాణ-కల్లూరు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వెంటనే క్షమాపణ చెప్పాలని టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ కొండూరు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దళితుల భూములను అక్రమంగా కబ్జా చేసుకుని అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్ని బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ అయిన ఈటెల రాజేందర్‌పై ఇప్పటి వరకు ముఖ్యమంత్రి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రణాళిక బద్ధంగానే బీఆర్ఎస్ నుంచి బీజేపీకి కేసిఆర్ తన ఆత్మను పంపించి బీజేపీతో ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. ఇదంతా కేసిఆర్ కుట్ర, దళిత భూములను దొబ్బేసిన ఈటెల రజేందర్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదన్నారు. సోమవారం ఖమ్మంలో రేవంత్ రెడ్డి చేపట్టబోయే నిరుద్యోగ నిరసన ర్యాలీలో నిరుద్యోగులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాటాలు ముమ్మరం చేయండి

అదనపు కలెక్టర్, ట్రైనింగ్ కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-కల్లూరు

కొనుగోలు కేంద్రాల్లో కాటాలు ముమ్మరం చేసేందుకు అన్ని ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు అదనపు కలెక్టర్ మధుసూదన్ రావు, ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. ఆదివారం మండలంలోని పుల్లయ్య బంజారా, బత్తులపల్లి, లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అధికారుల బృందం పరిశీలించింది. వాతావరణం అనుకూలంగా లేదని వర్షం వస్తే రైతు నష్టపోతారని కొనుగోలు కేంద్రాల్లో ముతాలను పెంచి ముమ్మరంగా కాటాలు వేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. లోడ్ చేసి పంపించిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా మేము చూస్తామంటూ అధికారులు భరోసా ఇచ్చారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలటూ కోరారు. ఇది ఇలా ఉండగా పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలో 4000 బస్తాలు, లక్ష్మీపురం కొనుగోలు కేంద్రంలో 1500 బస్తాలు, బత్తులపల్లి కొనుగోలు కేంద్రంలో 600 బస్తాలు ఇప్పటివరకు కాటా వేసి మిల్లులకు తరలించారు. సోమవారం నుండి కాటాలు ముమ్మరం అయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ విద్యాచందన, వ్యవసాయ సంచాలకులు సరిత, నరసింహారావు, వ్యవసాయ అధికారి ఎం.రూప, డీఎస్ఓ రాజేంద్ర, ఏఎస్ఎం వెంకటేశ్వర్లు, డిటి చెరుకూరి సత్యనారాయణ, తహసీల్దార్ జంగా బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో రవికుమార్, ఎంపీఈఓ వీరస్వామి, ఏపీఎం వెంకట రామారావు గ్రామాల్లో స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

అక్రమాలపై అన్నదాతల ఆగ్రహం

- పంట నష్టం సర్వే తీరుపై రైతుల ఆందోళన

-నష్టపరిహారం నమోదులో భారీగా అక్రమాలు

- అధికార పార్టీ వారిదే నమోదు ఎక్కువ

నవతెలంగాణ - బోనకల్

ఆరుగాలం కష్టపడి పంటలో పండిస్తున్న అన్నదాతలకు కష్టాలు చుట్టుముట్టడం పరిపాటిగా మారింది. మండల పరిధిలోనే ఆళ్ళపాడు గ్రామంలో వాస్తవిక రైతులకు నష్టం జరగగా, బీడు భూములు, సుబాబుల్, పంట వేయనవారికి పంట నష్టం సర్వేలో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయటం పట్ల అన్నదాతలు తీవ్ర నిరసన, ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్వేలో అక్రమాలు' 'నిజమైన రైతులకు అన్యాయం అరకొరక నమోదు' కథనం ఆళ్ళపాడులో సంచలనం కలిగించింది. ఇటీవల అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే. పంట నమోదులో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికార పార్టీకి చెందిన వారికే ఎక్కువగా సర్వేలో నమోదు చేశారని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో బాధిత అన్నదాతలు ఆళ్ళపాడు గ్రామంలో ఆదివారం దెబ్బతిన్న పంటలను విలేకరులకు చూపించారు. అనంతరం గ్రామంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వాస్తవిక రైతులకు పంట నమోదులో ఎన్నో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని, స్థానిక అధికార పార్టీ నాయకులు అధికారులను



సైతం పక్కదోవ పట్టించి వాస్తవంగా సాగు చేయని రైతుల పేర్లను, వారి అనుకూల కుటుంబాల పేర్లతో, బీడు భూములకు, అడ్డగోలు లెక్కతో పరిహార జాబితాను తయారు చేశారని, దీని ద్వారా నిజమైన రైతులకు సుమారు 350 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, నిజమైన రైతులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రైతులకు నష్టపరిహారం అందించడంలో రాజకీయ జోక్యం ఎందుకని, ఏకపక్ష నిర్ణయాలతో నిజమైన రైతుల నోట్లో మట్టి కొట్టొద్దని రైతులు కోరారు. ఒక్క ఆళ్లపాడు గ్రామంలోనే సుమారు 200 రైతులకు అన్యాయం జరిగిందని, స్థానిక బీఆర్ఎస్ నాయకుల కనుసన్నల్లో జరిగిందని, శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేయకుండా రూపొందించిన ఈ జాబితాను వెంటనే రద్దు చేయాలని, నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి రాజకీయాలకు అతీతంగా బాధిత రైతుల అందరికీ న్యాయం చేయాలని, నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని బాధిత రైతుల కోరారు. ఎక్కువ నష్టపోయిన రైతులకు తక్కువ నమోదు చేశారని, తక్కువ నష్టపోయిన రైతులకు ఎక్కువ నమోదు చేశారని బాధిత రైతులు మండిపడుతున్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నదాతలు హెచ్చరించారు. మరీదు వెంకటేశ్వర్లు, మరీదు చిన్న సైదులు, చాంద్ పాషా, మంద గోవింద్ తో పాటు మరికొందరు రైతులు మొక్కజొన్న పంటలను సాగు చేసి నష్టపోగా తమ భూములను ఈ సర్వేలో అసలు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రైతులు, గ్రామస్తులు బుంగ రాములు, మరీదు ప్రసాద్, షేక్ దస్తగిరి, వేల్పుల రమేష్, విరంకి తిరుపతిరావు, తోటకూర వెంకటేశ్వరరావు, ఎన్నారై బీపీ నాయక్, కాలసాని పరశురాం, జంపాల రవి, మరీదు పరశురాముడు, మల్లాది లింగయ్య, కాలసాని నాగేశ్వరావు, గ్రామ రైతులు మంద శ్రీనివాసరావు, మరిదు రాంబాబు, మరిదు నాగభూషణం, బొమ్మగాని సాంబయ్య, కందుల శ్రీనివాసరావు, మరీదు తిరుపతిరావు, 50 రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఏఓ శరత్ బాబు వివరణ

బోనకల్ మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో పంట రైతు సర్వేలో అక్రమాలపై మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్బూరి శరత్ బాబుని వివరణ కోరగా పంటను బట్టి పంట నష్టం నమోదు చేసినట్లు తెలిపారు. కంకి ముదిరితే ఒక రకంగా, లేతగా ఉంటే ఒకరకంగా పంట నష్టం పై అంచనా వేసి సర్వే చేసినట్లు తెలిపారు. సర్వేను పారదర్శకంగానే వ్యవసాయ సిబ్బంది చేసినట్లు తెలిపారు. పంట నమోదులో అనర్హులు పేర్లు వస్తే విచారణ చేసి ఆ పేర్లను తొలగిస్తామని తెలిపారు.

ఇకనైనా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి

- **జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం**
- **అయ్యేంత వరకూ సీపీఐ(ఎం) తోడుంటుంది**
- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా**
- **బోనకల్ లో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం సంతకాల సేకరణ**

నవతెలంగాణ-బోనకల్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పలుమార్లు ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు దృష్టికి జర్నలిస్టుల సమస్యను తీసుకెళ్లామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మద్దతు ఇచ్చే సందర్భంలోనూ సీపీఐ (ఎం) సీఎం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య ఒకటని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం బోనకల్ మండల కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆదివారం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సిపిఎం మధిర నియోజకవర్గ ఎన్నికల ఇన్ చార్జి పాలడుగు భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గౌరవంగా ఉంటుందని, కానీ వారి కుటుంబాలు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. జర్నలిస్టులో ఆందోళనలు చేసే వరకు పరిస్థితి రాకుండా ప్రభుత్వం చూడాల్సిందన్నారు. పాత్రికేయులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదన్నారు. వారు అడిగింది కేవలం ఇళ్ల స్థలాలు మాత్రమేనని తెలిపారు. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి ముందు సిపిఐ (ఎం) జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పెట్టిందన్నారు. సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం ఆరు నెలలైనా ఆచరణలో పెట్టకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అయ్యేవరకు జర్నలిస్టులు నిర్వహించే ఆందోళనలకు, పోరాటాలకు సిఐటియు మద్దతుగా నిలుస్తుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పైన ఓ రాజకీయ పార్టీగా సిపిఎం అండగా నిలబడిందని ఖమ్మంలో జరిగిన ఆందోళనలకు మద్దతుగా నిలబడిన విషయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గుర్తు చేశారు.



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అయ్యేవరకు దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగానే బోనకల్ లో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. యూనియన్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, బోయినపల్లి అంజయ్య, చేబ్రోలు నారాయణ, కోట రవికుమార్, కోటి శివారెడ్డి, స్థానిక జర్నలిస్టులు సురభి వెంకన్న, యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ బాజీ షరీఫ్, షేక్ పెంటూ సాహెబ్, షేక్ బడే సాహెబ్, దేగల వేలాద్రి, నాగటి రాజశేఖర్, ఆకేన పవన్, మంద సత్యానందం,

మధిరలో ఎర్రజెండా ఎగరేద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినే సుదర్శన్

నవతెలంగాణ-మధిర

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను తక్షణమే విరమించుకోవాలని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణం కాకుండా కాపాడాలని, నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజల్లో ఉండి సీపీఎం పార్టీ పోరాడుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని, ఎర్రజెండా ఎగురుతుందని అన్నారు. ఆదివారం మధిర పట్టణంలోని బోడెపుడి భవన్ నందు పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన జరిగిన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పోతినేని సుదర్శన్



రావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, హిందూ ముస్లిం మధ్య మతతత్వపు శత్రుత్వాన్ని పెంచి పోషిస్తుందని ఇలాంటి కేంద్ర ప్రభుత్వాన్ని అరికట్టకపోతే దేశ ప్రజలు ఇబ్బందుల పాలవుతారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా పాలడుగు భాస్కర్‌ను రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఇకపై మధిరలో నివాసం ఉంటూ మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు రావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మండల కార్యదర్శి మంద సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ వడ్రానపు.మదు, పడకండి మురళి, తేలప్రోలు రాధాకృష్ణ, విలన్, పార్టీ మండల పట్టణ కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యా విధానానికి తూట్లు పొడుసున్న మతశక్తులు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-సత్తుపల్లి

శాస్త్రీయ విద్యా విధానానికి మతశక్తులు తూట్లు పొడుస్తున్నాయని, ఎన్‌సీఈఆర్‌టీల నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడమే ఇందుకు ఉదాహరణ అని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవికుమార్ అన్నారు. సత్తుపల్లి డివిజన్ యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. జీవ పరిణామ క్రమం (డార్విన్), పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడమంటే శాస్త్రీయ విధానానికి తూట్లు పొడవడమేనన్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్ర పాఠాలను తొలగించడం, మత విశ్వాసాలను రెచ్చగొట్టి వివిధ మతాల మధ్య చిచ్చురేపే ప్రయత్నాలు ముమ్మరం కాబోతున్నాయని రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యావేత్తలు మేల్కొని ఈ చర్యలను



ఆపేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నామన్నారు. శాస్త్రీయ విజ్ఞానం పెరిగే విధంగా నూతన విద్యా విధానంలో పాఠ్యాంశాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థి దశనుంచే మత, మూఢ విశ్వాసాలను వాళ్ల మెదళ్లకు ఎక్కించి ప్రభుత్వాలను ప్రశ్నించకుండా చేసే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలన్నారు. అభ్యుదయ, ప్రజాస్వామిక వాదులు, సైన్స్ ప్రేమికులు, విజ్ఞానవేత్తలు ఎన్‌సీఈఆర్‌టీ చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు.

పదోన్నతులు-బదిలీలు వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలి...

ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన నాటినుంచి ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించలేదని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ భ్రష్టుపట్టిస్తోందని చావా రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేసవి సెలవుల్లోను బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియను పూర్తిచేయకుంటే ప్రభుత్వం పెద్దఎత్తున మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి నిర్మలకుమారి, మండల బాధ్యులు కొప్పుల శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు చెరుకు శ్రీనివాసరావు, రమేశ్, మురళీమోహన్, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహిద్దాం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి

నవతెలంగాణ-సత్తుపల్లి

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను 25న (మంగళవారం) అన్ని గ్రామాల్లో ఉదయం ఘనంగా నిర్వహించుకుందామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఏ గ్రామానికి ఆ గ్రామంలో పార్టీ దిమ్మెల వద్ద జెండా ఆవిష్కరణలు చేయడంతో పాటు స్వీట్లు పంచుతూ పండుగ వాతావరణాన్ని తలపించేలా కోలాహలంగా ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించాలన్నారు.

సాయిబాలాజీ ఫంక్షన్‌హాలులో నియోజకవర్గస్థాయి సమావేశం...

ఆవిర్భావ వేడుకల అనంతరం సత్తుపల్లి పట్టణ శివారుతోని జలగం వెంగళరావు పార్కు పక్కనున్న సాయిబాలాజీ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నేతృత్వంలో జరుగుతుందని యాగంటి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ గ్రామశాఖల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలు సాయిబాలాజీ ఫంక్షన్‌హాలులో జరిగే సమావేశానికి హాజరు కావాలని యాగంటి కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి గోపాలరెడ్డి, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకరరావు, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు, తుంబూరు సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు పిడుగు సత్యనారాయణ, నాగచంద్రమోహన్, నాయకులు పాల్గొన్నారు.

యోబుకు సత్కారం

నవతెలంగాణ-సత్తుపల్లి

సీపీఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ల యోబుకుమార్‌ను సీపీఐ అగ్రనాయత్వం ఆదివారం ఖమ్మం పట్టణంలో ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా 8 రోజుల పాటు 21 మండలాల్లో ప్రజాపోరుయాత్రలో పాల్గొని యాత్రను జయప్రదం చేయడంలో సహకరించినందుకు యోబును పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మొమెంటోతో ఆదివారం నిర్వహించిన పోరుయాత్ర బృందం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

వంతెన నిర్మాణానికి ఎంపీపీ శంకుస్థాపన

నవతెలంగాణ-తల్లాడ

మండలంలోని అన్నారుగూడెం గ్రామం నుండి గోపాలపేట వెళ్లే రహదారిలో పీతురు వాగు వద్ద నిర్మాణానికి ఎంపీపీ శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతుల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో విషయాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకు వెళ్ళామని ఆయన స్పందించి 7.30 లక్షలు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, నున్న చిన్న తిరుమలయ్య, దొబ్బల బుజ్జి, సుంకర వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలలో 5వ తరగతి గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయాధికారి ప్రత్యూష తెలిపారు. ఖమ్మం రీజియన్లో ఉన్న మూడు జిల్లాలలో ఖమ్మం జిల్లాలో 17 సెంటర్ల , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12 సెంటర్ , మహబూబాబాద్ జిల్లాలో 10 సెంటర్ల ప్రవేశ పరీక్ష లు జరిగాయన్నారు. ఖమ్మం జిల్లాలో 17 సెంటర్ లో బాలురు 2031 గాను 2633 మంది హాజరుకాగా ,196 మంది గైర్హాజరు, బాలికలు 2880 గాను 2697 మంది హాజరు కాగా 193 మంది గైర్హాజరైనారు. 93.33 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 12 సెంటర్లలో బాలురు 2051 గాను 1740 మంది హాజరు కాగా 311 మంది
బాలికలు 2003 మందికి గాను 1815 మంది హాజరు కాగా 260 మంది గైర్హాజరైనారు. 85.90 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.
మహబూబాబాద్ జిల్లాలో 10 సెంటర్ల లో బాలురు 1562 గాను 1436 మంది హాజరు కాగా 120 మంది,
బాలికలు 1002 గాను 1476 మంది హాజరు కాగా 124 మంది గైర్హాజరైనారు. 92. 10 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. మూడు జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులు 91 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని, ఖమ్మం జిల్లాలో గల వివిధ సెంటర్లను డిప్యూటీ సెక్రటరీ కె. అలివేలు, ప్రాంతీయ సమన్వయాధికారి ప్రత్యూష సందర్శించారని పేర్కొన్నారు.

గుంతలమయం

రహదారిపై ప్రమాదకరంగా ప్రయాణం

భయపడుతున్న వాహనదారులు

పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు..?

నవతెలంగాణ -కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని సాగర్ కాలువ బ్రిడ్జిపై నిత్యం వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు, టు వీలర్స్, ఆటోలు, వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్లు, ఇలా నిత్యం వందల సంఖ్యలో ఈ రోడ్డుపైనే ప్రయాణికులు, వ్యవసాయ కూలీలు, రైతులు ప్రయాణిస్తుంటారు. రోజుకు పదుల సంఖ్యలో వాహనాదారులు కుటుంబ సభ్యులతో సహా ప్రమాదానికి గురైన సంఘటనలు ఎన్నో జరిగాయి. కానీ అటువైపుగా వచ్చి రోడ్డును మరమ్మతు చేయాలని ఆలోచన ఆర్అండ్‌బి అధికారులకు రావటం లేదని గ్రామస్థులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు.

ఖమ్మం నుండి సూర్యాపేట ప్రధాన రహదారి మధ్యలో సాగర్ కాలువ ఉండడంతో నిత్యం వాహనాల రద్దీఎక్కువగా ఉంటుంది. ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనదారులు, కార్లు ఈకాలువ మీదుగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈ గుంతలపై ప్రయాణంతో ప్రయాణికులు, వాహనదారులు అతలాకుతలం అవుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలోనే ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురై సాగర్ కాలువలో పడి పదిమందికి పైగా ప్రయాణికులు మరణించారు. ఈ గుంతలతో రవాణా వ్యవస్థ ఒక వైపే నడుస్తుంది. ఎదురుగా వచ్చే వాహనాన్ని క్రాస్ చేయ్యాలంటే మాత్రం వాహనాలు ఢీ కొనాల్సిందే..? వాహనాలు క్రాస్ చేయడానికి చాలా ఇబ్బందులు గురవుతున్నాయి. రాత్రి వేళలో అయితే



మరి ప్రమాదకరంగా ప్రయాణం ఉంటుంది. దేవుడిపై భారమేసి వాహనాలను నడవవలసి వస్తుందని వాహనదారులు చెబుతున్నారు. ఒక్కొక్క గుంత కనీసం రెండు అడుగులు ఉందంటే ఎంత ప్రమాదకరమే అర్థం అవుతుంది. మండలంలోని నాయకన్ గూడెం గ్రామం నుండి నూతన బైపాస్ రోడ్డు ఏర్పాటు కావడంతో ప్రజాప్రతినిధుల ప్రయాణం బైపాస్ వైపు మళ్ళింది. దీంతో నాయకన్ గూడెం సాగర్ కాలువపై పడ్డ గుంతలను ఎవరూ పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రెండు నెలల పైన ఈ గుంటలు ఏర్పడి ఉన్న అధికారులు ఇటుగా వచ్చి చూసిన దాఖలాలు లేకపోవడ గమనార్హం.

ఎన్నిసార్లు ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు : కాసాని సైదులు, గ్రామ సర్పంచ్ నాయకన్ గూడెం

రోడ్డుపై ప్రమాదకరంగా గుంటలు ఏర్పడ్డాయని ఆర్అండ్‌బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న



ఫలితం లేదు. గతంలో కూడా ఈ రోడ్డుపై బైపాస్ నిర్మాణానికి భారీ వాహనాలు వెళ్లి గుంతలు ఏర్పడ్డాయని ఆ కాంట్రాక్టర్‌కు చెప్పిన పట్టించుకోలేదు. బైపాస్ నిర్మాణం పూర్తయిన తర్వాత వాహనాలు పూర్తిస్థాయిలో అటువైపు నుంచి తిరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ రోడ్డును ఎవరు పట్టించుకోవడం లేదు.వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు.

నిత్యం ఈ రోడ్డుపై ఆటో నడపటం సాహసమే : కిన్నెర వీరభద్రం ఆటో డ్రైవర్ నాయకన్ గూడెం..

రెండు నెలల పైనే ఈ రోడ్డుపై భారీ ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. కానీ అధికారులు మాత్రం ఇంతవరకు పట్టించుకోవడం లేదు. ఆటోలో రోజు ప్రయాణికులను ఖమ్మం లేదా సూర్యాపేట పట్టణాలకు తీసుకెళ్లేందుకు ఆటో నడుపుతూ ఉంటాం. ఈ రోడ్లపై ప్రయాణం రోజు సాహసంగానే ఉంటుంది. ఈ రోడ్డుపై ఏర్పడ్డ గుంటల్లో నిత్యం ఆటో నడుపుతూ ఉంటాం. సంబంధిత అధికారులు ఎప్పటికైనా స్పందించి గుంతలను లేకుండ, ప్రమాదాలు జరగకుండా చూడాలి.



ఈటలకు రాజకీయ పరిజ్ఞానం లేదు

ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ పై ఆరోపణ

దమ్ముంటే ప్రజా సమస్యలపై కొట్లాడు

రేవంత్‌పై ఆరోపణలు ఖండించిన విహెచ్ హనుమంతరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు విహెచ్ హనుమంతరావు ఆరోపించారు. ఆదివారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈటెల బీజేపి చేసిన తప్పును కప్పి పుచ్చే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను వదిలేసి కాంగ్రెస్ పై నిరాదరా ఆరోపణపలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజెపి ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న రాజేందర్ రాష్ట్రంలో కేసీఆర్ అవినీతిపై ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ఏ అధికారం లేకపోయినా సీఎం కేసీఆర్ పై కేసులు పెట్టిన దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తి పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడాలని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పీసీసీ సభ్యులు,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, బెల్లం శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, కొత్త సీతారాములు, బొడ్డు బొందయ్య, బేహెచ్ రబ్బానీ, మలీదు వెంకటేశ్వర్లు, సైదులు నాయక్, కిరణ్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు వి. హన్మంతురావు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ ముగుస్తున్నప్పటికీ ఎక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులకు పంట ఉత్పత్తులు నిల్వచేసుడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై కొట్లడుతున్నారాని అన్నారు. అందుకే వారిపై లేని పోని అవాకులు చెవాకులు పేలి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని సూచించారు. రేవంత్ రెడ్డి పాల్గొంటున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ మాట్లాడారు.

విద్యుత్ షాక్ తో ఫెర్టిలైజర్ షాపు యజమాని మృతి

మధిర : మధిర పట్టణానికి చెందిన ఆర్.వి కాంప్లెక్స్ పక్కన ఫెర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్న యజమాని, ప్రముఖ వ్యాపారవేత్త కొనతం రామచంద్రరావు(62) ఆదివారం సాయంత్రం తన షాపు నిర్మాణ పనులు జరుగుతుండగా డాబాపై ఎక్కి పరిశీలిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన మృతితో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


www.praja.khammam@gmail.com
అనుదినం...జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 24 ఏప్రిల్ 2023

నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలి

నవతెలంగాణ-బూర్గంపాడు



కురిసిన అకాల వర్షానికి బూర్గంపాడు మండలంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. అకాల వర్షాలు వల్ల మిర్చి కళ్ళములో తడవటం వల్ల కాయ నలుపు వచ్చి, మార్కెట్లో రేటు పడి పోయే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా యాసంగి వరి పంట రైతుల్ని ప్రభుత్వం గిట్టుబాటు రేటు కల్పించాలని ఆయన అన్నారు. కల్లాలలో వరి ధాన్యం తడిసి ముద్దయిందని, రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వస్తాదో, రాదో అని ఆందోళన రైతులు చెందుతున్నారని ఆయన అన్నారు. దళారుల చేతిలో మోసపోతున్న రైతులకు మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్టు అకాల వర్షాలు కురవటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతుల్ని అదేవిధంగా వరి పంట పండించిన రైతుల్ని ఆదుకోవాలని ఆయన అన్నారు.

అంగరంగ వైభవంగా నారసింహునికి చందనోత్సవం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



పట్టణంలోని శ్రీ అహోబిలమఠంలో లక్ష్మీనరసింహ స్వామి వారికి అక్షయ తృతీయ సందర్బంగా నారసింహ భీజాక్షరాలు సంఖ్య ముప్పై రెండు అని స్వామి వారికి 32 కేజీలు చందనంతో చందనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ నారసింహునికి ఇష్టమైన ఈ చందనోత్సవం ప్రతియేటా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం స్వామి వారి భీజాక్షరాలకు అనుగుణంగా ముప్పై రెండు కేజీల చందనంతో, చందనోత్సవ కార్యక్రమం నిర్వహించామని అక్షయ తృతీయ నాడు స్వామిని చందనంలో దర్శించడం వలన సకల దోషాలు తొలగిపోతాయని అన్నారు. సాయంత్రం 5గంటల నుండి స్వామి ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయని అన్నారు. ఆ నాడు ఉగ్ర స్తంభం నుండి వచ్చి ప్రహ్లాదునికి, ముక్కోటి దేవుళ్ళకు, సకల జనులకు కూడా నిజరూప దర్శనం ఇచ్చిన దేవదేవుడు ఆ లక్ష్మీనారసింహుడు ఆ ఉగ్రరూపాన్ని శాంతింపజేయడానికే నాటి నుండి పరిమళ భరితమైన చల్లని చందనంతో దేవదేవునికి సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ అక్షయ తృతీయ నాడు ఈ ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని స్వామివారు నిజరూప దర్శనంతో భక్తులకు దర్శనం ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి

నవతెలంగాణ-ములకలపల్లి



కల్లుగీసేందుకు తాటి చెట్టు ఎక్కిన గీతకార్మికుడు ప్రమాద వశాత్తు జారిపడి మృతిచెందిన సంఘటన మండల పరిధి లోని పాతూరులో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పాతూరుకు చెందిన దుబ్బా వెంకటేష్ (39) కల్లుగీసేందుకు తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవ శాత్తు జారి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

నవతెలంగాణ-పాల్వంచ

24న సోమవారం ఐడిఓసి (కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని డిఆర్ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందచేయాలని ఆయన చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ముగిసిన చినరాజుల కొలుపు

నవతెలంగాణ-ములకలపల్లి

ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీలోని రాజీవనగర్, పుట్టతోగు గ్రామాల ఆదివాసీ గిరిజనులు వందల ఏళ్ల నుండీ అనాదిగా అత్యంత నమ్మకంతో కొలుస్తూ ప్రతి రెండేళ్లకొకసారి నిర్వహించే చినరాజుల కొలుపు గత ఐదు రోజులుగా వైభవంగా జరిగి ఆదివారంతో ముగిసింది. ప్రధానంగా తుర్రం వంశం వారి పూర్వీకుల నుండి అనేక ఏళ్లుగా ఈ జాతర నిర్వహిస్తూ వస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ కొలుపు కన్నుల పండువగా సాగింది. ఆదివారం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన రాజుల ఊరేగింపు, అడవి నుండి సరువులు తేవడం, సరువుల ఊరేగింపు ఆఖరి రోజు అగ్ని గుండం తొక్కడం లాంటి ప్రధాన ఘట్టాలు ఆకర్షణగా నిలుస్తాయి. ఆఖరి రోజైన ఆది వారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఇరుగ్రామాల గ్రామ పెద్దలు, అయ్యగార్లు, యువకులు, గ్రామస్తులు పాల్గొని కొలుపుని విజయవంతంగా నిర్వహించారు.

క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ



క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని దంతెలబోరు, గొల్లగుడెంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ డీపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ని ఆయన ప్రారంభించారు. ఇరు టిమ్స్‌ని పరిచయం చేసుకొని ఎడవల్లి బ్యాటింగ్ చేశారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆరోగ్యంగా ఉండటానికి, ఎదగడానికి, ఆటలు ఆడటం వలన శారీరకంగా శ్రమ కలుగుతుందని దాని వల్ల ఎముకలు, కండరాలలో పెరుగుదల, మంచి రక్తప్రసరణ, మీ వయసు దగ్గ బరువు, మెదడు, గుండె కూడా చక్కగా పనిచేస్తుందన్నారు. మంచి స్నేహ భావం ఏర్పడుతుంది అన్నారు. అనంతరం రన్నర్స్‌కి రూ.10వేల గిఫ్ట్ ప్రైజ్ అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, నాగరాజు, కిరణ్, మెంటం రాము తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల రామాలయంలో భక్తులకు ఉచిత ప్రసాదం

- ప్రారంభించిన ఈఓ రమాదేవి

నవతెలంగాణ-దుమ్ముగూడెం



భద్రాచల రామాలయానికి అనుబంధ ఆలయమైన పర్ణశాల రామాలయానికి వచ్చే భక్తులకు శని, ఆది వారాల్లో ఉచితంగా ప్రసాదం అందజేయనున్నట్లు భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఆదివారం ఆమె ఉచిత ప్రసాద కౌంటర్‌ను ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం స్వామి వారికి నివేదన అనంతరం ఉచితంగా ప్రసాదం అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. కావునా భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఏఈఓ శ్రావణ్‌కుమార్, సిసి అనిల్, సూపరిండెంట్ కిషోర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



గిరిజనుల రెండో పంటగా భావించే తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని తునికాకు కేంద్రాలలో బోనస్ చెల్లించారని కానీ, కొత్తగూడెం జిల్లాలో ఇంకా తునికాకు బోనస్ చెల్లించకపోవడం దారుణమన్నారు. దీనిపై కొత్తగూడెం జిల్లా పాలకమండలి సైతం స్పందించాలని కోరారు. అలాగే గత రెండు రోజులుగా ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన భారీ వర్షంతో నష్టపోయిన మామిడి తోట, మొక్కజొన్న, మిర్చి రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల అశోక్, వజ్జ పగడయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ప్రశాంత్, మండల నాయకులు పాల్గొన్నారు.

నిత్య నూతన మార్గదర్శకుడు లెనిన్

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్

నవతెలంగాణ-కొత్తగూడెం



నిత్య నూతన మార్గదర్శకుడు లెనిన్ అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో 153వ లెనిన్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన చరిత్రను మార్చింది, భవిష్యత్తులో మార్చేది వర్గ పోరాటాలే నని, ప్రస్తుత బీజేపీ పాలనా దుష్ఫలితాలు వర్గ పోరాటాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని అన్నారు. దేశంలోని ఈ దోపిడీ వ్యవస్థకు నాయకత్వ స్థానంలో వుంటూ, ప్రభుత్వాలను తమ అదుపాజ్ఞల్లో పెట్టుకొని ప్రజల సంపదను, శ్రమను దోచుకొని లాభపడిన పెద్ద పెట్టుబడిదారులు నేటి ఆధునిక కార్పొరేట్ సంస్థల నగ్న స్వరూపం బీజేపీ పాలనలో మరింత బట్టబయలవుతుందన్నారు. కొద్దిమంది దగ్గర సంపద ఎలా పోగుపడుతుందో, దానికి రాజ్యం ఎలా తోడ్పడుతుందో అదానీ వ్యవహారం ప్రత్యక్ష సాక్ష్యంగా ఉందనీ, ఏమి చేయలేని స్థితిలో మోడీ ఉన్నాడని విమర్శించారు. దేశ ప్రజలు సృష్టించిన సంపద, ప్రకృతి సహజ వనరులు ఎలా వీరి కబంధ హస్తాల్లోకి పోతున్నాయో కళ్ళ ముందే కనిపిస్తున్నాయను అన్నారు. శ్రమజీవుల హక్కులను కాలరాస్తూ ఆధునిక వెట్టి బానిసలుగా మారుస్తున్న తీరు, వ్యవసాయాన్ని కార్పొరేటైజ్ చేసి గ్రామాల నుండి ప్రజలను తరిమికొడుతున్న విధానాలు, కొందరు ఐ.టి ఉద్యోగుల కృత్రిమ ఆదాయాలు మంచు ముక్కల్లా రోజురోజుకు కరిగిపోతున్న పరిస్థితులు వర్గపోరాటాల అవసరాన్ని పెంచుతున్నాయని తెలిపారు. దేశంలో చిన్న పిల్లల్లో మతోన్మాద విషబీజాలు నాటుతూ, యువతను పెడదారి పట్టిస్తూ, దళితులను, మహిళలను సనాతన సంప్రదాయాల పేరుతో సామాజికంగా అణచివేస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎతున కృషి చేయాల్సిన అవసరముందన్నారు. అనేక శక్తులు ఈ కృషిలో భాగస్వాములు కావాలనీ అలాంటివారికి వేదికలు కల్పించడం, వారి భావాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకవెళ్లడం కమ్యూనిస్టుల కర్తవ్యం. అదే లెనిన్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కత్తి నరసింహ రావు, సైదులు, గిరిబాబు, శ్రీకాంత్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

వికాస్ తరంగణి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని జీయర్ మఠం నందు వికాస తరంగిణి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని పలువురు వక్తులు భూమిని కాపాడాలని, కాలుష్యాన్ని తగ్గించాలని, ప్రకృతిని కాపాడాలని, ఎరువులు తగ్గించాలని, భూసారాన్ని పెంచాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మొక్కలు పెంచాలని, ఈ అవగాహన సదస్సు నందు మాట్లాడారు. అనంతరం ర్యాలీని డాక్టర్ జయభారతి ప్రారంభించగా అవగాహనా సదస్సుకు డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గట్టు వెంకటాచారి, పిన్నింటి కమల, చారుగుళ్ల శ్రీనివాస్, వేముల కామేశ్వరరావు, ఇ.రంగారెడ్డి, యశోద రాంబాబు, పల్లంటి దేశప్ప, భద్ర మారుతి నాగేశ్వరరావు, తాళ్లపూడి రాము, గోళ్ళ భూపతిరావు, రమణమూర్తి, శేషావతారం, కావూరి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నగదు అందజేత

నవతెలంగాణ-మణుగూరు



రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామానుజారం గ్రామం ఆదరణ వృద్ధాశ్రమం మౌలిక వసతుల అభివృద్ధి కోసం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10 వేల నగదును ఎడవల్లి మలాకి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన తండాల సమగ్రాభివృద్ధికి నిధులు మంజూరు

ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-పాల్వంచ



రాష్ట్రంలో గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కొత్తగా మంజూరు చేసిన పనులకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు కలెక్టరేట్ నుండి జిల్లా పౌర సంబంధాల అధికారి జారీ చేశారు. అనుమంతించబడిన బీటీ రోడ్ల పనుల పర్యవేక్షణ పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఎస్టీ అభివృద్ధి నిధులతో మంజూరైన బీటీ, సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించేందుకు పంచాయతీ రాజ్ విభాగం సన్నద్ధంగా ఉంది. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు రోడ్ల నిర్మాణ పనుల సర్వేలను నిర్వహిస్తున్నారు. ఎస్టీ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పాపకొల్లు నుంచి ఏన్కూర్ మండలం బురధరాఘవాపురం వరకు రూ.9.75 కోట్ల అంచనాతో ప్రభుత్వం మంజూరు చేసిన 13 కిలోమీటర్ల బిటి రోడ్ల పనులు చేపట్టుటకు సర్పంచ్‌ల సమక్షంలో పంచాయతీ రాజ్ విభాగం అధికారులు సర్వే కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 6 నెలలలో పనులు పూర్తి చేయనున్నారు. వాగులు, వంకలు పైన నిర్మించే పనులు మార్కింగ్ చేస్తున్నారు. మొత్తం 13 కిలోమీర్లులో 10.80 కిలోమీటర్లు పొలాలు, గిరిజన గ్రామాలు మధ్య వుంది. మిగిలిన ఏరియా అటవీ ప్రాంతంలో వుంది. కనెక్టివిటీ లేని ఎస్టీ ఆవాసాలకు కనెక్టివిటీలోకి తెచ్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం పట్ల సర్వత్రా గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బిటి రోడ్లు అందుబాటులోకి వస్తే గిరిజనులకు రవాణా సౌకర్యాలు మెరుగై విద్యా వైద్య, నిత్యావసర వస్తువులు తదితర అనేక సౌలభ్యాలు కలిగి ఎన్నో రకాలుగా ప్రయోజనాలు పొందేందుకు వీలుపడుతుంది. ఎస్‌డీఎఫ్ నిధులతో ఆదివాసీ గిరిజనుల దీర్ఘకాల సమస్య పరిష్కారం అవుతున్నది. అలాగే కాకర్ల పిఆర్ రోడ్డు నుంచి రూ.42 లక్షల వ్యయంతో వేయనున్న సీసీ రోడ్డు పనులను కూడా త్వరలోనే చేపట్టనున్నారు. ఈ నిర్మాణ పనులను రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయనున్నట్లు డిపిఆర్‌ఈ సుధాకర్, డీఈఈ వి.సత్యనారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

అగ్నిప్రమాదంలో మొక్కజొన్న దగ్ధం

- నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వైస్ చైర్మెన్ కొత్వాల
- పరిశీలించిన తహసీల్దార్, వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-పాల్వంచ



ఆరుగాలం కష్టపడి చేతికందే సమయంలో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంటలో రాజారావు అనే రైతు భూమిలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని 30 ఎకరాలు మొక్కజొన్న పంట దగ్ధమైంది. పంట మీదుగా 11 కెవి ఎస్టి లైన్ కలిగి ఉంది. కానీ ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా కావాలనే తగలపెట్టారా అనే విషయం తెలియడం లేదు. పంట కాలడంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. శనివారం ఎర్రగుంటలో దగ్ధమైన పంటను ఆదివారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగా ప్రసాద్, విద్యుత్ ఏఈ మదుబాబు, వ్యవసాయ శాఖ ఏఓటలతో కలిసి కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.... ప్రభుత్వ అధికారులు సర్వే చేసి, నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సుమారు 50 ఎకరాల్లో రైతులు పండించిన పంట దగ్ధమైందని సుమారు రూ.25 లక్షల పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. చేతికందిన పంట కాలిపోవడంతో రైతులు బెంబేలెత్తి పోయారన్నారు. ఎమ్మెల్యే వనమా ఆదేశాలతో స్పందించిన ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కొత్వాల అన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సోయం బిక్షమయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రైతులు ఎర్రగుంట సాంబశివరావు, నాగభూషణం, మండల సత్యనారాయణ, మేకా శ్రీనివాస్, రత్నాజీ, బాధిత రైతులు నాయకులు నవభారత్ ఆనంద్, మాలోత్ కోటి, సంజయ్ నగర్ కమలాకర్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి



పోడు భూములకు తక్షణమే పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆదివారం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ నల్లమల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ పోడు భూములకు తక్షణం పట్టాలు ఇవ్వాలని, ఇవ్వకపోతే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, కోబాల్, వెంకన్న కుమార్ ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దీపికల సమ్మెకు బార్ అసోసియేషన్ మద్దతు

సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన బార్ అధ్యక్షులు దేవదానం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన ఐకేపీ, వీఓఏల దీక్షలను ఏడవ రోజు ప్రారంభించిన బార్ అసోసియేషన్, ప్రెసిడెంట్ కోట దేవదానం మాట్లాడుతూ గత ఏడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన దీక్ష నిర్వహిస్తున్న మహిళలను అభినందిస్తూ వారి న్యాయమైన డిమాండ్లైను కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 10 లక్షల బీమా పథకాన్ని మంజూరు చేయాలని ఇతర డ్యూటీల నుండి తొలగించాలని, వారి డిమాండ్లు న్యాయమైనవని కావున ప్రభుత్వం ఆలోచించి వాటిని త్వరగా పరిష్కరించే దిశగా ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పడిసిరి శ్రీనివాసు, పి.తిరుమల రావు పాల్గొన్నారు. టీజేఎస్ నాయకులు సంఘీభావం తెలియజేశారు. డీవైఎఫ్ఐ నాయకులు పి.సంతోష్, డి.సతీష్, పి.ప్రేమ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో వీవోఏ అధ్యక్ష కార్యదర్శులు వెంకటలక్ష్మి చంద్రలీల, సభ్యులు, రమాదేవి, జానకి, నాగిని, సీతారత్నం, సీఐటీయూ నాయకులు, నాగరాజు లక్ష్మణ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-పినపాక



పినపాక మండలం ఈ.బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి గ్రామంకు చెందిన తునికి రాముకు చెందినటువంటి పాడి గేదె పిడుగుపాటుకు మృతి చెందింది. ఆదివారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు మేతకి విడవగా విడిచిన కొద్దిసేపటికే పిడుగుపాటుకు గురై పాడి పశువు మృతి చెందిందని రైతు తెలిపారు. దీంతో సమాచారం అందుకున్న పినపాక మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ చవాన్ స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని మరణించిన పశువు, యజమాని తాలూకా వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం సమీప డంప్ యార్డ్‌కి తరలించాల్సిందిగా ఆదేశించారు.

26, 27, 28 తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్

- 30న మోడల్ నీట్ పరీక్షలు
- మోడల్ పరీక్షల కన్వీనర్‌గా ప్రముఖ విద్యావేత్త, మాజీ శాసన మండలి సభ్యులు చుక్కా రామయ్య

నవతెలంగాణ-కొత్తగూడెం



ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్, ఏప్రిల్ 30న మోడల్ నీట్ పరీక్షలు నిర్వహిస్తుందని, మోడల్ పరీక్షల కన్వీనర్‌గా ప్రముఖ విద్యావేత్త, మాజీ శాసన మండలి సభ్యులు చుక్కా రామయ్య వ్యవహరించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం తెలిపారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని మంచికంటి భవన్‌లో ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్, ఏప్రిల్ 30న జరిగే మోడల్ నీట్ పరీక్షల గోడ స్టిక్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణాలో రాష్ట్ర స్థాయిలో మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక యూనివర్శిటీలలో నిష్ణాతులైన ఆచార్యుల చేత ప్రశ్నా పత్రాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోడల్ పరీక్షలకు ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, ఎంసెట్, నీట్ పరీక్షల గూర్చి అవగాహన కల్పించేందుకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్ష ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని, ఎంట్రీ ఫీజు రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు పూర్తి వివరాలకు 9492930835, 8309315251 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు బోడ అభిమిత్ర, జిల్లా కమిటీ సభ్యులు జమ్మి యశ్వంత్, కొత్తగూడెం టౌన్ కార్యదర్శి మంద నాగకృష్ణ, జిల్లా గర్ల్స్ నాయకురాలు భవ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలి



పాల్వంచ : ఐకేపీ వీఓఏల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలి గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు. సమస్యను పరిష్కరించాలని ఐకేపీ వీఓఏల చేస్తున్న నిరసన సమ్మెకు మద్దతు సంఘీ భావం తెలిపారు. మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.అనురాధ, కార్యదర్శి యన్.రమేష్, కోశాధికారి రమాదేవి, ఉమామహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం వీఓఏలను సెర్ప్ ఉగ్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని పలు డిమాండ్లతో సీఐటీయూ అనుబంధ వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెను ఉద్దేశించి సంఘం మండల అధ్యక్షులు గద్దల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మే 3వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు తల పెట్టిన వంటా వార్పు కార్యక్రమంలో వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునాచ్చరు. ఈ కార్యక్రమంలో విఓఏలు కృష్ణవేణి, రమాదేవి, లత, రేఖ, నరేంద్ర, పద్మ, నాగరాజు, రామకృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెంలో వీవోఏ దీక్షలు 7వ రోజు చేరుకున్నాయి. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న సంఘీభావం తెలిపార. ఈ కార్యక్రమంలో నాయకులు రేష్మ, మాధవి, స్వరూప, అరుణ, రాజమణి, సత్యవతి, పద్మ, రజిత, జహేద, సఫియా, రమణ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు అందజేత

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

కొత్తగూడెం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 260 మంది టీబి పేషంట్లకి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. శ్రీనివాసరావు, మేనేజర్ చంద్రగిరి, అంజి, ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు జోగారావు, గడల నరసింహారావు, జివిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కెరటం రిపోర్టర్ మిత్రకు మాతృ వియోగం

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, పర్ణశాల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, ప్రస్తుతం కెరటం డిజిటల్ పత్రికలో మండల రిపోర్టర్‌గా పని చేస్తున్న చాట్ల మిత్ర తల్లి చాట్ల లక్ష్మీ (70) శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతుండడంతో పాటు గత రెండు రోజులుగా తీవ్ర ఎండలకు వడ దెబ్బ సోకి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మీ పార్థివ మృత దేహాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, పర్ణశాల గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ, ఉపసర్పంచ్ వాగె ఖాదర్‌బాబు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, పర్ణశాల ఎంపీటీసీ భీమరాజు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, టిడిపి మండల అధ్యక్షులు కొమరం దామోదర్‌రావులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ధి దేవా తదితరులు సందర్శించి నివాళులు అర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.



విజ్ఞాన శాస్త్రాలపై దాడిలో భాగమే... డార్విన్ సిద్ధాంతం తొలగింపు

- విద్యలో మూఢత్వాన్ని ప్రతిఘటించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు

నవతెలంగాణ-కొత్తగూడెం

విజ్ఞాన శాస్త్రాలపై దాడిలో భాగమే డార్విన్ సిద్ధాంతాన్ని ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ నుండి కేంద్ర బిజెపి ప్రభుత్వం తొలగించిందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు పేర్కొన్నారు. భారతదేశాన్ని బిజెపి మూఢత్వంలోకి నెట్టి వేస్తుందని, విద్యారంగంలో మూఢత్వాన్ని ప్రతిఘటించాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో శాస్త్ర విజ్ఞానం వైపు నడిపించవలసిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజల చరిత్రను, స్వతంత్ర పోరాటాలను, కార్మిక ఉద్యమ చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని, నిజమైన ప్రజా చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి చరిత్ర గ్రంథాల నుండి పురావస్తు శాఖల రికార్డుల నుండి కేంద్ర ప్రభుత్వం తొలగించడం సరైంది కాదనీ మధు విమర్శించాడు. దేశం కోసం, ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చరిత్రలోనే వాస్తవాలను చెరిపి వేయడం ద్వారా తన సొంత చరిత్రను ప్రచారం చేసుకుంటూ ఉందని విమర్శించారు. ప్రజల పోరాటాలు, ప్రజల జీవన విధానం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతీయ చరిత్రను రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని మధు అన్నారు. నరేంద్ర మోడీ తన అధికారం కోసం దేశ సైన్యం ప్రాణాలను బలి తీసుకున్నడని అది మోడీ కుట్రలో భాగమే పుల్వామా ఉగ్ర దాడి అని కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ చేసిన విమర్శలు ఆరోపణలపై నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. సైన్యాన్ని బలిపీఠం ఎక్కించి వారు త్యాగాలను అధికారం కోసం బిజెపి వాడుకోవడం దేశ ద్రోహపూరితమైందన్నారు. సత్యపాల్ మాలిక్ చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేక మూవీ చేసిన దేశ వ్యక్తులకు చర్యలు తెచ్చుకునేందుకు సత్యపాల్ మాలిక్ పై సిబిఐ, ఐటి, ఈడి దాడులు చేయించడం హేయమైన చర్యగా సిఐటియు పేర్కొన్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం వైఫల్యాలను తప్పులను బయటపెట్టిన వారిపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న, విమర్శిస్తున్న వారిపై కేసులు పెట్టి వేధించటం ద్వారా మానవ హక్కుల పైన ప్రజాస్వామిక హక్కుల పైన బిజెపి కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలో దాడి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం ప్రజాస్వామిక లౌకిక శక్తులతో కలిసి కార్మికులు ఐక్యంగా పోరాడాలని మధు పిలుపు నిచ్చారు.

ప్రచార కార్యక్రమాలు....

కార్మిక హక్కుల పైన రాజ్యాంగం పైన బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే ఒకటి మేడే నుండి మే 30 సిఐటియు ఆవిర్భావ దినోత్సవం వరకు ప్రచార కార్యక్రమాలను చేస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ తెలిపారు. మే 1 నుండి కార్మిక పని కేంద్రాలు నివాస ప్రాంతాలు గ్రామాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయాలని, మేడే చరిత్ర, కార్మిక ఉద్యమ చరిత్రను వివరించే విధంగా మేడే సాంస్కృతిక వారోత్సవాలు జరుపుతున్నమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాన్ని కలుపుకొని గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి తెలియజేస్తామని ఏజే రమేష్ తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ, జిల్లా ఆఫీస్ బెరర్లు గద్దల శ్రీను, డి.వీరన్న, ఈసం వెంకటమ్మ కె.సత్య, సూరం ఐలయ్య, నాయకులు ఎస్ఏ.నబి, భూక్యా రమేష్, మొగిలి నరసింహారావు, చిలకమ్మ, అరుణ, సుశీల, దుర్గమ్మ తిరుపతి, ఝాన్సీ, భాష, కృష్ణ, నిమ్మల మధు, తదితరులు పాల్గొన్నారు.

25న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుక

- సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే
- నియోజక వర్గ స్థాయిలో నిర్వహణ



నవతెలంగాణ-అశ్వారావుపేట

టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 27ను పురస్కరించుకుని నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో ఈ నెల 25 వేడ ౹కలను నిర్వహించ నున్నారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సభా ఏర్పాట్లను పరిశీలించారు. నియోజక వర్గం స్థాయిలో 5 మండలాలు నుండి పార్టీ ప్రజా ప్రతినిధులు, కీలక నేతలు, పార్టీ ప్రతినిధులు ఈ వేడుకలు హాజరు కానున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట శివారులో 3 కి.మీ దూరంలో ఓ మండల స్థాయి ప్రజా ప్రతినిధి ఫాం ఆయిల్ వ్యవసాయ క్షేత్రంలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య నేతలకు పని విభజన చేసారు. వేడుకలకు హాజరయ్యే ప్రతినిధులకు చక్కని ఆతిథ్యం ఇవ్వాలని వారిని కోరారు. సభా వేదిక ఏర్పాటు, ప్రచార నిర్వహణ, భోజనం ఏర్పాట్లు వేర్వేరుగా కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయన వెంట పార్టీ అధికార ప్రతినిధి యు.ఎస్ ప్రకాశరావు, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల విజయవంతం చేద్దాం

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న అశ్వారావుపేటలో నిర్వహించే నియోజకవర్గం స్థాయి ఆవిర్భావం వేడుకలు విజయవంతం చేయాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పలు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు, తాడేపల్లి రవి, డేరంగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ 25 తేదీన మంగళవారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాలు జరగనున్నాయని, అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో కొత్తగూడెంలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలో ఏర్పాటుచేసిన పార్టీ పట్టణ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆచార్యులు, జడ్పిటిసి వాసుదేవరావు, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఇద్దరు మహిళలు మృతి

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మండల పరిధిలోని రాజపురం గ్రామంలో అన్నయ్య ఇంట్లో ఓ శుభకార్యానికి వెళ్ళిన చెల్లి పోతిన సూరమ్మ (57) గుండె పోటుతో మరణించింది. మరొకరు శాంతినగర్ గ్రామానికి చెందిన వలదాసి సరోజినీ (56) ఓ వివాహ శుభకార్యానికి బస్సులో వెళుతుండగా గుండెపోటుతో మరణించడంతో కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రెండు శుభకార్యాల్లో ఇద్దరు మహిళలు అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం గ్రామాల్లో విషాదచాయలు నెలకొన్నాయి. గుండె పోటు ఎక్కువగా అవుతున్న నేపథ్యంలో ప్రజలకు వ్యాయామ ఆరోగ్య సూత్రాలు గురించి వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించాలని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

100 కార్లతో నిరుద్యోగ నిరసన దీక్షకు..

నవతెలంగాణ-పాల్వంచ

నేడు ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ రేవంత్ రెడ్డి నిరుద్యోగ నిరసన దీక్షకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఎడవెల్లి కృష్ణ ఆధ్వర్యంలో పాల్వంచ కొత్తగూడెం నుండి సుమారు 100 కాళ్లతో బయలుదేరుతున్నామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ నిరసన దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ దీక్ష ప్రభుత్వానికి కనువిప్పు కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహచారి, చాంద్ పాషా, వెంకీ, శ్రీనివాసరావు, స్లోగాని మురళి, సూర్యకిరణ్, చంద్రగిరి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- కాంగ్రెస్ నాయకులు తాటి



నవతెలంగాణ-అశ్వారావుపేట

ఐకెపి వీఓఏల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాడుతామని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ప్రకటించారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట ఎండీఓ పూర్వ కార్యాలయం ప్రాంగణంలో సమ్మె చేస్తున్న వీఓఏలకు ఆదివారం ఆయన మద్దతు తెలిపారు. వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, ఎంపీటీసీలు వేముల భారతి, సత్యవరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పాలనపై అ'టెన్షన్'

- ప్రక్షాళనకు పూనుకున్న నూతన ఈవో
- సత్ఫలితాలు ఇస్తున్న నూతన సంస్కరణలు
- దిద్దుబాటు చర్యలతో మింగుడు పడని కొందరి ఉద్యోగులు
- ఈవో మార్పు కోరుతూ పైరవీలు



దిద్దుబాటు...!

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన కార్యనిర్వహణ అధికారిగా ఎల్.రమాదేవి బాధ్యతలు స్వీకరించాక ఆలయ ఆలనా పాలనలో పెను మార్పులు సంభవించాయి. దిద్దుబాటు చర్యలకు ఈవో పూనుకోవడంతో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. చాలా ఏళ్లుగా దేవస్థానంలో సరైన ఆలనా పాలన కొరవడటంతో ఆలయానికి చెందిన కొందరు ఉద్యోగులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగిపోయింది. ఇటీవల నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.రమాదేవి పాలనపై పూర్తి దృష్టి సారించి ముందుకు దూసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కొందరు ఉద్యోగుల అలసత్వం, అక్రమాలు, ఆలయానికి జరుగుతున్న నష్టం తెరపైకి వస్తుండడంతో ఈవో దిద్దుబాటు చర్యలకు పూనుకుంటున్నారు. ఇది నచ్చని కొందరు ఉద్యోగులకు ఈఓ ప్రక్షాళన చర్యలు మింగుడు పడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆలయంలో ఇటీవల ఉద్యోగుల అంతర్గత బదిలీలు జరిగాయి. ఆలయంలోని ఏఈవోలు ఇప్పటివరకు చూస్తున్న వివిధ బాధ్యతలను పూర్తిగా మార్పు చేశారు. వారానికి ఒకసారి వివిధ పనులను, రికార్డుల మెయింటెనెన్స్, వివిధ రకాల వస్తువులు తనిఖీ చేయడానికి నూతన కమిటీలను కూడా నియమించారు. ఔట్సోర్సింగ్ ఎంప్లాయిల బాధ్యతలు కూడా 15 రోజులకు ఒకసారి మార్పు చేసేలా చర్యలు తీసుకున్నారు. కళ్యాణ కట్టపై పూర్తి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కళ్యాణ కట్టలో కొందరు భక్తుల వద్ద నుంచి అధిక రేట్లు వసూలు చేస్తున్నట్లు ఈవో దృష్టికి వచ్చినట్లు సమాచారం. అందుకే అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. లడ్డూల తయారీలో కూడా నాణ్యత ఉండేలా చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. సీఆర్వో వ్యవస్థలో కూడా కొన్ని అవకతవకలు చోటు చేసుకున్నాయి అన్న అనేక విషయాలు వెలుగు చూసినట్లు తెలుస్తోంది. కాటేజీ నిర్వహణ లోప భూయిష్టంగా మారిందన్న విషయం ఈవో పసిగట్టినట్లు సమాచారం. అసలు ఇక్కడ మూడేళ్లుగా గుమస్తానే లేకుండా నిర్వహణ సాగిందన్న ప్రచారం ఉంది. ప్రచార శాఖలో కూడా కొన్ని అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న అంశం వెలుగు చూసినట్లు తెలుస్తోంది. ఇలా ఆలయ ఆలనా పాలన గాడి తప్పడంతో రాముని ఆదాయానికి భారీగా గండి పడుతున్నట్లు తెలుస్తోంది. అనేక అంశాలను ఈవో పరిశీలించిన తర్వాత దిద్దుబాటు చర్యకు ఉపక్రమించి తనదైన శైలిలో ఆలయ అభివృద్ధికి ఈవో ముందుకు సాగుతున్నట్లు సమాచారం. తమ తమ వ్యక్తిగత ఆదాయాలకు గండి పడుతోందన్న ఆలోచనతో కొందరు తెగ మధన పడుతున్నట్లు సమాచారం. తమకున్న పలుకుబడితో కొందరి సహకారంతో ఎలాగైనా నూతన ఈవోని ఇక్కడి నుంచి పంపించేందుకు చాప కింద నీరులా తమ ప్రయత్నాలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా నూతన ఈవో ఆలయ ఆదాయంపై కూడా దృష్టి సారించి...పలు రకాల సేవలను కూడా తెరపైకి తీసుకువచ్చారు. వేద ఆశీర్వచనం, తలంబ్రాల సేవ ద్వారా ఆలయానికి ఆదాయం చేకూరుతోంది. ఏడు రకాల సేవలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. తద్వారా ఆలయానికి ఆదాయం సమకూరి భక్తులకు మరిన్ని సేవ లందించే అవకాశం ఉంది. ఏదేమైనా నూతన ఈవో ఆలయం ఉద్యోగుల దిద్దుబాటు చర్యలపై సర్వత్ర చర్చనీయాంసంగా మారింది. ఇన్నాళ్లకైనా ఆలయ అభివృద్ధి గాడిలో పడుతుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



యువత క్రీడలపై దృష్టి సారించాలి

- సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్ కుమార్



నవతెలంగాణ-చర్ల

నేటి యువత క్రీడలపై మక్కువ పెంచుకొని చెడు మార్గాలకు దూరంగా ఉండాలని, సమాజ సేవను అలవర్చుకోవాలని సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్ కుమార్ అన్నారు. ఆదివారం పుంజుపల్లి 81 బెటాలియన్ క్యాంపులో జరిగిన వాలీబాల్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివాసి యువతలో సామాజిక స్పృహ కల్పించడంలో భాగంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. తొలుత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పుంజుపల్లి, వద్దిపేట, పూసగుప్ప, వెంకట చెరువు కందిపాడు గ్రామాలకు చెందిన ఆదివాసీలకు ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. అంతేగాక సుమారు 450 మంది ఆదివాసీ కుటుంబాలకు వ్యవసాయ పరికరాలైన గడ్డ పలుగు, పారాలను అందించి ఆదివాసీలు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

సీఆర్పిఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో ఒక్కరోజు పాటు జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఇవ్వాలి బాల్ పోటీల్లో పుసుగుప్ప ప్రథమ స్థానంలో నిలవగా ఉంజుపల్లి, బట్టి గూడెంలు ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకోవడం జరిగింది. ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ట్రోఫీకప్పు, రెండు వాలీబాల్, వాలీబాల్ నెట్, ద్వితీయ బహుమతి పొందిన పుంజుపల్లి క్రీడాకారులకు రూ.పదివేల నగదు ట్రోఫి కప్పు, రెండు వాలీబాల్, ఒక వాలీబాల్ నెట్టు, తృతీయ బహుమతి పొందిన బట్టి గూడెం క్రీడాకారులకు రూ.5000 నగదు బహుమతి, ట్రోఫీకప్పు, వాలీబాల్, వాలీబాల్ నెట్ క్రీడాకారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పూసుగుప్ప గుండి గోపాలకృష్ణ, ఉప సర్పంచ్, పి.సతీష్, సిఆర్పిఎఫ్ వైద్యులు బికే టోపో, అసిస్టెంట్ కమాండర్ వినాయక్ రంజాన్, పెద్ద ఎత్తున ఆదివాసీలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-పినపాక

మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ఉసిల్ల ముత్తమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.2 వేల నగదును సీతంపేట ఉప సర్పంచ్ నాగభూషణం చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండేరు వెంకటేశ్వర్లు, బండారు రాజయ్య, కొండేరు కృష్ణమూర్తి, వార్డ్ నెంబర్లు గుడి కందుల మంగతాయారు, పూస నవ్య గ్రామ అధ్యక్షుడు గుండారపు రాంబాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ సంతోష్, దుర్గారావు పాల్గొన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మద్యం మత్తులో పురుగు మందు తాగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం దబ్బనూతుల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..దబ్బనూతుల గ్రామానికి చెందిన సోంది చిన్న వీరయ్య మద్యానికి బానిసై ప్రతి రోజు మద్యం సేవించేవాడు. అదే క్రమంలో ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో వీరయ్య ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో మద్యం మత్తులో ఇంట్లో ఉన్న పురుగుమందు తాగాడు. ఆ సమయంలో గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కాగా కుటుంబ సభ్యులు భద్రాచలం తరలించి వైద్య పరీక్షలు అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపాడు.

భారీ వర్షం...

- ధ్వంసం అయిన ఇల్లు
- నేల పాలైన పంట
- నిలిచిన బొగ్గు ఉత్పత్తి
- అంధకారంలో ఏజెన్సీ



మణుగూరు



చర్ల



దుమ్ముగూడెం



ఆళ్ళపల్లి/గుండాల



కరకగూడెం

నవతెలంగాణ-మణుగూరు

గత రెండు రోజులుగా మణుగూరు సబ్ డివిజన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్ర, శనివారాలలో గాలి దుమారాలతో కూడిన భారీ వర్షం కురవడంతో ఇండ్ల రేకులు గాలికి లేచిపోయాయి. పగిడేరులో ఉప సర్పంచ్ దామల్ల దయాకర్, గొల్ల కొత్తూరులోని మోహిన్ పాషా ఇల్లు ధ్వంసం అయినాయి. అర్ధరాత్రి ఇల్లు పైకప్పు లేచిపోవడంతో ప్రజలు ఇబ్బంది గురయ్యారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్లో గడదేశి శంకర్ ఇంటిపై రాత్రి వీచిన భీకర గాలుల కారణంగా వేప చెట్టు విరిగి రేకుల షెడ్డు పై పడింది రేకులు ధ్వంసమయ్యాయి. శుక్రవారం దమ్మక్కపేట గ్రామం పంచాయతీలో చిక్కుడు గుంట గ్రామంలో మాటూరి రామచంద్రరావు ఇంటిపై కరెంటు వైర్లు తెగిపోవడంతో కాలి బూడిదయింది. మండలంలో గాలి దుమారం వలన చేతికి వచ్చిన వరి పంట నేల పాలయింది. మండలంలో సుమారు 300 ఎకరాలలో వరి పైరు గాలి దుమారం వర్షంతో నేలకొరిగింది. దీని కారణంగా రైతులు కన్నీరు మున్నీరై బాధపడుతున్నారు. కల్లాలలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. గాలి దుమారం కారణంగా భారీ వక్షాలు విరిగి రోడ్డుకి అడ్డంగా పడ్డాయి. శనివారం రాత్రి నుండి ఆదివాసి గ్రామాలలో విద్యుత్తు పూర్తిగా నిలిచిపోయింది. వర్షం కారణంగా సింగరేణి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. రోజుకు మూడు వేల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సిన మణుగూరు సింగరేణి యాజమాన్యం గత రెండు రోజులుగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయిందని సింగరేణి అధికారులు తెలిపారు.

అకాల వర్షం అన్నదాత...అతలాకుతలం

చర్ల : వాతావరణంలో ఏర్పడిన పెను మార్పులతో భద్రాచలం నియోజకవర్గంలో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం తెల్లవారుజామున కురవడం వల్ల కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం మిర్చి తడిసి ముద్దయ్యాయి. మార్చి, ఏప్రిల్ నెలలో కురుస్తున్న అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మిర్చి కళలలోకి వర్షపు నీరు చేరి మిరపకాయలు తడిసి ముద్ద అవుతున్నాయి. దీనివల్ల మిర్చి రంగు మారి నాణ్యత కోల్పోతుంది. ఈ కారణం వల్ల బహిరంగ మార్కెట్లో రంగు మార్చిన మిర్చి పెద్దగా రేటు పలకదని రైతులు వాపోతున్నారు. రబి సీజన్లో సాగు చేసిన వరి పంటను కోసి ధాన్యం కళ్లలో ఆర పెట్టారు. అకాల వర్షం కారణంగా కల్లాలలో ఆరబెట్టిన ధాన్యం కూడా తడిసి ముద్దైంది. రెండు నెలల్లో వచ్చిన అకాల వర్షాల వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

నేలకొరిగిన భారీ వృక్షాలు, పడి పోయిన విద్యుత్ స్తంభాలు

దుమ్ముగూడెం : మండలంలో ఆదివారం తెల్లవారుజామున భయానకంగా గాలి వాన దుమారంతో భీభత్సం సృష్టించింది. మెరుపులు, ఉరుములతో వచ్చిన గాలి వానకు మండల ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. గాలి దుమారానికి పలు చోట్ల భారీ వృక్షాలతో పాటు విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. ఈ ఏడాది యాసంగి సాగు చేసిన రైతులు సైతం తలలు పట్టుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజామున ఇంటి పై కప్పులు లేచి పోయే విదంగా గాలి వాన భీభత్సం సృష్టించింది. గాలి వానతో పలు చోట్ల ప్రదాన రహదారుల వెంబడి ఉన్న భారీ వృక్షాలతో పాటు దుమ్ముగూడెం గ్రామంలో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగాయి. సీతానగరం గ్రామంలోని ముక్కెర శ్రీను ఇంటి సమీపంలో ఉన్న భారీ వృక్షం గాలి దుమా రానికి ఇంటి పై పడి పోతుందేమోనని రాత్రి నిద్ర లేకుండా జాగారం చేసినట్లు నవతెలంగాణకు తెలిపాడు.

గ్రామ పంచాయతీలో గౌరవరం గ్రామానికి చెందిన శీలం రాజేష్‌కు సంబంధించిన మూడు ఆవులు, శీలం కన్నయ్యకు సంబంధించిన ఒక ఆవు, సున్నం సమ్మయ్య సంబంధించిన ఒక ఆవు, తాటి గంగరాజు సంబంధించిన ఒక ఆవు మొత్తం ఆరు ఆవులు మరణించడం జరిగింది. ఇవి ఉదయం కురిసిన వర్షానికి పిడుగు పడి చనిపోయాయా లేక మరేదైనా కారణమా తెలియదు కానీ సమీప అడవి ప్రాంతంలో చనిపోయి ఉన్నాయి.

తలలు పట్టుకుంటున్న యాసంగి రైతులు : ఈ ఏడాది యాసంగి సాగు చేసిన రైతులు అకాల వర్షాలకు, గాలి వాన భీభత్సానికి తలలు పట్టుకుంటున్నారు. వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో గాలా వానతో వరి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, కోతలకు సిద్ధంగా ఉన్న వరి నేల వాలడంతో పాటు తీవ్రంగా నష్టం పోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పాటు మిర్చి రైతులు సైతం గాలి వానకు తీవ్రంగా నష్ట పోయామని వాపోతున్నారు. ఈ ఏడాది సాగులో లాభాలు వస్తాయని ఆశించిన మండల రైతులకు నిరాశ మిగిలింది అనే చెప్పవచ్చు.

మామిడి రైతులకు తీరని నష్టం

టేకులపల్లి : మండలంలోని పలు గ్రామాలలో కురుస్తున్న అకాల వర్షాలు, వీచిన గాలి దుమ్ముతో మామిడి పంట నేలపై పడిపోవడంతో రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆదివారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గంగారం, సంపత్ నగర్, చింతోనిచిలక, మేళమడగు తదితర గ్రామాలలో వీచిన గాలితో మామిడికాయలు కింద పడి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రైతులను ప్రభుత్వము గుర్తించి నష్టపరిహారం చెల్లించి, ఖరీఫ్ సీజన్లో సబ్సిడీ పద్ధతిలో అన్ని రకాల విత్తనాలు రైతులకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉమ్మడి మండలంలో వడగండ్లతో వర్షం

ఆళ్ళపల్లి/గుండాల : అన్నదాతపై ప్రకృతి కన్నెర్ర చేసింది. దాంతో గత రెండు రోజులుగా రాత్రి సమయాల్లో ఆళ్ళపల్లి, గుండాల మండలాల్లో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో ఉమ్మడి మండలంలోని రైతులకు భారీ నష్టం జరిగింది. శుక్రవారం రాత్రి భారీగా వీచీన ఈదురు గాలులకు మామకన్ను గ్రామం ఆళ్ళపల్లి నడుమ అడవిలో చెట్టు విరిగి విద్యుత్ స్తంభాలపై పడడంతో ఐదు స్తంభాలు విరిగిపడ్డాయి. దాంతో ఆళ్ళపల్లి మండలంలో రాత్రంతా అంధకారం నెలకొంది. శనివారం ఉదయం స్థానిక విద్యుత్ శాఖ ఏఈ రమేష్ బాబు తమ సిబ్బందితో వెంటనే మరమ్మతు పనులు చేపట్టడంతో సమస్య పరిష్కారం అయ్యింది. రంజాన్ పండుగ రోజు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆళ్ళపల్లి, మర్కోడు గ్రామంలో పలువురు ముస్లింలు నిరాశ పడ్డారు. అలాగే శనివారం రాత్రి భారీగా వీచిన ఈదురు గాలులకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతులు చాలా నష్టపోయారు. ఓ ఇంటి రేకులు లేచి పడ్డాయి. అలాగే గుండాల మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామం కృష్ణ అనే రైతుకు చెందిన పాడిపశువు శనివారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతి చెందింది. అలాగే ఉమ్మడి మండలంలో కిన్నెరసాని, జల్లేరు, ఏడుమెలకలవాగు, కోడెల తదితర వాగులలో వరదనీరు మోస్తరుగా పారింది. రెండు మండలాల్లో అధికారులు ధ్వంసమైన పంటలను పరిశీలించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

అకాల వర్షం...అన్నదాత ఆగమాగం

కరకగూడెం : మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చి పడ్డ గాలి, వర్షం తీవ్ర బీభత్సాన్ని సృష్టించింది. అనుకోని వానతో రైతులు ఆగమాగమయ్యారు. మండలంలో కొన్ని చోట్ల వారి పంట నేలవాలగా, కొన్ని చోట్ల కల్లాల్లోని మిర్చి తడిసి ముదాయింది. సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం భారీ వర్షానికి తడిసి ముద్ద అయ్యాయి అని రైతులు వాపోయారు. దుమ్ము, దూళితో కూడిన గాలి వానకు పలు గ్రామాల్లో పూరి గుడిసెలు, రేకుల ఇళ్లు నేలమట్టమయ్యాయి. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడడంతో తీగలు తెగి విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులపై ఇరువైపులా భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

జియో బీపీ పెట్రోల్ బంకును ప్రారంభించిన రేగా

నవతెలంగాణ-బూర్గంపాడు

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జియో బీపీ పెట్రోల్ బంకును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, రేగా కాంతారావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత నిర్వాహకులు రేగా కాంతారావుకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకును సేవలను వాహనా దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రోత్సాహక బహుమతులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఐటీసీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్, మాజీ అధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, ఐటీసి కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, సొసైటీ మాజీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆవుల రామాంజిరెడ్డి, జియో పెట్రోల్ బంక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





గ్రామీణ పంజాబ్‌లో మూస పద్ధతులను బద్దలు కొడుతున్నారు. బాలికలకు సాధికారత కల్పిస్తున్నారు. దాని కోసమే రౌండ్‌గ్లాస్ ఫౌండేషన్ అనే సంస్థ 'వన్ గర్ల్ వన్ ఫుట్‌బాల్'ను స్థాపించారు. ఇది గ్రామీణ పంజాబ్‌లోని యువతకు, ముఖ్యంగా బాలికలకు సంపూర్ణమైన విద్య, ఆరోగ్యం సాధించడానికి అవసరమైన వాతావరణాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఓ అమ్మాయి.. ఓ ఫుట్‌బాల్..

పంజాబ్‌లోని బోర్ గ్రామానికి చెందిన బల్జిందర్ కౌర్ అనే 13 ఏండ్ల అమ్మాయి ఆటల్లోకి ప్రవేశించడానికి, ఫుట్‌బాల్ బూట్ లేస్‌లను బిగించడానికి పాఠశాల అయిపోయిన తర్వాత నేరుగా శిక్షణా మైదానానికి వెళుతుంది. కౌర్... గ్రామీణ పంజాబ్‌లోని బాలికల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేసే రౌండ్‌గ్లాస్ ఫౌండేషన్ స్థాపించిన 'ఒక అమ్మాయి, ఒక ఫుట్‌బాల్' ఆధ్వర్యంలో శిక్షణ పొంది జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫుట్‌బాల్ ఆడుతోంది. సెప్టెంబర్ 2022లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం 6 నుండి 16 ఏండ్ల మధ్య వయసు గల బాలికలకు ఫుట్‌బాల్ శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కోచ్ ఇంటింటికీ తిరిగి

ఎన్‌జీఓ బృందం, కోచ్ కలిసి తమ అమ్మాయిలను ఫుట్‌బాల్ శిక్షణకు పంపించేలా వారి తల్లిదండ్రులను ఒప్పించేందుకు స్థానిక పంచాయతీతో కలిసి గ్రామంలో అనేక అవగాహన సెషన్‌లను నిర్వహించారు. అప్పట్లో వారు ఇంటింటికీ సందర్శించారని కౌర్ గుర్తుచేసుకుంది. "మా కోచ్ మా ఇంటికి వచ్చారు. శిక్షణా సెషన్‌లను చూడటానికి నన్ను పంపించమని ఆమె నా తల్లిదండ్రులను ఒప్పించింది. ప్లేగ్రౌండ్‌కి వెళ్లి ఇతర పిల్లలు ఆడుకోవడం చూసిన తర్వాత నా శిక్షణను కొనసాగించాలని నిర్ణయించుకున్నాను. అది నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం" అని కౌర్ అంటుంది.

మొదటి దశలు

విద్య, ఆరోగ్యం, స్థిరమైన పరిష్కారాల ద్వారా గ్రామీణ పంజాబ్‌లో సంపూర్ణ వాతావరణాన్ని నిర్మించడానికి 2018లో సన్నీ (గురుప్రీత్) సింగ్ ద్వారా రౌండ్‌గ్లాస్ ఫౌండేషన్ స్థాపించబడింది. ఫౌండేషన్ పంజాబ్‌లోని పిల్లలు, యువతలో క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ పంజాబ్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. ఫలితంగా నాణ్యమైన శిక్షణ, పోటీ అనుభవాన్ని అందించే 148 క్రీడా కేంద్రాలను పంజాబ్ అంతటా ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు ఇది హాకీ, ఫుట్‌బాల్, టెన్నిస్ వంటి క్రీడలలో 4,800 కంటే ఎక్కువ మంది పిల్లలను భాగస్వామ్యం చేసింది.

తల్లిదండ్రులు ఇష్టపడలేదు

"మా స్పోర్ట్స్ ప్రోగ్రామ్ ప్రారంభించినపుడు బాలికల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉండేది. ఆ సమయంలోనే మేము 'ఒక అమ్మాయి-నిర్దిష్ట స్పోర్ట్స్' ప్రోగ్రామ్‌ని రూపొందించాలనుకున్నాం" అని చౌలా చెప్పారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా ఫౌండేషన్ గత ఏడాది స్పోర్ట్స్ పంజాబ్ చొరవతో వినూత్నమైన 'వన్ గర్ల్ - వన్ ఫుట్‌బాల్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదట్లో బాలికలు, వారి కుటుంబాలు దీనిపై ఆసక్తి చూపలేదు. అందుకే ఫౌండేషన్ ముందు వారిలో ఆసక్తి కలిగించే కృషి చేసింది. "ఆడుకోవడానికి అనువైన మైదానం లేకపోవడంతో తల్లిదండ్రులు తమ అమ్మాయిలను పంపడం లేదు. ఎందుకంటే చాలా ఆట స్థలాలు గ్రామాల పొలిమేరల్లో ఉన్నాయి" అని ఆయన చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఫౌండేషన్ పాఠశాలలు ముగిసిన తర్వాత వారి ఆట స్థలాలను ఉపయోగించుకునేలా ఒప్పించారు. "ఇది తల్లిదండ్రులలో నమ్మకాన్ని, అమ్మాయిల్లో పరిచయాన్ని పెంచింది. కొంతకాలం తర్వాత బాలికల భాగస్వామ్యం 3శాతం నుండి 45శాతానికి పెరిగింది" అని చౌలా చెప్పారు.

లింగ అవరోధాన్ని అధిగమిస్తూ...

రాష్ట్ర స్థాయిలో ఆడిన కౌర్ ఇప్పుడు ప్రొఫెషనల్ ప్లేయర్‌గా మారాలని, అంతర్జాతీయంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షిస్తోంది. "ఇది ఒక అభివృద్ధి కార్యక్రమం. గ్రామీణ పంజాబ్‌లోని లింగ అవరోధాన్ని ఛేదిస్తూ ఆడపిల్లలు బయటకు వచ్చి ఆడుకునేలా ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. తమ అమ్మాయిలు బయటకు వెళ్లి ఆడుకోవడానికి అనుమతించేలా తల్లిదండ్రులను ప్రేరేపించడం మా లక్ష్యం. ఇది అమ్మాయిల్లో నాయకత్వం, జట్టుకృషి, క్రమశిక్షణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. వారి భవిష్యత్‌ను వారే నిర్మించుకునే అవగాహనను కల్పిస్తుంది" అని రౌండ్‌గ్లాస్ ఫౌండేషన్‌లో నాయకుడు విశాల్ చౌలా చెప్పారు.

చదువుకు అంతరాయం లేకుండా...

ప్రస్తుతం ఫౌండేషన్ పంజాబ్‌లోని మోగా, రోపర్, లూథియానా, ఫతేఘర్ సాహిబ్‌లోని 47 గ్రామాలలో 818 మందికి పైగా బాలికలకు శిక్షణనిస్తోంది. ఈ కార్యక్రమం కింద ప్రతి అమ్మాయికి ఫుట్‌బాల్ ఆడేందుకుఅవసరమైన పరికరాలు, శిక్షణ కోసం కోచ్‌ను అందుబాటులో ఉంచారు. ప్రతి గ్రామంలో ఒక జట్టుకు శిక్షణ ఇవ్వడానికి ఇద్దరు కోచ్‌లు ఉంటారు. ప్రతి జట్టులో 11 నుండి 17 మంది ఉండొచ్చు. ఈ ఫౌండేషన్ 15 మంది శాశ్వత కోచ్‌లను నియమించింది. అయితే స్వచ్ఛంద కోచ్‌ల సంఖ్య కాలానుగుణంగా మారుతుంది. అమ్మాయిల చదువులకు అంతరాయం కలగకుండా పాఠశాల అయిపోయిన తర్వాత శిక్షణా ఇస్తారు. పరీక్షల సమయంలో శిక్షణ తాత్కాలికంగా ఆపేస్తారు. "ఈ శిక్షణ బాలికలు క్రీడలను వృత్తిగా చేపట్టేందుకు లేదా కోచింగ్, రిఫరీ, స్పోర్ట్స్ న్యూట్రిషన్ వంటి అనుబంధ వృత్తిలో చేరేందుకు సహాయం చేస్తుంది" అని చౌలా చెప్పారు.

మారుతున్న ఆలోచనలు

ఘవడ్డి గ్రామానికి చెందిన అమన్‌దీప్ అనే 15 ఏండ్ల బాలిక మాట్లాడుతూ ఇప్పటివరకు తన ప్రయాణం చాలా సులభంగా సాగిందనీ, అయితే చాలా మంది అమ్మాయిల తల్లిదండ్రులను ఒప్పించడం చాలా కష్టమైన పని అని ఆమె గుర్తు చేసుకున్నారు. "మా బంధువులు వచ్చి మా తల్లిదండ్రులతో ఇంటి పనులు చేయడానికి, పెండ్లి చేసుకొని అత్తారింటి వెళ్ళడానికే అమ్మాయిలు పుట్టారని, అందుకే మమ్మల్ని ఆడుకోనివ్వకూడదని చెప్పేవారు". అయితే ఆమె తన కోచ్ సందీప్ గురించి మాట్లాడుతూ. "ఇంటింటికీ వెళ్లి మా తల్లిదండ్రులను ఒప్పించాడు. అతను మా బాధ్యత తీసుకున్నాడు. అతను మమ్మల్ని చూసుకుంటాడని, మాలో ఎవరికీ ఏమీ జరగదని మా తల్లిదండ్రులతో చెప్పాడు" అంటూ ఆమె గుర్తుచేసుకుంది.

సాధికారత కల్పనకు...

ఫుట్‌బాల్‌పై ఉన్న అపారమైన ప్రేమతో సందీప్ అక్కడి అమ్మాయిల జీవితాలను మార్చాలని, క్రీడ ద్వారా బాలికలకు సాధికారత కల్పించాలనుకున్నాడు. "అమ్మాయిలు ఏమీ చేయలేరని చాలామంది భావిస్తారు. కానీ నేను ఎక్కువ మంది అమ్మాయిలను మైదానంలోకి తీసుకురావాలని అనుకుంటున్నాను. రౌండ్‌గ్లాస్ ఫౌండేషన్‌తో అనుబంధం ఏర్పడిన తర్వాత మా గ్రామంలోని 35 మంది అమ్మాయిలను ఫుట్‌బాల్ ఆడేందుకు ప్రోత్సహించాను" అని ఆయన చెప్పారు.

సానుకూల మార్పు...

ముస్తఫాబాద్ గ్రామానికి చెందిన వాలంటీర్ కోచ్ అయిన హర్మన్‌జోత్ కౌర్ తన గ్రామం నుండి ప్లేగ్రౌండ్‌లోకి అడుగుపెట్టిన మొదటి అమ్మాయి. తన కష్టాలను ఇలా వివరించింది. "మొదట్లో నా తల్లిదండ్రులను ఒప్పించడం చాలా కష్టమైంది. కానీ చివరికి ఒప్పించగలిగాను. నేను గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేయడం చూసి, నా వయసు అమ్మాయిలు ఆడేందుకు ప్రేరేపించబడ్డారు. యువతులను ప్రోత్సహించడం, శిక్షణ ఇవ్వడం కొనసాగించగలిగినందుకు నేను గర్వంగా, సంతోషంగా ఉన్నాను. తద్వారా వారు ఫుట్‌బాల్ ప్రపంచంలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకోగలుగుతారు" అని చెప్పింది. గ్రామీణ ప్రాంతాల బాలికల్లో క్రీడల పట్ల వచ్చిన సానుకూల మార్పును చూశాయని ఆమె జతచేస్తుంది. ప్రస్తుతం చాలా మంది బాలికలు తమ పాఠశాలల్లో చురుకుగా ఫుట్‌బాల్ ఆడుతున్నారని, పాఠశాల సమయానికి మించి తమ అభ్యాసాన్ని కొనసాగించడంలో ఫౌండేషన్ వారికి సహాయపడుతుందని ఆమె చెప్పారు.



లింగ వివక్షకు సవాలు

ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 1,800 మంది బాలికలను ప్రోగ్రామ్‌లో చేర్చుకోవాలని ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. పంజాబ్‌లోని రెండు లేదా మూడు గ్రామాల్లో క్రీడా కేంద్రాలను ప్రారంభించాలని కూడా యోచిస్తోంది. ఇందులో హాకీ, టెన్నిస్, కబడ్డీ, వాలీబాల్ వంటి ఇతర ఆటల్లో కూడా శిక్షణ ఉంటుంది. మొదటి కేంద్రం మే మధ్యలో ఫతేగర్ సాహిబ్‌లో ప్రారంభించబడుతుందని చౌలా అన్నారు. "ఫుట్‌బాల్ గేమ్ పంజాబ్‌లో క్రీడా సంస్కృతిని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. బాలికలకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుంది. ఇది మైదానంలో నైపుణ్యాలను, విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, లింగ వివక్షను సవాలు చేయడానికి, అడ్డంకులను అధిగమించడానికి వారికి ఒక వేదికను కూడా అందిస్తుంది. క్రీడల ద్వారా బాలికలకు సాధికారత కల్పించి, మరింత సమగ్రమైన, సమానమైన ప్రపంచాన్ని సృష్టించగలం" అని చౌలా చెప్పారు.

అబ్బాయిలు ఎగతాళి చేస్తారు

తల్లిదండ్రులు తమ అమ్మాయిలు క్రీడా దుస్తులను ధరించేందుకు మద్దతు ఇస్తున్నారు. అయితే గ్రామంలోని వారి మగవారి నుండి అనేక మాటలు భరించాల్సి వస్తుందన్నారు. పురుషుల ఆధిపత్య క్రీడ ఆడటం వారికి చాలా సవాలుగా ఉందన్నారు. ఫుట్‌బాల్ ఆడుతున్నందుకు గ్రామంలోని చాలా మంది అబ్బాయిలు తమను ఎగతాళి చేస్తారని కౌర్ గుర్తుచేసుకుంది. "మాకు ఏమీ తెలియదని, 'ఫుట్‌బాల్ పురుషుల క్రీడ, మీరెందుకు ఆడుతున్నారు' అని వారు అంటున్నారు. కానీ మేమంతా అలాంటి మాటలకు కుంగిపోము" అని ఆమె అంటుంది.



కోచ్‌తో ఫుట్‌బాల్ టీమ్

తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి

(మొదటిపేజీ తరువాయి)

మార్కెట్ కమిటీలే భరించాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా అకాల వర్షాలు, పిడుగుపాటు వల్ల పంట నష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలనీ, నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రు.40వేలకు పైగా పెట్టుబడి పెట్టి పండించిన పంటలకు కోతల సమయంలో అకాల వర్షాల వల్ల పంటలకు నష్టం వాటిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కొనుగోళ్లకు నిరాకరిస్తున్నారనీ, తూకం వేయడానికి తేమను సాకుగా చూపి కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. తరుగు తీయడం, బిల్లుల్లో కోతలు పెట్టడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని తులిపారు.గతేడాది, అంతకుముందు సంవత్సరం ఏటా రు.500 కోట్ల కుంభకోణం జరిగినట్లు విచారణలో బయటపడిందని గుర్తుచేశారు. నల్లగొండ,సూర్యాపేట, మెదక్, వరంగల్ జిల్లాల్లో గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున వర్షం పడిందని తెలిపారు. వరి, పండ్ల తోటలు దెబ్బతిన్నాయనీ, జీవాలు చనిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టం వివరాల సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత వానాకాలం 90లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి, 62లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసి అ కేంద్రాలను ఎత్తివేశారని తెలిపారు. యాసంగిలో కూడా ఇప్పటి వరకు కొనుగోళ్ల ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారనీ, మార్కెట్‌కు వచ్చిన ధాన్యానికి వర్షం నుంచి రక్షణ కల్పించే పరికరాలు రైతులకు అందుబాటులో ఉంచాలనీ, తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు ఆందోళనకు దిగకముందే ప్రభుత్వం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

నాలుగేండ్లలో 385క్రిమినల్ కేసులకు మంగళం

(మొదటిపేజీ తరువాయి)

జయంతి, వినాయక చవితి పండుగలకు సంబంధించిన కేసులు కూడా వీటిలో ఉన్నాయి. ఉపసంహరించుకోవడానికి అనువైనవి కావంటూ ప్రాసిక్యూషన్, న్యాయ మంత్రిత్వ శాఖ అభ్యంతరం చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం అక్టోబర్‌లో 34 కేసులు వెనక్కి తీసుకుంది. హిందూ జాగరణ వేదిక, శ్రీరామసేన నాయకులపై నమోదైన కేసులను కూడా ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అనేక కేసులు న్యాయస్థానాల్లో పదేండ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్నాయని, అందుకే వీటిని ఉపసంహరించుకున్నామని హోం మంత్రి జ్ఞానేంద్ర తెలిపారు. జనవరి 2020, 2023 మధ్య నమోదైన 105 విద్వేషపూరిత ప్రసంగాల కేసుల్లో 55 కేసులో ఒక్క బెంగళూరు నగరంలో నమోదైనవే.

రైలు..దిగులు..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల మీదుగా కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడెం వరకు నిర్మించాలనేది ప్రతిపాదన. ఇప్పటికే గూగుల్ మ్యాప్ ఆధారంగా సర్వే చేపట్టారు. నేలకొండపల్లి వరకు గతంలోనే ఈ సర్వే పూర్తి చేశారు. తాజాగా ఖమ్మం రూరల్ మండలంలో చేపట్టిన సర్వేను సీపీఐ(ఎం), సీపీఐ, ఇతర రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ సిబ్బందిని అడ్డుకున్నారు. ముత్తగూడెం, పల్లెగూడెంలో సర్వే సిబ్బందిని వెనక్కి పంపారు.

భూములకు ముప్పు

పవర్‌ప్లాంట్, సిమెంట్ కంపెనీల కోసం వేస్తున్న ఈ రైల్వేలైన్ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోనున్నారు. ప్రజలు చెమటోడ్చి, పైసా పైసా కూడబెట్టి నిర్మించుకున్న వందలాది ఇండ్లు, ముత్తగూడెం, ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి రెవెన్యూలో వెంచర్లు, ప్లాట్లు రైలుమార్గంలో కొట్టుకుపోనున్నాయి. ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం ఏదులాపురం పెట్రోల్ బంక్ సమీపంలోని కోటి ధాబా, ఆదిత్య టౌన్‌షిప్, వెంకటాద్రినగర్, ఆటోనగర్, మద్దులపల్లి అగ్రికల్చర్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో రూ.కోట్ల విలువ చేసే అనేక ఇండ్లు, ప్లాట్లు, భూములు పోనున్నాయి. బహిరంగ మార్కెట్లో గజం విలువ రూ.10వేల పైమాటే ఉన్నా రిజిస్ట్రేషన్ విలువపై మూడంతలు ఇచ్చినా రూ.4వేలలోపే ప్రభుత్వం లెక్కలు కడుతుంది. ఎకరం రూ.3 కోట్లకు పైగా విలువ చేసే భూములకు రూ.30లక్షల లోపే చెల్లిస్తానంటోంది. నూతనంగా వేసిన డీటీసీపీ లేఅవుట్ వెంచర్ల యజమానుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. గ్రీన్‌బెల్ట్, మార్టుగేజ్‌లు, 60 అడుగుల వెడల్పు రోడ్లతో ఎకరం భూమిలో 18లోపు ప్లాట్లే అయ్యాయి. ఇప్పుడు ఈ రైల్వేలైన్‌తో అక్కడి రిజిస్ట్రేషన్ విలువపై మూడింతలు అధికంగా ఇస్తే గజం రూ.3వేల వరకే పలికే అవకాశం ఉంది. పై పెచ్చు 300 ఫీట్ల వెడల్పుతో వేసే ఈ రైల్వేలైన్ వల్ల దానికి ఇరువైపులా మరో వంద అడగుల మేర ఎటువంటి నిర్మాణాలున్నా నిరుపయోగంగా మారనున్నాయి. వీటికి ప్రభుత్వం నుంచి ఎటువంటి పరిహారం అందే అవకాశం లేదు. దీంతో బిల్డర్లు, ఇండ్ల యజమానులు, నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇండ్లు కొంటరో.. లేదోనని భయం

లక్ష్మణ్- న్యూ బిల్డర్- వెంకటాద్రినగర్- ఏదులాపురం

కొత్తగా మేము కడుతున్న ఇండ్ల సమీపం నుంచి రైల్వేలైన్ కోసం మార్కింగ్ చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సుతారి పనిచేసుకుని ఇప్పుడిప్పుడే బిల్డర్లుగా మారాం. ఒకటి, రెండు ఇండ్లు నిర్మించి అమ్ముకుంటున్నాం. ఇప్పుడీ రైల్వేలైన్ మేము కొత్తగా కట్టే ఇండ్ల దగ్గరి నుంచి పోనున్నాయి. వాటిని కొంటారో లేదోనని భయంగా ఉంది. రైల్వేలైన్ కింద ఇండ్లు పోవట్లేదు కాబట్టి పరిహారం కూడా రాదు. మా పరిస్థితి ఏంటో అర్థం కావట్లేదు.

అలైన్‌మెంట్ మార్పుకు కృషి చేస్తా..

నామ నాగేశ్వరరావు- ఖమ్మం ఎంపీ

ఈ రైల్వేలైన్ వల్ల అనేక మంది నిర్వాసితులుగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే రోడ్ల విస్తరణ, జాతీయ ప్రాజెక్టుల కోసం వేలాది ఎకరాల భూములు జిల్లా నుంచి సేకరించారు. కొత్తగా ఈ రైలుమార్గంతో ప్రజలు ఇబ్బంది పడతున్నారనే విషయాలను తెలియజేస్తూ.. రైల్వేమంత్రికి లేఖ రాసిన. అలైన్‌మెంట్ మార్చేందుకు కృషి చేస్తాను. నిర్వాసితుల పక్షాన పోరాడుతాను.

ఖలిస్తానీ వేర్పాటువాద నేత అమృత్‌పాల్ సింగ్ అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. అతని కోసం పంజాబ్ పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆదివారం ఉదయం మోగా పోలీసులు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న అమత్‌పాల్‌ను అస్సాంలోని డిబ్రూగఢ్ జైలుకు తరలించనున్నారు. ప్రస్తుతం అదే జైల్లో అతడి అనుచరులు కూడా ఉన్నారు. అయితే అమృత్‌పాల్ అరెస్టుపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. అమృత్‌పాల్ స్వయంగా పోలీసులకు లొంగిపోయినట్టు కథనాలు వెలువడుతున్నాయి. ఈ కథనాలను పంజాబ్ పోలీసులు ఖండించారు. మార్చి 18న పోలీసులకు చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నప్పటి నుంచి పోలీసులు అతని కోసం గాలిస్తున్నారని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుఖ్‌చైన్ సింగ్ గిల్ తెలిపారు. పంజాబ్ పోలీసుల అన్ని విభాగాలు సమన్వయంతో అతని కోసం గాలించాయని, ప్రతి కదలికను ట్రాక్ చేశాయని చెప్పారు. దీంతో రోడ్ గ్రామంలో అమత్ పాల్ ఉన్నట్లు నిర్దిష్ట సమాచారం వచ్చిందని అన్నారు. అమృత్‌సర్ పోలీసులు, పంజాబ్ ఇంటెలిజెన్స్ విభాగాల సంయుక్త బందం గ్రామాన్ని చుట్టిముట్టిందని, భారీగా భద్రతా బలగాలను మోహరించామని చెప్పారు. అతను గురుద్వారా లోపల ఉన్నందున ..

ఆ స్థలం పవిత్రత దష్ట్యా పోలీసులు లోపలికి ప్రవేశించలేదని అన్నారు. దీంతో తప్పించుకునేందుకు అవకాశం లేకపోవడంతో అమత్‌పాల్ సింగ్ గురుద్వారా నుండి బయటికి వచ్చిన వెంటనే అరెస్ట్ చేశామని స్పష్టం చేశారు. పోలీసులు అరెస్టు చేశామని చెబుతుండగా.. రోడెవాల్ గురుద్వారాలోని జ్ఞానీ జస్బీర్ సింగ్ మాత్రం భిన్నంగా చెబుతున్నారు. శనివారం రాత్రి అమృత్‌పాల్ గురుద్వారాకు వచ్చాడని, తాను ఎక్కడ ఉన్నదీ పోలీసులుకు అతనే స్వయంగా ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడని అన్నారు. ఆదివారం గురుద్వారాలో ప్రార్థనల అనంతరం ఉదయం 7 గంటలకు లొంగిపోనున్నట్టు వెల్లడించారన్నారు. ఉదయం 7గంటల సమయంలో ఇంటెలిజెన్స్ ఐజీ నేతత్వంలోని పోలీసులు అక్కడకు చేరుకొని అరెస్టు చేసి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

హాజరై మాట్లాడారు. ఒవైసీ అజెండాపై సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని విమర్శించారు. మజ్లిస్ అంటే తమకు భయం లేదని చెప్పారు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి సర్కార్ నడుస్తోందని ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ పనితీరును దేశం మొత్తం చూస్తోందని చెప్పారు. పేపర్ లీకేజీపై ప్రశ్నిస్తే రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌ని అరెస్ట్ చేస్తారని తెలిపారు. పేపర్ లీకేజీపై ఇంతవరకు కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పేపర్ లీక్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రధాని కావాలని సీఎం కేసీఆర్ కలలు కంటున్నారు కానీ ఢిల్లీలో ప్రధాని కుర్చీ ఖాళీగా లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ సర్కార్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేంద్ర పథకాలు ప్రజలకు చేరడం లేదన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణకు అండగా ఉండేందుకు పులి వేట ప్రారంభించిందని అన్నారు. ఇందులో భాగంగానే అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి ఒకటో తేదీనే జీతాలిస్తామని తెలిపారు. పదో తరగతి పేపర్ లీకేజ్ కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి తరణ్‌చుగ్, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, చంద్రశేఖర్, డీకే అరుణ, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్ రావు, ఎంపీ లక్ష్మణ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొలీజియం...ఓ మైండ్ గేమ్ : కిరణ్ రిజిజు

(మొదటిపేజీ తరువాయి)

సహా సుప్రీంకోర్టు కొలీజియం చేసిన పలు సిఫార్సులు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయంపై మీడియా ప్రశ్నించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొలీజియం వ్యవస్థ గురించి వ్యాఖ్యానించను అంటూ నే.. 'అదంతా ఓ మైండ్ గేమ్' అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తపిర్‌గావో లోక్‌సభకు కిరణ్ రిజిజు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొలీజియం వ్యవస్థ అనే ది రాజ్యాంగంలోనే లేదంటూ గతంలోనూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

ఎట్టకేలకు స్ట్రాంగ్ రూం ఓపెన్

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తుది నివేదికను ఈనెల 26న కోర్టుకు సమర్పించనున్నారు.ఈ సందర్భంగా అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ.. ధర్మపురి ఎలక్షన్ పిటిషన్ సంబంధించి స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేసిన క్రమంలో అందులో ఉంచిన సుమారు 20కి పైగా ట్రంక్ బాక్సులకు అసలు తాళాలు లేవని తెలిపారు. కేవలం 4 ట్రంక్ బాక్సులకు మాత్రమే తాళాలు వేసి ఉన్నారని, వాటిని పగలగొట్టి ఓపెన్ చేశారన్నారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అధికారులు వస్తే తప్ప తనకు న్యాయం జరగదన్నారు. తనకు న్యాయస్థానం పై పూర్తిగా నమ్మకం ఉందని చివరకు న్యాయమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పంటనష్టం లెక్కలు తీయండి

(మొదటిపేజీ తరువాయి)

కూడా సమాచారం ఇవ్వాలని చెప్పారు. కేంద్రం నుంచి కూడా పంటనష్టం సాయం అందేలా పాలనాపరమైన అంశాలను పూర్తిచేయాలని అన్నారు. కేంద్రం పంటనష్టం ఇచ్చినా, ఇవ్వకున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులు, కౌలురైతుల్ని ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు తక్షణం ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి నివేదికలు తెప్పించి, వాటిని క్రోడీకరించి ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.

కనీస పెన్షన్ కోసం పోరాటమే మార్గం

- పెన్షనర్లలో అవగాహన పెరగాలి
- షేర్‌మార్కెట్లకు పెన్షనర్ల నిధుల తరలింపు దారుణం
- తెలంగాణ ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు పి.నారాయణరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కనీస పెన్షన్ రూ.9 వేల కోసం పెన్షనర్లు పోరాటం చేయడమే మార్గమని తెలంగాణ ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు పి.నారాయణరెడ్డి నొక్కి చెప్పారు. ఈపీఎఫ్ పెన్షనర్లకు తీవ్రం అన్యాయం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. హయ్యర్ పెన్షన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేయడంలో అనేక సమస్యలున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వీలైనంత తక్కువ మందికి పెన్షన్లు ఇచ్చే కుట్రకు పూనుకున్నదని విమర్శించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'ఈపీఎఫ్ పెన్షనర్లకు అన్యాయం కొనసాగాల్సిందేనా?' అనే అంశంపై ఆదివారం సాయంత్రం వెబినార్‌ను నిర్వహించారు. దీనికి ఎస్వీకే ట్రస్టు కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ..కనీస పెన్షన్ రూ.9 వేలు, ధరలకు అనుగుణంగా డీఏ పెంపు, వైద్యసదుపాయాల కల్పన నినాదాన్ని తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కనీస పెన్షన్‌పై చాలా అవేర్‌నెస్ రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. హయ్యర్ పెన్షన్ వల్ల కేవలం పది లక్షల మందికే లబ్దిచేకూరుతుందన్నారు. ప్రయివేటు సంస్థల్లో చేస్తున్నవారికి న్యాయం జరిగే అవకాశం చాలా తక్కువ అన్నారు. ఏడో వేతన కమిషన్ ప్రకారం..కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలనీ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీఏ



ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వం కనీస పెన్షన్‌ను రూ.1000 చేసిందన్నారు. వెయ్యి రూపాయలతో కుటుంబం ఎలా బతుకుతుందని ప్రశ్నించారు. అందులోనూ కొందరికి 3 శాతం కోత పెట్టడం దారుణమన్నారు. సీబీటీలో కేవలం పది సంఘాలకు చెందిన ప్రతినిధులే ఉన్నారనీ, 43 మందిలో సభ్యుల్లో కార్మిక, పెన్షనర్ల సంఘాలకు ప్రాతినిధ్యం అంతంత మాత్రమేనని అన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సీబీటీ నిర్ణయాలు చేసినప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయట్లేదని విమర్శించారు. భగత్ సింగ్ కోషియారి కమిటీ కనీస పెన్షన్ రూ.3 వేలు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డీఏ ఇవ్వాలని చేసిన సిఫారసు బుట్టదాఖలైందన్నారు. 60 నెలల యావరేజి ద్వారా క్యాలికేషన్‌లో తేడా వల్ల కూడా పెన్షనర్లు నష్టపోతున్నారని చెప్పారు. నష్టాల్లో ఉన్న అదానీ కంపెనీల్లో రూ.1.57 లక్షల కోట్ల ఈపీఎస్ నిధులను పెట్టుబడులుగా పెట్టడమేంటని ప్రశ్నించారు. ఆ పెట్టుబడులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కొన్ని సంస్థల నుంచి ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో వారికి అవకాశం కల్పించాలనీ, తద్వారా నిధుల సమీకరణ పెరిగే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకురావాలనీ, దీనివల్ల నిధులు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. పెన్షనర్లకు న్యాయం చేయాలనే అంశంపై సీబీటీ, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు తీసుకున్న నిర్ణయాలను కూడా మోడీ సర్కారు అమలు చేయడం లేదని విమర్శించారు. 2014లో ఎన్నికలకు ముందు ప్రకాశ్‌జవదేకర్ పెన్షనర్లకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2018లో హై ఎంపవర్డ్ మానిటరింగ్ కమిటీ రిపోర్టును నేటి వరకూ బహిర్గతం చేయలేదని విమర్శించారు. ఉద్యోగులు, కార్మికుల ఆదా చేసుకున్న సొమ్ము నుంచి 15 శాతం షేర్‌మార్కెట్‌కు తరలించే యత్నాన్ని ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పెన్షనర్లకు నష్టం కలిగించడం దుర్మార్గమన్నారు. ఉన్న నిధుల్లో 25 శాతం మాత్రమే పెన్షన్ రూపంలో చెల్లిస్తున్నారనీ, మిగతాదంతా పెన్షన్ ఫండ్‌కు వెళ్లోందని చెప్పారు. దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్న తీరును వివరించారు. ప్రతి ఏటా జమచేస్తున్న మొత్తంపై వచ్చే వడ్డీని తిరిగి పెన్షనర్లకే పంచాలనే దానిని 2000 సంవత్సరం తర్వాత తుంగలో తొక్కారన్నారు.

నివేదిక బయటపెట్టండి

- బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలేవీ?
- న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రెజ్లర్లు





నవతెలంగాణ-న్యూఢిల్లీ :

లైంగిక ఆరోపణలు, నిధుల దుర్వినియోగం సహా పలు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ మీనమేషాలు లెక్కించటంపై మల్లయోధులు మళ్లీ నిరసన బాట పట్టారు. భారత రెజ్లింగ్ సమాఖ్య వ్యవహారాలపై నియమించిన పర్యవేక్షణ కమిటీ రూపొందించిన నివేదికను బయటపెట్టాలని కోరుతూ భారత స్టార్ రెజ్లింగ్ క్రీడాకారులు వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, భజరంగ్ పూనియా సహా పలువురు రెజ్లర్లు ఆదివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనకు దిగారు.

నివేదిక ప్రజల ముందుంచాలి : బాక్సర్ ఎంసీ మేరీకోమ్ సారథ్యంలో ఆరుగురు సభ్యులతో పర్యవేక్షణ కమిటీని కేంద్ర క్రీడాశాఖ నియమించింది. జనవరి నాల్గో వారంలో రెజ్లర్లు ఆందోళనకు దిగగా.. మూడు రోజుల అనంతరం క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్ విచారణకు కమిటీ నియమించేందుకు అంగీకారం తెలిపారు. నాలుగు వారాల్లో కమిటీ నివేదిక రావాల్సి ఉండగా.. సుమారు పది నెలలకు పైగా సమయం పట్టింది. ఏప్రిల్ 5న పర్యవేక్షణ కమిటీ నివేదికను మంత్రిత్వ శాఖకు సమర్పించింది. విచారణ సందర్భంగా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు అనుకూలంగా వాంగ్మూలాలు నమోదు చేశారని, ఆరోపణలు చేసిన రెజ్లర్లపై తిరిగి ఆరోపణలు మోపేలా విచారణ సాగిందని కమిటీలో ఓ సభ్యుడు విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. 'నివేదిక సమర్పించేందుకు కమిటీకి ఎంత కాలం పడుతుంది? ఇప్పటికే మూడు నెలలు ముగిసిందతి. విచారణలో ఏం తేలిందో తెలుసుకునేందుకు ఇప్పటికీ ఎదురుచూస్తున్నాం. విచారణ నివేదిక బాధిత రెజ్లర్లకు వ్యతిరేకంగా వచ్చిందా? ఇక చావాల్సిందేనా?' అని వినేశ్ ఫోగట్ ప్రశ్నించింది. తక్షణమే విచారణ కమిటీ నివేదికను ప్రజల ముందుకు తీసుకురావాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ తీరుతో విసిగిపోయాం : 'పర్యవేక్షణ కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను బయటపెట్టాలని ప్రభుత్వాని అడిగి అడిగి విసిగిపోయాం. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కానాగాట్ పోలీసు స్టేషన్‌లో మహిళా రెజ్లర్లు ఫిర్యాదు చేశాం. డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికల ప్రక్రియతో మాకు సంబంధం లేదు. 2024 పారిస్ ఒలింపిక్స్ సమీపిస్తున్నాయి. వీలైనంత త్వరగా సన్నద్ధత మొదలు పెట్టాలని అనుకుంటున్నాం. అందుకు ప్రభుత్వమే తగిన పరిస్థితులు కల్పించాలని' అన్న మాలిక్ పేర్కొంది.

ఏమీ మారలేదు : ' భారత రెజ్లింగ్ సమాఖ్యలో పరిస్థితులు ఏమాత్రం మారలేదు. రెజ్లర్ల ఆందోళనకు ముందు నెలకొన్న పరిస్థితులే ఇప్పుడూ ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి ప్రాంతంలోనే టోర్నమెంట్లు జరుగుతున్నాయి. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి దగ్గర అధికారం ఉంది. కానీ మా దగ్గర సత్యం మాత్రమే ఉంది. ఈ పోరాటంలో అది మాత్రమే చాలదని అనిపిస్తుంది. మాకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చట్టపర చర్యలు తీసుకునే వరకు జంతర్ మంతర్ విడిచిపెట్టేది లేదు. జనవరిలో మా ఆందోళన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటైనా నెరవేరలేదు. రెండు రోజుల క్రితం ఓ మైనర్ రెజ్లర్ సహా ఏడుగురు మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలపై పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా, ఎటువంటి స్పందన లేదు. లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా ఎవరు ఉన్నారో మాకు తెలియదు. అయినా, మా న్యాయ పోరాటం ఆగదు' అని ఆందోళన సందర్భంగా మల్లయోధులు ప్రకటించారు.

ఇదిలా ఉండగా, 12 ఏండ్లగా భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కొనసాగుతున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం మరోసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కోల్పోయాడు. అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ కొనసాగకపోయినా.. అతడి కనుసన్నల్లోనే భారత రెజ్లింగ్ సమాఖ్య పని చేయనుంది. ఈ విషయాన్ని ఇటీవల బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ స్పష్టం చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో డబ్ల్యూఎఫ్ఐ అత్యవసర సమావేశం నిర్వహించిన బ్రిజ్ భూషణ్ మే 7న ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించారు. డబ్ల్యూఎఫ్ఐ పర్యవేక్షణ బాధ్యతలను క్రీడా మంత్రిత్వ శాఖ ఇప్పటికీ బ్రిజ్ భూషణ్ సహా ఇతర ఆఫీస్ బేరర్లకు అప్పగించలేదు. అయినా, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ రెజ్లింగ్ సమాఖ్య కార్యకలాపాలను పున ప్రారంభించారు.

రాయల్స్‌పై రాయల్ విక్టరీ

ఐపీఎల్ బ్యాటర్ల విధ్వంసక విన్యాసాల స్థానంలో బౌలర్ల మెరుపులు కనిపిస్తున్నాయి. ఐపీఎల్16లో వరుసగా బౌలర్లు స్వల్ప, సవాల్‌తో కూడిన స్కోర్లను కాపాడుకుంటున్నారు. తాజాగా బలమైన బ్యాటింగ్ విభాగం గల రాజస్థాన్ రాయల్స్‌పై 189 పరుగులను రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ నిలుపుకుంది. ఛేదనలో బౌలర్లు మెరువగా రాయల్స్ 182 పరుగులకే పరిమితమైంది. 7 పరుగుల తేడాతో రాయల్స్‌పై బెంగళూర్ రాయల్ విక్టరీ నమోదు చేసింది.

- ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ చతికిల
- 7 పరుగులతో బెంగళూర్ విజయం
- రాణించిన మాక్స్‌వెల్, డుప్లెసిస్



నవతెలంగాణ-బెంగళూర్

ఐపీఎల్‌లో బౌలర్ల అద్భుతాలు కొనసాగుతున్నాయి. 190 పరుగుల ఛేదనలో యశస్వి జైస్వాల్ (47, 37 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), దేవదత్ పడిక్కల్ (52, 34 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) జోడీ 98 పరుగుల భాగస్వామ్యంతో చెలరేగారు. యశస్వి, పడిక్కల్ భాగస్వామ్యంతో రాజస్థాన్ రాయల్స్ గెలుపు లాంఛనమే అనిపించింది. కానీ బెంగళూర్ బౌలర్లు హర్షల్ పటేల్ (3/32), డెవిడ్ విల్లే (1/26) విజృంభించారు. చివర్లో ధ్రువ్ జురుల్ (34 నాటౌట్, 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడినా ఫలితం దక్కలేదు. 7 పరుగుల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూర్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 189 పరుగులు చేసింది. డుప్లెసిస్ (62, 39 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), గ్లెన్ మాక్స్‌వెల్ (77, 44 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. విరాట్ కోహ్లి (0) సున్నా పరుగులకే నిష్క్రమించి నిరాశపరిచాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

యశస్వి, పడిక్కల్ మెరిసినా.. : రాజస్థాన్ రాయల్స్ లక్ష్యం 190. ఓపెనర్, స్టార్ బ్యాటర్ జోశ్ బట్లర్ (0) అవుటైనా.. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్ (47, 37 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), దేవదత్ పడిక్కల్ (52, 34 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ దంచికొట్టారు. ఈ జోడీ రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించారు. పడిక్కల్ ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 30 బంతుల్లోనే అర్థ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ సంజు శాంసన్ (22), షిమ్రోన్ హెట్‌మయర్ (3)లు కీలక సమయంలో వికెట్లు కోల్పోయారు. ధ్రువ్ జురెల్ (34 నాటౌట్, 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేశాడు. చివరి ఓవర్లో 20 పరుగులు అవసరం కాగా అశ్విన్ తొలి మూడు బంతులకు 4, 2, 4తో మ్యాచ్‌ను రక్తి కట్టించాడు. కానీ నాల్గో బంతికి అశ్విన్ నిష్క్రమించగా.. మ్యాచ్ బెంగళూర్ వైపు మొగ్గింది. చివరి రెండు బంతులకు రాజస్థాన్ రెండు పరుగులే చేసింది. ఫామ్‌లో ఉన్న బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు చివరి ఓవర్లో స్ట్రయిక్ లభించలేదు. కరీబియన్ ఆల్‌రౌండర్ జేసన్ హెూల్డర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు రాలేదు. వ్యూహాత్మక తప్పిదాలకు రాజస్థాన్ రాయల్స్ తగిన మూల్యం చెల్లించుకుంది. హర్షల్ పటేల్ మూడు వికెట్లు పడగొట్టగా.. డెవిడ్ విల్లే మెరుపు బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు.

మాక్స్‌వెల్, డుప్లెసిస్ దూకుడు : తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌కు ఇన్నింగ్స్ తొలి బంతికే గట్టి ఎదురుదెబ్బ. కెప్టెన్ విరాట్ కోహ్లి (0) ఎదుర్కొన్న తొలి బంతికే బౌల్డ్ నిష్క్రమించాడు. నం.3 బ్యాటర్ షాబాజ్ అహ్మద్ (2) సైతం నిరాశపరిచాడు. విరాట్, షాబాజ్ అవుటైనా.. డుప్లెసిస్ (62), గ్లెన్ మాక్స్‌వెల్ (77) రెండో వికెట్‌కు 127 పరుగుల శతక భాగస్వామ్యం నమోదు చేశారు. ఇటు డుప్లెసిస్, అటు మాక్స్‌వెల్ ధనాధన్ దంచికొట్టడంతో బెంగళూర్ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. పవర్‌ప్లేలో 62 పరుగులు జోడించిన బెంగళూర్.. డుప్లెసిస్, మాక్స్‌వెల్ నిష్క్రమణ తర్వాత లయ తప్పింది. మాక్స్‌వెల్ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 27 బంతుల్లోనే అర్థ సెంచరీ నమోదు చేశాడు. డుప్లెసిస్ ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 31 బంతుల్లో 50 పరుగుల మార్క్ అందుకున్నాడు. 10 ఓవర్లలో బెంగళూర్ 100 పరుగులు సాధించింది. కానీ ఆ తర్వాత బెంగళూర్ బ్యాటర్లు పరుగుల వేటలో విఫలమయ్యారు!. మహిపాల్ (8), దినేశ్ కార్తీక్ (16), వానిందు హసరంగ డిసిల్వ (6), డెవిడ్ విల్లే (4 నాటౌట్), సిరాజ్ (1 నాటౌట్) అంచనాలను అందుకోలేదు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ (2/41), సందీప్ శర్మ (2/49), అశ్విన్ (1/36), చాహల్ (1/28) రాణించారు.

స్కోరు వివరాలు :

రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ : విరాట్ కోహ్లి (ఎల్బీ) బౌల్ట్ 0, డుప్లెసిస్ (రనౌట్) 62, షాబాజ్ అహ్మద్ (సి) యశస్వి (బి) బౌల్ట్ 2, గ్లెన్ మాక్స్‌వెల్ (సి) హెూల్డర్ (బి) అశ్విన్ 77, మహిపాల్ (సి) పడిక్కల్ (బి) చాహల్ 8, దినేశ్ కార్తీక్ (సి) బట్లర్ (బి) సందీప్ శర్మ 16, ప్రభుదేశాయ్ (రనౌట్) 0, వానిందు హసరంగ (రనౌట్) 6, డెవిడ్ విల్లే నాటౌట్ 4, విజయ్ కుమార్ (సి) హెట్‌మయర్ (బి) సందీప్ శర్మ 0, మహ్మద్ సిరాజ్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 13, మొత్తం : (20 ఓవర్లలో 9 వికెట్లకు) 189.

వికెట్ల పతనం : 1-0, 2-12, 3-139, 4-156, 5-163, 6-163, 7-180, 8-184, 9-184.

బౌలింగ్ : ట్రెంట్ బౌల్ట్ 4-0-41-2, సందీప్ శర్మ 4-0-49-2, అశ్విన్ 4-0-36-1, చాహల్ 4-0-28-1, జేసన్ హెూల్డర్ 4-0-32-0.

రాజస్థాన్ రాయల్స్ : యశస్వి జైస్వాల్ (సి) కోహ్లి (బి) హర్షల్ పటేల్ 47, జోశ్ బట్లర్ (బి) మహ్మద్ సిరాజ్ 0, దేవదత్ పడిక్కల్ (సి) కోహ్లి (బి) విల్లే 52, సంజు శాంసన్ (సి) షాబాజ్ (బి) హర్షల్ పటేల్ 22, షిమ్రోన్ హెట్‌మయర్ రనౌట్ 3, ధ్రువ్ జురెల్ నాటౌట్ 34, అశ్విన్ (సి)ప్రభుదేశాయ్ (బి) హర్షల్ పటేల్ 12, అబ్దుల్ బసిత్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 11, మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 182.

వికెట్ల పతనం : 1-1, 2-99, 3-108, 4-125, 5-155, 6-180.

బౌలింగ్ : మహ్మద్ సిరాజ్ 4-0-39-1, డెవిడ్ విల్లే 4-0-26-1, విజయ్ కుమార్ 2-0-24-0, గ్లెన్ మాక్స్‌వెల్ 2-0-25-0, హర్షల్ పటేల్ 4-0-32-3, వానిందు హసరంగ 4-0-32-0.

గాడిలో పడతారా?

- విజయంపై సన్‌రైజర్స్ కన్ను
- ఢిల్లీ క్యాపిటల్స్‌తో నేడు పోరు



నవతెలంగాణ-హైదరాబాద్ :

ఆరంభంలో రెండు పరాజయాలు.. ఆ తర్వాత వరుసగా రెండు విజయాలు. ఇక గాడిన పడినట్టే అనిపించింది. ఇంతలోనే మళ్లీ మరో రెండు ఓటములు. కథ మళ్లీ మొదటికి వచ్చింది!. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)16లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి ఇదీ. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. డెవిడ్ వార్నర్ సేన వరుసగా ఐదు మ్యాచుల్లో పరాజయం పాలై..ఈ వారమే గెలుపు రుచి చూసింది. ఆరు మ్యాచుల అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండు విజయాలు, ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క విజయమే సాధించాయి. పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌లు కింది నుంచి తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. సీజన్లో తొలిసారి ఈ రెండు జట్లు ముఖాముఖికి సిద్ధమవుతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది.

బ్యాటర్లు మెరిస్తేనే : సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్ ఆర్డర్ బ్యాటింగ్ కష్టాలు చవిచూస్తోంది. హైదరాబాద్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ కోల్‌కత నైట్‌రైడర్స్‌పై శతకం బాదినా.. ఆ తర్వాత రెండు మ్యాచుల్లో సత్తా చాటలేదు. స్పిన్‌పై ఎదురుదాడి చేయలేని బ్రూక్ బలహీనతను ప్రత్యర్థి జట్లు తెలివిగా వాడుకుంటున్నాయి. కెప్టెన్ మార్క్‌రామ్, రాహుల్ త్రిపాఠి సైతం నిలకడగా రాణించటం లేదు. హెన్రిచ్ క్లాసెన్ సైతం ఆశించిన మేరకు ఆడటం లేదు. మయాంక్ అగర్వాల్ ఓపెనర్‌గా ఐదు మ్యాచుల్లో విఫలమయ్యాడు. దీంతో అతడిని ఆరో స్థానానికి పరిమితం చేశారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అటు బంతితో, ఇటు బ్యాట్‌తో తేలిపోతున్నాడు. ఒక్క వికెట్ తీయని వాషింగ్టన్ సుందర్.. బ్యాటింగ్‌లోనూ తేలిపోయాడు. బ్యాటర్లు ఎవరూ బాధ్యతాయుత ప్రదర్శన చేయకపోవటం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వెనక్కి లాగుతోంది. భువనేశ్వర్ కుమార్, నటరాజన్, మార్కో జాన్సెన్ రూపంలో పేస్ విభాగం బలంగా ఉంది. స్పిన్నర్ మయాంక్ మార్కెండె సన్‌రైజర్స్ మాయజాలం కష్టాలను తీర్చగలగుతున్నాడు. చీఫ్ కోచ్ బ్రియాన్ లారా నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు తుది జట్టులో పలు కీలక మార్పులు చేర్పులు చేసేందుకు అవకాశం కనిపిస్తుంది.

ఆ ఇద్దరు మినహా : ఢిల్లీ క్యాపిటల్స్ శిబిరం మరీ దారుణంగా ఉంది. ఆరు మ్యాచుల అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున డెవిడ్ వార్నర్, అక్షర్ పటేల్ మినహా మరో బ్యాటర్ 100కి పైగా పరుగులు చేయలేదు. యువ ఓపెనర్ పృథ్వీ షాతో మొదలవుతున్న కష్టాలకు ఎక్కడా తెరపడటం లేదు.

నవచిత్రం


ఈ విజయం ప్రేక్షకులదే..

సాయిధరమ్ తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. సంయుక్తా మీనన్ కథానాయిక. కార్తీక్ దండు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి.సమర్పణలో నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సుకుమార్ స్క్రీన్ ప్లే అందించిన ఈ చిత్రం ఈనెల 21న విడుదలై, ప్రేక్షకుల విశేష ఆదరణతో బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో హీరో సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ,' 'ఈ సినిమా సక్సెస్ నాదో, మా టీమ్‌దో కాదు. మన ఆడియెన్స్‌ది. గత ఏడాది కొన్ని సినిమాలకు జనాలు రాలేదు. ఎందుకంటే వాళ్లు మాకు ఛాలెంజ్ విసిరారు. మేం థియేటర్స్‌కు రావాలంటే అలాంటి సినిమాలు మీరు చేయండని చెప్పారు. ఆ ఛాలెంజ్‌కి ఆన్సరే విరూపాక్ష. ఈ సినిమా మన ఫిల్మ్ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ సక్సెస్. పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమాను తీసుకెళ్లటానికి ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు. 'ఈ సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కి థ్యాంక్స్. మా కాస్ట్యూమ్స్ డిజైనర్ రజినీ. అలాగే మా ఎడిటర్ నవీన్. ఆయనకు నేను మూడు గంటల సినిమా ఇస్తే ఆయన ఎక్కడా ఎలాంటి ఎమోషన్ మిస్ కాకుండా దాన్ని రెండు గంటల ఇరవై నాలుగు నిమిషాలకు ఎడిట్ చేసి ఇచ్చారు. అజనీష్ గ్రేట్ వర్క్ ఇచ్చారు. సౌండ్ డిజైన్ చేసిన రాజా కృష్ణ, సచిన్‌కు థ్యాంక్స్. ఎక్స్‌ట్రార్డినరీ అవుట్‌పుట్ ఇచ్చారు. మా డైరెక్షన్ టీమ్ నా బలం. మంచి సినిమా తీస్తే ప్రేక్షకులు తప్పకుండా హిట్ ఇస్తారని ఈ సినిమా మళ్ళీ నిరూపించింది' అని డైరెక్టర్ కార్తీక్ దండు తెలిపారు. హీరోయిన్ సంయుక్తా మీనన్ మాట్లాడుతూ, 'ఈ సక్సెస్‌లో నాకు వస్తున్న స్పందనకు కారణం మా డైరెక్టర్ కార్తీక్. నా పర్సనల్ టీమ్ కూడా అండగా నిలబడటంతో నేను నా వర్క్‌పై ఫోకస్ పెట్టగలిగాను' అని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోక్‌నాథ్ మాట్లాడుతూ, "విరూపాక్ష సినిమా సక్సెస్ కావటం చాలా సంతోషంగా ఉంది. ఈ సక్సెస్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు. డైరెక్టర్ కార్తీక్ విజువలైజ్ చేసిన దానికి మ్యూజిక్ తోడైంది. హారర్ థ్రిల్లర్ జోనర్‌లో నేను ఫస్ట్ చేసిన మూవీ ఇది. కొత్త స్టైల్‌లో చేశాను. ఆ ఐడియా వర్కవుట్ అయినందుకు చాలా గర్వంగా ఉంది. ఈ సక్సెస్‌లో నన్ను భాగం చేసిన నిర్మాతలకు థ్యాంక్స్' అని అన్నారు. ఈ వేడుకలో సినిమాటో గ్రాఫర్ శ్యామ్ దత్, అజయ్, బ్రహ్మాజీ, సాయిచంద్ పాల్గొని సినిమా సక్సెస్ పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



సంయుక్తా మీనన్, సాయిధరమ్ తేజ్

నువ్వే.. నువ్వే..



గోపీచంద్, డింపుల్ హాయతి

'లక్ష్యం', 'లౌక్యం' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన డింపుల్ హయతి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ కూడా ట్రెమండస్ రెస్పాన్స్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'ఐఫోన్, దరువెయ్యరా..' పాటలు చార్ట్ బస్టర్స్‌గా అలరించాయి అని చిత్ర బృందం తెలిపింది. తాజాగా మేకర్స్ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ థర్డ్ సింగిల్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈనెల 24న 'రామబాణం' థర్డ్ సింగిల్ 'నువ్వే నువ్వే' పాటని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మే 5న ఈ చిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.

అత్యంత విషమం



శరత్‌బాబు

సీనియర్ నటుడు శరత్ బాబు తీవ్ర అస్వస్థతకు లోనైన విషయం తెలిసిందే. ఆయన్ని ఈ నెల 20న హైదరాబాద్‌లోని ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీలో చేర్పించారు. అయితే ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగానే ఉందని, శరీరం మొత్తం ఇన్‌ఫెక్షన్ కావడంతో ఆ ప్రభావం కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయంతోపాటు ఇతర అవయవాలపై పడ్డట్టు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఐసీయూలో వెంటిలేటర్‌పైనే చికిత్సనందిస్తున్నామని డాక్టర్లు తెలిపారు. అనారోగ్యంతో కొన్ని రోజులుగా బెంగళూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీలో జాయిన్ చేశారు.

కళ్యాణమస్తు రిలీజ్‌కి రెడీ



శేఖర్ ఆయాన్ వర్మ, వైభవి రావ్

శేఖర్ అయాన్ వర్మ, వైభవి రావ్ హీరో, హీరోయిన్లుగా ఒ.సాయి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'కళ్యాణమస్తు'. ఈ లవ్ అండ్ యాక్షన్ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ప్రతి కంటెంట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం నుండి 'వేసవి కాలం' అనే పాటను రిలీజ్ చేసింది చిత్రబృందం. అలరాజు లిరిక్స్ అందించిన ఈ పాటను యాజిన్ నజీర్, అదితి భావరాజు అద్భుతంగా ఆలపించారు. 'నీ జాతలో నీడల్లే ఉండనా కడదాకా.. కన్నీరు అన్నదే రానీక..యేం మాయనో నడిపింది నన్నిలా నీదాక..అడుగైన దూరమే కానింకా' అనే పాటలోని చరణాలు ఆకట్టుకుంటున్నాయి. ఒ. సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాను బోయపాటి రఘుబాబు నిర్మించారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందించిన ఈ సినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అందించారు. ఈ సినిమాను మే 12న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

కాల్ సెంటర్‌లోని కష్టాలు



ఐశ్వర్య రాజేష్


'ఒకే ఒక జీవితం', 'సుల్తాన్', 'ఖైదీ', 'ఖాకీ' వంటి విలక్షణమైన, విజయవంతమైన చిత్రాలు అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరో యూనిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కథానాయిక ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన 'ఫర్హానా'. తమిళంలో సూపర్ హిట్ అయిన 'మాన్‌స్టర్, ఒరు నాల్ కూత్తు' చిత్రాలను అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తున్న 'రెయిన్‌బో' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న హీరోయిన్ రష్మిక మందన ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. తన కుటుంబాన్ని పోషించడానికి ఫర్హానా(ఐశ్వర్య రాజేష్) కాల్ సెంటర్ ఉద్యోగంలో చేరుతుంది. కాలర్స్ ఫాంటసీలని ఎంటర్‌టైన్ చేసే కాల్ సెంటర్ అది. ఈ ఉద్యోగం గురించి కుటుంబ సభ్యులకు తెలియడంతో ఆమె జీవితం తలకిందులౌతుంది. విమన్ సెంట్రిక్ సినిమాలో 'ఫర్హానా' సరికొత్తగా కనిపిస్తోంది. ఈ చిత్రం కేవలం ఫర్హానా మాత్రమే కాకుండా సాధారణంగా స్త్రీల అనుభవాలు, వారి దృష్టి కోణాన్ని ప్రజెంట్ చేస్తోంది. బలమైన పాత్రల చుట్టూ ఆకట్టుకునే కథనంతో, మంచి సినిమాని ఇష్టపడే ప్రతి ఒక్కరూ తప్పక చూడవలసిన చిత్రం అవుతుంది. ఈ కథ ఐశ్వర్య రాజేష్ పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఆమె ఈ పాత్రని అద్భుతంగా పోషించారు. ఈ చిత్ర తారాగణంలో దర్శకుడు శ్రీ రాఘవ, 'జితన్' రమేష్, కిట్టి, అనుమోల్, ఐశ్వర్య దత్తా ఉన్నారు. మే 12న తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది

ఆసక్తికరంగా మన్యం రాజు టీజర్

జీవన్ హీరోగా సోమ సుందరం.బి యమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన్యం రాజు' వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్ పై ఈ సినిమా నిర్మాణం పూర్తి చేసుకుంది. రామానాయుడు ప్రివ్యూ థియేటర్‌లో ఈ చిత్ర టీజర్‌ను నిర్మాత సురేష్‌బాబు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమా టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. సినిమా చూడాలి అని కుతూహలాన్ని రేపుతోంది. సినిమా ఖచ్చితంగా తెలుగులో సక్సెస్ అవ్వాలని, ప్రొడ్యూసర్‌కి, డైరెక్టర్‌కి మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. సినిమాలో పని చేసిన వాళ్ళ అందరికి అల్ బెస్ట్' అని తెలిపారు.

'టీజర్ చాలా బాగా వచ్చింది. ఈ సినిమా మంచి ఘన విజయం సాధించాలి అని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను' అని హీరో సప్తగిరి చెప్పారు.

హీరో జీవన్ మాట్లాడుతూ, 'సురేష్ బాబు చేతుల మీదుగా టీజర్ రిలీజ్ చేయటం చాలా ఆనందంగా ఉంది. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. మీకు తప్ప కుండా నచ్చుతుంది అనే నమ్మకం ఉంది. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన మా ప్రొడ్యూసర్‌కి, డైరెక్టర్ సోముకి థ్యాంక్స్' అని అన్నారు. దర్శకుడు సోమసుందరం.బి యమ్ మాట్లాడుతూ, 'కష్టపడి సినిమా చేశాం. టీజర్ కూడా బాగా నచ్చుతుంది అని ఆశిస్తున్నాను. మా హీరో జీవన్, ప్రొడ్యూసర్ నా మీద ఉంచిన నమ్మకాన్ని జయించాను' అని తెలిపారు. నిర్మాతలు విజయ్‌బాబు, ప్రవీణ్, భీమాస్ అశోక్ మాట్లాడుతూ, 'సురేష్ బాబు చేతుల మీదుగా మా సినిమా టీజర్ రిలీజ్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. మేము అనుకున్నట్టే చాలా బాగా వచ్చింది సినిమా. హీరో జీవన్ కెరీర్‌లో మరొక మంచి సినిమా అవుతుంది అని మేమంతా గట్టిగా నమ్ముతున్నాం' అని అన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సమ్మర్ స్పెషల్‌గా మేలో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణానంద స్వామి, ఎంవి వి సత్యనారాయణ, లయన్ వెంకట్, ప్రద్యుమ్న తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. సుమన్, భీమాస్ అశోక్, జయచంద్ర, బేబీ పరిణిక తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కో - ప్రొడ్యూసర్స్ : భీమాస్ అశోక్ , వంశి పాలకూరు, మురళి ప్రసాదరావు.



నిర్మాత సురేష్‌బాబు, సప్తగిరితో 'మన్యం రాజు' చిత్ర బృందం

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886